**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 సంచిక:330 గురువారం జూలై 03 2025 ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి పేజీలు:08 వెల.రూ. 2.00


# తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నాం




- హెల్త్ టూరిజం హబ్‌గా హైదరాబాద్ అభివృద్ధి
- కార్పోరేట్ ఆస్పత్రులతో పోటీగా ప్రభుత్వాసుపత్రులు
- బంజారాహిల్స్‌లో ఎఐజి ఆస్పత్రిని ప్రారంభించిన సిఎం
- నాగేశ్వర్ వైద్య సేవలను అభినందించిన రేవంత్

రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వ ఆసుపత్రులు నిర్మాణంలో ఉన్నాయని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులతో పోటీపడి ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం అందిస్తామని స్పష్టంచేశారు .ఒకప్పుడు ఉన్న ఫ్యామిలీ డాక్టర్ వ్యవస్థపోయి ఇప్పుడు స్పెషలిస్ట్ డాక్టర్స్ రోజులు వచ్చాయన్నారు. హెల్త్ ప్రొఫైల్ క్రియేట్ చేయడం ద్వారా దీన్ని బ్రేక్ చేయొచ్చని సీఎం అన్నారు. ప్రపంచ దేశాలతో పోటీ పడగలుగుతున్నామని చెప్పడానికే మిస్ వరల్డ్ పార్టిసిపెంట్స్‌కు ఏఐజీ హాస్పిటల్ విజిట్ లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. గరంలోని బంజారాహిల్స్‌లో ఏఐజీ ఆస్పత్రిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. నగర ప్రజలకు రెండో అతిపెద్ద హాస్పిటల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినందుకు డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని అభినందించారు. హైదరాబాద్, తెలంగాణకు నాగేశ్వర్ రెడ్డి గొప్ప పేరు తీసుకొచ్చారని.. ఆయన సేవలను గుర్తించి కేంద్రప్రభుత్వం పద్మవిభూషణ్ ఇచ్చిందని తెలిపారు. నాగేశ్వర్ రెడ్డి భారతరత్నకు అర్హులన్నారు. ఆయనకు భారతరత్న వచ్చేలా తెలంగాణ నుంచి తన వంతు ప్రయత్నం చేస్తానని చెప్పారు. 66 దేశాల నుంచి పేషంట్స్ ఏఐజీ ఆసుపత్రిలో చికిత్సకు వస్తున్నారని ఇది గర్వకారణమన్నారు. 2లో..

## దేశానికి మోడల్‌గా

### తెలంగాణ డిజాస్టర్ మేనేజిమెంట్



2లో..

- తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ పునర్వ్యవస్థీకరణ
- దీపరివాహక ప్రాంత నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు
- రెవెన్యూ,సమాచార పౌరసంబంధాల శాఖమంత్రి పొంగులేటి

## పట్టణ కూలీలకు 'ఆత్మీయ భరోసా' ఎందుకు వర్తింపజేయట్లేదు?: హైకోర్టు



2లో..

## భారాస ఉనికి కోసమే తెరపైకి

# బనకచర్ల అంశం



2లో

- ఇతరులు ట్రాప్‌లో పడ్డారు: మిగతా నాయకులు హరీశ్‌రావు ట్రాప్‌లో పడి మాట్లాడుతున్నారని ఆయన అభిప్రాయపడ్డారు.
- కేటీఆర్ మౌనం: భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఈ అంశంపై ఎక్కడా మాట్లాడటం లేదని పయ్యావుల ఎత్తిచూపారు.
- రాజకీయ డ్రామా: ఇదంతా రాజకీయ డ్రామా అని ఆయన అభివర్ణించారు.
- తెలంగాణకు నష్టం లేదు: బనకచర్ల ప్రాజెక్టుతో తెలంగాణకు ఎలాంటి నష్టమూ జరగదని పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు.

## సాంకేతిక పరిజ్ఞానంతో నేరాల

# నియంత్రణకు చర్యలు



- గత ఐదేళ్ల పరిస్థితి: గత ఐదేళ్లుగా జైళ్లలో సీసీ కెమెరాలు కూడా సరిగా పనిచేయని పరిస్థితి ఉందని పేర్కొన్నారు.
- విజయవాడలో సీసీ కెమెరాలు: విజయవాడ కమిషనరేట్ పరిధిలో ఇప్పటికే 7500 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.
- ప్రభుత్వ ఉద్యోగులకు సూచన: ప్రభుత్వ ఉద్యోగులు రాజకీయాలకు దూరంగా ఉండాలని, ప్రభుత్వానికి అనుగుణంగా పనిచేయాలని, రాజకీయ నాయకులకు అనుగుణంగా పనిచేస్తే ఇబ్బందులు వస్తాయని సూచించారు.

2లో

# 'షైనింగ్ టీచర్'..

## ప్రభుత్వ ఉపాధ్యాయురాలిని సత్కరించిన మంత్రి లోకేశ్

అమరావతి: ప్రభుత్వ ఉపాధ్యాయులపై పవిత్ర బాధ్యత ఉందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ప్రభుత్వ విద్య బలోపేతానికి కృషి చేయాలన్నారు. విద్యాశాఖలో మొదటి ఏడాది సంస్కరణలు పూర్తయ్యాయని చెప్పారు. కర్నూలు జిల్లా జేఎం తండాలోని ప్రభుత్వ ఏకోపాధ్యాయ ప్రాథమిక పాఠశాలలో అద్భుత ఫలితాలు సాధిస్తున్న ఉపాధ్యాయురాలు ఎం.కల్యాణి కుమారిని 'షైనింగ్ టీచర్' పేరుతో మంత్రి ఘనంగా సత్కరించారు. 2లో



# అహ్మదాబాద్ ఘటన..

## రెండు ఇంజిన్ల వైఫల్యమే ప్రమాదానికి కారణమా..?

అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాద ఘటన పై దర్యాప్తు కొనసాగుతోంది. రెండు ఇంజిన్లు విఫలమవడంతోనే విమానం కూలిపోయి ఉంటుందని తాజాగా బ్లూమ్‌బర్గ్ నివేదిక వెల్లడించింది. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో త్వరలో తొలి నివేదికను విడుదల చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి. 2లో



# సంపాదకీయం

## ఎమర్జెన్సీతో తలపడిన ఒక తరం యువ కార్యకర్తలు

శ్రీమతీ ఇందిరా గాంధీ 1975లో ప్రకటించిన ఎమర్జెన్సీ ప్రజాస్వామ్య పరిరక్షణకు కీలకమైన పోరాట సందర్భంగా, రాజ్యాంగ హక్కుల బోలుతనాన్ని వెల్లడించేదిగా, నిరంకుశ అధికారం తలెత్తడానికి దారితీసిన పరిస్థితిగా ముందుకు వచ్చింది. ఎమర్జెన్సీ ప్రకటనను, దేశ ప్రజానీకం మీద నిరంకుశ పరిపాలన శాశ్వతంగా రుద్దడానికి చేపట్టిన దుర్మార్గపు చర్యగా సి.పి.ఐ (యం) నాయకత్వం తొలుత భావించింది. సుదీర్ఘ కాలంపాటు పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని పాతర వేసే అవకాశం ఉన్నదని అంచనా వ్యక్తం చేసింది. అయితే కొద్ది వారాలలోనే ఇది ప్రతిపక్ష రాజకీయ పక్షాలను చెదరగొట్టడానికి శ్రీమతి గాంధీ చేపట్టిన తెలివిమాలిన చర్యగా స్పష్టమయ్యింది.

1971లో జరిగిన లోక్‌సభ ఎన్నికలలో 'గరీబీ హఠావో' నినాదంతో శ్రీమతి గాంధీ అధికారాన్ని గెలుచుకున్నారు. అయితే ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన అనేక వాగ్దానాలను శ్రీమతి గాంధీ ప్రభుత్వం నెరవేర్చని ఫలితంగా ప్రజలలో పెద్ద ఎత్తున అసంతృప్తి గూడుకట్టుకున్నది. 1974లో రైల్వే కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె, బీహార్‌లో జయప్రకాష్ నారాయణ మొదలు పెట్టిన 'సంపూర్ణ విప్లవం' ఉద్యమం–ఈ రెండూ నాడు ప్రజలలో నెలకొన్న అసంతృప్తికి తార్కాణాలు. శ్రీమతి ఇందిరా గాంధీ ఎన్నిక చెల్లనేరదని అలహాబాద్ హైకోర్టు తీర్పు ఇవ్వడంతో అధికారాన్ని నిలబెట్టుకోవడానికి ఈ అసాధారణమైన అప్రజాస్వామిక చర్యకు శ్రీమతి గాంధీ పూనుకున్నారు. చిల్లర రాజకీయ ప్రయోజనం కోసం చేపట్టిన ఈ చర్యను ప్రజాస్వామిక పరిరక్షణ కోసం ప్రజానీకాన్ని పెద్ద ఎత్తున కదిలించడం ద్వారా వమ్ము చెయ్యవచ్చు.

దేశంలో ఎమర్జెన్సీ ప్రకటించే నాటికి నేను భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) జాతీయ కార్యదర్శిగా, సిపిఐ(యం) కార్యకర్తగా పని చేస్తూ జవహర్‌లాల్ నెహ్రూ యునివర్శిటీ (జె.ఎన్.యు)లో డాక్టరేట్ పరిశోధక విద్యార్థిగా ఉన్నాను. అప్పటికి ఎస్ఎఫ్ఐ స్థాపించి (1970) ఐదేళ్లు అయింది. కానీ విద్యార్థుల హక్కుల పరిరక్షణలో, ఇందిరా గాంధీ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించడంలో సమరశీల సంఘంగా పేరు తెచ్చుకున్నది. ఈ కారణంగానే ఎమర్జెన్సీలో ఎస్ఎఫ్ఐ మీద దాడులు జరిగాయి. ఎస్ఎఫ్ఐకి చెందిన తొమ్మిది మంది కీలక ఆఫీస్ బేరర్లను, నాయకులను అరెస్టు చేసి అంతర్గత భద్రతా చట్టం (మీసా) కింద జైల్లో కుక్కారు. తదనంతరం మరో 60 మందిని మీసా చట్టం కింద జైలు పాల్జేశారు. దేశవ్యాప్తంగా వందల మంది విద్యార్థి నాయకులను, క్రియాశీల కార్యకర్తలను మరో నిర్బంధ చట్టం డిఐఆర్ కింద అరెస్టు చేసి జైల్లో పెట్టారు. ఈ నేపథ్యంలో అరెస్టుకి చిక్కకుండా అజ్ఞాతంలో ఉండి పని చేయమని పార్టీ నన్ను ఆదేశించింది. విద్యార్థి సంఘం జాతీయ స్థాయిలో కనీస కార్యకలపాలు నిర్వహించేలా చూడమని నాకు బాధ్యత అప్పచెప్పింది.

ఢిల్లీలో అధికారగణం జె.ఎన్.యు విద్యార్థుల మీద, విద్యార్థి సంఘం మీదా దాడులు ముమ్మరం చేసింది. జులై 7వ తేదీన వందలాది మంది పోలీసుల విశ్వవిద్యాలయ హాస్టళ్లను చుట్టముట్టి ఇంటరాగేషన్ పేరిట అనేక మందిని పోలీసు స్టేషన్‌కు తరలించారు. అందులో పది మందిని అదుపులోకి తీసుకుని మిగిలిన వారిని విడిచిపెట్టారు. ఎస్.ఎఫ్.ఐ నాయకత్వంలో జె.ఎన్.యు విద్యార్థులు ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ప్రతిఘటనోద్యమాన్ని నిర్వహించసాగారు. పోలీసులు విద్యార్థి సంఘం అధ్యక్షుడు డి.పి. త్రిపాఠీని అరెస్టు చేయ్యడానికి విశ్వ ప్రయత్నాలు చేశారు. కర్కోటక పోలీసుగా పేరొందిన డి.ఐ.జి పి.యస్ భిందర్ పోలీసు యూనిఫారం లేకుండా హాస్టల్లోకి ప్రవేశించి ఎస్.ఎఫ్.ఐ కార్యకర్త ఒకరిని కిడ్నాప్ చేసి తీసుకెళ్లాడు. అయితే డి.పి త్రిపాఠీ అనుకుని ప్రబీర్ పుర్కాయస్థను ఎత్తుకెళ్లారు. జరిగిన పొరపాటును సరిదిద్దుకోవడానికి బదులుగా పోలీసులు ప్రబీర్ మీద అక్రమ అభియోగాలు మోపి మీసా కింద అరెస్టు చేసి ఎమర్జెన్సీ ముగిసేంతవరకూ జైల్లో పెట్టారు. విశ్వవిద్యాలయ అధికారులు విద్యార్థి నాయకుడిని బహిష్కరించిన నేపథ్యంలో జె.ఎన్.యు విద్యార్థులు మూడు రోజుల పాటు సమ్మె చేశారు.

వివిధ భావజాలాలతో పలు విద్యార్థి సంఘాలలో పని చేస్తున్న విద్యార్థులందరూ దేశవ్యాప్తంగా ఐక్యమై నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. అజ్ఞాత జీవితం గడుపుతున్నప్పటికీ నేను విద్యార్థి సంఘం కార్యకలాపాలు నడిచేలా చూడడానికి వివిధ రాష్ట్రాలు తిరిగాను. కొన్ని చోట్ల అజ్ఞాత సమావేశాలు నిర్వహించాను. నాడు తమిళనాడు ముఖ్యమంత్రిగా డి.ఎం.కె పార్టీకి చెందిన కరుణానిధి ఉండడం, ఆయన ఎమర్జెన్సీని బహిరంగంగానే వ్యతిరేకించడంతో ఎమర్జెన్సీ వ్యతిరేక శక్తులు సమావేశాలు నిర్వహించుకోవడానికి చెన్నై సురక్షిత స్థావరంగా మారింది. ఇది పసిగట్టిన ఇందిర ప్రభుత్వం 1976 జనవరిలో కరుణానిధి ప్రభుత్వాన్ని అక్రమంగా రద్దు చెయ్యడంతో ఆ గూడు కాస్తా చెదిరిపోయింది.

21 నెలల్లో ఎమర్జెన్సీ ముగిసిపోయింది. ఈ కాలంలో నా వ్యక్తిగత జీవితం కూడా అనేక మలుపులు తిరిగింది. సిపిఐ(యం)లో పనిచేస్తున్న తోటి కార్యకర్త బృందాతో నా వివాహం జరిగింది. మేం ఇద్దరం పాక్షికంగా అజ్ఞాత జీవితం గడుపుతున్నందున మా వివాహం ఒక కామ్రేడ్ నివాసంలో గుట్టుచప్పుడు కాకుండా జరిగిపోయింది. బృందా 'రీటా' అనే మారు పేరుతో, నేను 'సుధీర్' అనే మారు పేరుతో అజ్ఞాత జీవితం గడిపాం. జీవితంలో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటుండగా%‌ొ%నన్ను పెంచి పెద్ద చేసి విద్యాబుద్ధులు నేర్పించిన మా అమ్మ కూడా ఈ కాలంలోనే మరణించి నాకు తీరని విషాదాన్ని మిగిల్చింది. నేను అజ్ఞాత జీవితం గడుపుతున్న మూలాన కొద్దికాలం అమ్మకు దూరం కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే బృందాతో వివాహమయ్యాక అమ్మను తీసుకొచ్చి మాతోనే ఒక చిన్న అవుట్‌హౌస్‌లో అట్టేపెట్టుకున్నాం. నాలుగు నెలలు తిరగకుండానే 54 ఏళ్ల వయసులో అమ్మ చనిపోయింది.

ఒక తరం పార్టీ కార్యకర్తలకు అప్పుడే మొదలైన ఉద్యమ జీవితంలో ఎమర్జెన్సీ అనేక అనుభవాలను మిగిల్చింది. ప్రజాస్వామ్యం, ప్రజాస్వామిక హక్కులలో బోలుతనం ఏమిటో అర్థమయ్యేలా చేసింది. ప్రజాస్వామ్య హక్కుల పట్ల బేఫర్వాగా ఉండకూడదని తెలియజెప్పింది. అలాగే ప్రజల మధ్య ఉండి పనిచేయడం, ముఖ్యంగా విద్యార్థులతో కలిసి పని చెయ్యడం ద్వారా శ్రమకోర్చి సాధించుకున్న హక్కులను చేజారనీకుండా పరిరక్షించుకునేది అంతిమంగా ఆ ప్రజలే అన్న సత్యం బోధపడింది.

ఎమర్జెన్సీ కాలంలో చురుగ్గా పని చేసి తీవ్ర నిర్బంధాలను ఎదుర్కొన్న ఎస్.ఎఫ్.ఐ నాయకులు, కార్యకర్తలు తదనంతర కాలంలో సిపిఐ(యం) అగ్ర నాయకులుగా ఎదిగారు. మాణిక్ సర్కార్, కొడియేరి బాలకృష్ణన్, సీతారాం ఏచూరి, యం.ఎ.బేబి వంటి వారు ఈ కోవకు చెందినవారే. ఎమర్జెన్సీ కాలంలో విద్యార్థి, యువజన ఉద్యమాలకు నాయకత్వం వహించిన అనేక మంది వారి, వారి రాష్ట్రాలలో వివిధ రాజకీయ పార్టీలలో అగ్ర నాయకులుగా ఎదిగారు.

యాభై ఏళ్ల తర్వాత వెనక్కి తిరిగి చూసుకుంటే మన దేశ ప్రజాస్వామిక వ్యవస్థ మీద తొలిసారిగా జరిగిన దాడిగా 'ఎమర్జెన్సీ' అందరి మదిలో నిలిచిపోతుంది. అయితే ఇది హఠాత్ పరిణామంగా భావించరాదు. 1950ల నుంచే ప్రజల ప్రజాస్వామిక హక్కుల మీద, పౌరహక్కుల మీద క్రమేణా పెరుగుతూ వచ్చిన దాడులకు కొనసాగింపుగా జరిగిన పెను దాడిగా మనం గుర్తించాలి.అలాగే ఇవాళ దేశంలో నెలకొన్న పరిస్థితులను ఎమర్జెన్సీ కాలంతో సాపత్యం పెట్టి చూడడం కూడా పొరబాటు. గత పదకొండేళ్లుగా మోడీ హయాంలో సాగుతున్న పాలనను 'అప్రకటిత ఎమర్జెన్సీ'గా పేర్కొనడం కూడా సరైన అవగాహన కాజాలదు. ప్రస్తుతం ప్రజాస్వామ్యం మీద, రాజ్యాంగ సూత్రాల మీద జరుగుతున్నది సంస్థాగతంగా నిరంకుశత్వాన్ని నెలకొల్పుతున్న దొంగ దాడి. ఇవాళ దేశం యావత్తు చవిచూస్తున్న అపరిమిత నిరంకుశ పోకడలతో పోల్చి చూస్తే ఎమర్జెన్సీ తేలిపోతుంది.

# రాయలసీమ హార్టికల్చర్ హబ్‌గా కుప్పం: సీఎం చంద్రబాబు



కుప్పం: రైతుల పంపుసెట్లకు ఉచితంగా సౌర విద్యుత్ అందిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. శాశ్వతంగా విద్యుత్ ఛార్జీలు చెల్లించే పనిలేకుండా ప్రతి ఇంట్లో సౌర విద్యుత్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో రూ.1292.74 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం తుమ్మిశిలో నిర్వహించిన 'ప్రజావేదిక' సభలో చంద్రబాబు మాట్లాడారు. కుప్పం రూపులేఖలు మార్చబోతున్నామన్నారు. రాయలసీమ హార్టికల్చర్ హబ్‌గా నియోజకవర్గం నిలవబోతోందని చెప్పారు.

"అభివృద్ధి, సంక్షేమం రెండూ సమానంగా ఉండాలి. సంపద సృష్టించి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలి. కుప్పం ప్రజలు తొమ్మిదిసార్లు నన్ను ఎమ్మెల్యేగా ఆశీర్వదించారు. వైకాపా పాలనతో రాష్ట్రంలో విధ్వంసం జరిగింది. అది తలచుకుంటే భయమేస్తోంది. వ్యవస్థలను నాశనం చేశారు. గుంతలు లేని రోడ్లు చేస్తామని చెప్పాం.. పూర్తిచేశాం. కుప్పంలో రూ.1292.74కోట్లతో పనులు చేపట్టాం. రూ.3829 కోట్లతో హంద్రీనీవా ద్వారా చివరి ఆయకట్టుకు నీళ్లిస్తాం. 10 లక్షల లీటర్ల పాల ఉత్పత్తి నియోజకవర్గంగా కుప్పం నిలిచేలా చర్యలు చేపడతాం. పీఎం సూర్యఘర్ కింద మూడు కిలో వాట్ల విద్యుత్ ఉత్పత్తికి బీసీలకు రూ.98 వేల రాయితీ ఇస్తాం. కుప్పం ప్రాంతానికి విమానాశ్రయం వస్తుంది. కుప్పం–హొసూరుకు సమాంతరంగా మరో రోడ్డు నిర్మాణం జరుగుతుంది.

# అహ్మదాబాద్ ఘటన..

## రెండు ఇంజిన్ల వైఫల్యమే ప్రమాదానికి కారణమా..?

మొదటిపేజీ తరువాయి

ఈ నేపథ్యంలో విమాన ప్రమాద దర్యాప్తుతో సంబంధమున్న వ్యక్తులను ఉటంకిస్తూ బ్లూమ్‌బర్గ్ పలు విషయాలను వెల్లడించింది. ఈ విమానయాన సంస్థకు చెందిన పైలట్లు.. కూలిన విమానం పారామీటర్స్‌ను ఫ్లైట్ సిమ్యులేటర్ ద్వారా రీక్రియేట్ చేసినట్లు సమాచారం. ల్యాండింగ్ గేర్, రెక్కల ఫ్లాప్స్‌ను వెనక్కి తీసుకోవడం లాంటివి ఇందులో ఉన్నాయి. అయితే ఈ సెట్టింగ్‌లు మాత్రమే ప్రమాదానికి కారణం కాదని వారు గుర్తించినట్లు ఈ నివేదిక పేర్కొంది. డ్యూయల్ ఇంజిన్ల వైఫల్యంపై దర్యాప్తు అధికారులు దృష్టిసారించినట్లు వెల్లడించింది. అధికారిక దర్యాప్తు నుంచి విడిగా ఈ 'సిమ్యులేటెడ్ ఫ్లైట్'ను నిర్వహించినట్లు సమాచారం. విమాన ప్రమాదానికి గల కారణాలను విశ్లేషించడంలో ఇది ఉపయోగపడుతుందని చెబుతున్నారు.

జూన్ 12న అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొన్ని క్షణాల్లోనే ఓ వైద్య కళాశాల వసతిగృహంపై కూలిపోయింది. ఈ విషాదకర ఘటనలో 241 మంది ప్రయాణికులు మృతిచెందగా.. 19 మంది స్థానికులు ప్రాణాలు కోల్పోయారు. విమానంలోని ఒకేఒక వ్యక్తి మృత్యుంజయుడిగా నిలిచారు. బ్లాక్ బాక్స్ విశ్లేషణ ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది.

# సాంకేతిక పరిజ్ఞానంతో నేరాల నియంత్రణకు చర్యలు

మొదటిపేజీ తరువాయి

తుని పట్టణం: నేరాల నియంత్రణకు సాంకేతిక పరిజ్ఞానంతో గట్టి చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. కాకినాడ జిల్లా తునిలో జైళ్ల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్, ఆధునికీకరించిన ఉప కారాగారాన్ని ఎమ్మెల్యే యనమల దివ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా హోం మంత్రి మాట్లాడుతూ అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. జైళ్లలో గత ఐదేళ్లుగా కనీసం సీసీ కెమెరాలు కూడా పని చేయని పరిస్థితి ఉందని పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచి దాదాపు లక్ష సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పనిచేస్తున్నట్టు చెప్పారు. విజయవాడ కమిషనరేట్ పరిధిలో 7500 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు, రాజకీయాలకు సంబందం లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వానికి అనుగుణంగా పని చేయాలని, రాజకీయ నాయకులకు అనుగుణంగా పని చేస్తే ఇబ్బందులు వస్తాయని సూచించారు.

# భారాస ఉనికి కోసమే తెరపైకి బనకచర్ల అంశం

మొదటిపేజీ తరువాయి

అనంతపురం: ఉనికి కోసమే బనకచర్ల అంశాన్ని భారాస తెరపైకి తీసుకొచ్చిందని ఏపీ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. రాయలసీమకు గోదావరి నీళ్లు రావాలని గతంలో కేసీఆర్ అనలేదా అని ప్రశ్నించారు. అనంతపురంలో మీడియాతో పయ్యావుల మాట్లాడారు.

"భారాసలో నెలకొన్న అంతర్గత వివాదంలో ఆ పార్టీ నేత హరీశ్‌రావు తన ఉనికిని కాపాడుకునేందుకు బనకచర్ల అంశాన్ని తెరపైకి తెచ్చారు. మిగతావాళ్లు ఆయన ట్రాప్‌లో పడి మాట్లాడుతున్నారు. భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఈ అంశంపై ఎక్కడా మాట్లాడటం లేదు. ఇదంతా రాజకీయ డ్రామా. బనకచర్ల ప్రాజెక్టుతో తెలంగాణకి ఏ విధమైన నష్టమూ జరగదు. కిందికి పోయే నీటిని వాడుకుంటే పైరాష్ట్రాలకు ఎలాంటి ఇబ్బంది ఉండదు" అని పయ్యావుల కేశవ్ అన్నారు.

# టీచర్'.షైనింగ్

## ప్రభుత్వ ఉపాధ్యాయురాలిని సత్కరించిన మంత్రి లోకేశ్

మొదటిపేజీ తరువాయి

కల్యాణి కుమారి కుటుంబంతో కలిసి వచ్చి ఉండవల్లి నివాసంలో మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలనే ఏకైక లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఇకపై విద్యార్థుల అభ్యసన ఫలితాలపై దృష్టిపెడతామని చెప్పారు. 2017లో జేఎం తండాకు బదిలీ అయిన కల్యాణి తన అంకితభావంతో పాఠశాల రూపురేఖలు మార్చి విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దారని మంత్రి ప్రశంసించారు. ఉపాధ్యాయులందరికీ ఆమె ఆదర్శంగా నిలిచారన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కల్యాణి నుంచి సలహాలు, సూచనలు స్వీకరించిన ఆయన.. వాటిని ఆచరణలో పెడతామని హామీ ఇచ్చారు. విద్యాశాఖ మంత్రి తనను సత్కరించడం పట్ల కల్యాణి కుమారి హర్షం వ్యక్తం చేశారు.

# తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నాం

మొదటిపేజీ తరువాయి

ఇకపోతే గోశామహల్ లో నూతన ఉస్మానియా ఆసుపత్రిని నిర్మించబోతున్నామని.. పనులు కూడా ప్రారంభమయ్యాయని అన్నారు. నిర్మాణంలో ఉన్న వివిధ ఆసుపత్రులు పూర్తయితే మొత్తం 7 వేల పడకలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నామని.. అందులో హెల్త్ టూరిజం ఒక చాప్టర్‌గా ఉంటుందని సీఎం తెలిపారు. హైదరాబాద్‌ను హెల్త్ టూరిజం హబ్‌గా మార్చేందుకు ప్రయత్నిస్తున్నామని.. అందులో భాగంగానే డాక్టర్ నోరి దత్తాత్రేయుడిని క్యాన్సర్ కేర్ సలహాదారుడిగా నియమించామన్నారు. తెలంగాణ రాష్ట్రం చేపట్టే ప్రణాళికలో డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని కూడా భాగస్వాములు కావాల్సిందిగా ముఖ్యమంత్రి కోరారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10 లక్షల వరకు ప్రభుత్వం పేదలకు ఉచిత వైద్యం అందిస్తోందన్నారు. సమస్య రాకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాల్సిన అవసరం ఉందని.. ఇందుకు సరైన విధానంతో ముందుకు వెళుతున్నామని వెల్లడించారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలకు హెల్త్ ప్రొఫైల్ కార్డును క్రియేట్ చేయాలని భావిస్తున్నామన్నారు. ఒక యూనిక్ ఐడీతో ఈ హెల్త్ ప్రొఫైల్ కార్డులు ఉంటాయని తెలిపారు. వైద్య రంగం అభివృద్ధికి రూ.11500 కోట్లు కేటాయించామని.. రూ.21500 కోట్లు విద్యా రంగం అభివృద్ధికి కేటాయించామని తెలిపారు. పేదలకు ఉచిత వైద్యం, నాణ్యమైన విద్య అందించాలనే ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నాని పేర్కొన్నారు. వైద్యులు ఏడాదిలో ఒక నెల రోజులు సామాజిక బాధ్యతగా ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలందించాలన్నారు. సాంకేతిక రంగంలో ప్రపంచంలో హైదరాబాద్ కూడా ఒక వేదికగా మారిందని అన్నారు. మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి హైదరాబాద్‌కు డైరెక్ట్ కనెక్టివిటీ పెంచేలా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతున్నామని.. కనెక్టివిటీ పెరిగితే హైదరాబాద్ మరింత అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# దేశానికి మోడల్‌గా

## తెలంగాణ డిజాస్టర్ మేనేజిమెంట్

మొదటిపేజీ తరువాయి

ప్రకృతి వైపరీత్యాలను సమర్ధవంతంగా ఎదుర్కొని వీలైనంత వరకు ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా ఉండేలా తెలంగాణ డిజాస్టర్ మేనేజిమెంట్ అథారిటీని బలోపేతం చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. దేశానికి ఒక మోడల్‌గా ఉండేలా వ్యవస్థను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణా సంస్థ ను పునర్వ్యస్థీకరించినట్లు వెల్లడించారు. ఈ సంస్థకు గౌరవ ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా ఉంటారని ఇందులో రెవెన్యూ, హోమ్, ఆర్థిక, వైద్య ఆరోగ్యం, భారీ నీటిపారుదల, రహదారులు భవనాలు, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ది శాఖల మంత్రులు సభ్యులుగానూ, చీఫ్ సెక్రటరీ మెంబర్ కన్వీనర్‌గాను, రెవెన్యూశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ప్రత్యేక ఆహ్వానితునిగా ఉంటారని తెలిపారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో గోదావరి మరియు కృష్ణా నదీ పరివాహక జిల్లాల్లో వరద నిర్వహణపై ఆయా జిల్లాల కలెక్టర్లు , ఇతర ఉన్నతాధికారులతో చీఫ్ సెక్‌లటరీ కె. రామకృష్ణారావు, విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ 'వాతావరణ మార్పుల వల్ల ఆకస్మికంగా వచ్చే వరదలు, వర్షాల సమాచారాన్ని ఐఎండీతో సమన్వయం చేసుకొని శాస్త్రీయంగా విశ్లేషించుకొని ఎప్పటికప్పుడు పై స్థాయి నుంచి కింది స్థాయి వరకు అందించేలా వ్యవస్థను రూపొందించుకోవాలి. సమాచార వ్యవస్థ మరింత బలోపేతం కావాలని అన్నారు. రాష్ట్ర స్దాయిలో వర్షాలు, వరదలకు సంబంధం ఉన్న ఇరిగేషన్, విద్యుత్, హెల్త్, వ్యవసాయం, పోలీస్, రవాణా తదితర విభాగాలకు ప్రత్యేక నోడల్ అధికారులను నియమిస్తున్నాం. ప్రకృతి వైపరీత్యాలను మనం అడ్డుకోలేం కానీ వాటి ప్రభావాన్ని తగ్గించడానికి ముందస్తుగా పటిష్టమైన చర్యలు తీసుకుంటే నష్టాన్ని వీలైనంతవరకు తగ్గించగలుగుతాం. ప్రధానంగా కృష్ణా గోదావరి పరీవాహక ప్రాంతాల అధికార యంత్రాంగం వరద ముంపును ముందుగానే గుర్తించి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి. దీనివలన మనం నష్టాన్ని తగ్గించినవారమవుతాం అన్నారు.నదీపరివాహక ప్రాంతాల్లో ఏ మేరకు వరద ఉధృతి వస్తే ఏఏ గ్రామాలు ముంపునకు గురౌతాయోనన్న సమాచారాన్ని నీటిపారుదల శాఖ ముందుగానే అందించాలి. ఇతర రాష్ట్రాలలో వచ్చే వరద వివరాలు, స్థానికంగా పడిన వర్షం వివరాలు, ఎంత నీటిని విడుదల చే?స్తారనే విషయాలు సవివరంగా ఉండాలి. నదీ పరివాహక ప్రాంతాల్లోని నివాసితులను వరదలు వచ్చిన ప్రతిసారీ సురక్షిత ప్రాంతాలకు తరలించడం కంటే వారికి శాశ్వత నివాసం కల్పించాలి. ఇందుకు సంబంధించి నివాసితుల వివరాలను గుర్తిస్తే అదనపు కోటా కింద ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇస్తామని తెలిపారు. భారీ వర్షాలు, వరదల సమయంలో వాగుల్లో వంకల్లో చెరువుల్లో చిక్కుకున్నవారిని రక్షించడానికి ఎయిర్ లిఫ్ట్ మెకానిజాన్ని సిద్ధం చేసుకోవాలి. ఈ ఎయిర్ లిఫ్ట్ వ్యవస్ద సరిగా లేకపోవడం వల్ల గత ఏడాది నా నియోజకవర్గం పాలేరులో చిక్కుకున్న బాధితులను రక్షించుకోలేకపోయానని ఈ సందర్బంగా మంత్రిగారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎయిర్ లిఫ్ట్ మెకానిజం ఏవిధంగా ఉండాలి, విపత్తు సంభవించిన ప్రాంతానికి ఏవిధంగా చేరుకోవాలి వంటి అంశాలపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, సెక్రటరీ శివశంకర్, అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ నాగిరెడ్డి, హైడ్రా కమిషనర్ రంగనాధ్, పంచాయితీరాజ్ కమిషనర్ సృజన, సిపి డిసిఎల్ డైరెక్టర్ ముష్రాఫ్ అలీ, వ్యవసాయ సహకార శాఖ డైరెక్టర్ బి. గోపి. ఐఎండీ అధికారిణి నాగరత్నం. సివిల్ సప్లయిస్ డైరెక్టర్ ముజముల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ కూలీలకు 'ఆత్మీయ భరోసా' ఎందుకు వర్తింపజేయట్లేదు?: హైకోర్టు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: రాష్ట్రంలోని పట్టణ కూలీలకు 'ఆత్మీయ భరోసా' ఎందుకు వర్తింపజేయట్లేదని ప్రభుత్వాన్ని తెలంగాణ హైకోర్టు ప్రశ్నించింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పురపాలక కార్యదర్శికి ఉన్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. దీనిపై నాలుగు వారాల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను ఈనెల 29కి హైకోర్టు వాయిదా వేసింది.

పట్టణ కూలీలకు ఆత్మీయ భరోసా అమలు చేయాలని గతంలో హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. ఆ ఆదేశాలను అమలు చేయడం లేదంటూ కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలైంది. నారాయణపేటకు చెందిన శ్రీనివాస్ ఈ పిటిషన్ వేయగా.. ఆయన తరఫున న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు.

# రోటరీక్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్, చార్టర్స్, రైతు దినోత్సవం

మహబూబాబాద్. జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జులై 3



మహబూబాబాద్ రోటరీక్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే, చార్టర్స్ డే, తో పాటు ప్రపంచ రైతు దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. మంగళవారం రాత్రి రోటరీక్లబ్ డీస్ట్రిక్ట్ లీడర్ వద్దుల సురేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో పలువురు డాక్టర్లను, చార్టర్స్ ఎకౌంటెంట్, రైతును శాలువలు, మేమేంటోతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా అధ్యక్షుడు వేమిశెట్టి కిషోర్ కుమార్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటైన కమిటి ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నాడు. ప్రపంచం నిద్రాణ స్థితిలో ఉన్న సమయంలోనే క్రీస్తు పూర్వం ఆరో శతాబ్దంలో సుశ్రుతుడు గొప్ప వైద్యునిగా పేరుగాంచాడని అన్నాడు. ప్రపంచానికి వైద్య విధానాన్ని అందించిన మన దేశం వైద్య విద్యలో గొప్పగొప్ప ఆవిష్కరణలు చేసిందని పేర్కొన్నాడు. నడిచే దైవాలుగా ప్రజలను కాపాడుతున్న వైద్యులను సన్మానించడం గొప్ప గౌరవంగా భావిస్తున్నామన్నాడు. అదేవిధంగా సున్నాతో ప్రపంచగతినే మార్చిన భారతీయులకంటే గొప్ప గణిత మేధావులు, చార్టర్స్ ఇలలో లేరని అన్నాడు. దేశానికి అన్నం పెడుతున్న రైతును సత్కరించటం పట్ల సంతోషం వ్యక్తంచేశాడు. సభ్యులందరి సహకారంతో ముమ్ముందు మరిన్ని సామాజిక సేవాకార్యక్రమాలు నిర్వహించి మహబూబాబాద్ రోటరీక్లబ్ - 3150 ను తెలంగాణ రాష్ట్రంలోనే రోల్ మోడల్ గా నిలువుతామని అన్నాడు. సన్మానం అందుకున్న వారిలో డా. మలోత్ రవీందర్, బండి మురళీధర్ రెడ్డి, డా. సాయితేజ, చార్టర్ అకౌంటెంట్ రాజ్ కుమార్ ల తో పాటు రైతు మార్నేని రాములు కూడా ఉన్నాడు. ఇంకా ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ సెక్రెటరీ జంగాల విజయ్ కుమార్, ట్రెజరర్ శంతన్ రామరాజు, మాజీ అధ్యక్షుడు గూడూరు నాగేశ్వరరావు,లీగల్ అడ్వైజర్ తొర్నాల నగేష్ కుమార్, బొల్లం శ్రీనివాస్, సాదు మహిపాల్ రెడ్డి, బోనగిరి గిరిధర్ గుప్తా, కడారి నాగేందర్ రావు, దూదికట్ల సత్యనారాయణ, జంగాల నరసింహారావు, బోయినపల్లి సతీష్ రావు, వల్లాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ వెంటనే రద్దుచేసి, ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలి

- రాచకొండ ఉపేందర్, టి పి టి ఎఫ్ జిల్లా కార్యదర్శి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై 3



మహబూబాబాద్ జిల్లా లో అధికారంలోకి వస్తే సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని ఎన్నికల సందర్భంగా ఉద్యోగులకు ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్ అన్నారు. టి పి టి ఎఫ్ మహబూబాబాద్ మండల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో లో భాగంగా మండలంలోని బాలికోన్నత పాఠశాల, నంది నగర్, అనంతారం, గాంధీపురం, బేతోల్, మాధవాపురం, మల్యాల తదితర పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా బాలికోన్నత పాఠశాలలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఉద్యోగ,ఉపాధ్యాయులకు సంబంధించిన అన్ని రకాల సమస్యలు పరిష్కరిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిందని, అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న సిపిఎస్ రద్దు కొరకు ఒక అడుగు కూడా ముందుకు వేయకపోవడం విచారకరమన్నారు. సిపిఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సుదీర్ఘ కాలంగా ఉద్యోగులు పోరాటం చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం అది చేయకుండా కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్థానంలో యూనిఫైడ్ పెన్షన్ స్కీం (యుపిఎస్) 2025 ఏప్రిల్ నుంచి అమలు చేస్తున్నదని ఈ పథకం పాత పెన్షన్ విధానానికి ఏ మాత్రం ప్రత్యామ్నాయం కాదని పాత పెన్షన్ విధానాన్ని యధాతథంగా అమలు అమలు చేయడమే దీనికి సరైన పరిష్కారం అన్నారు. ఇదిలా ఉండగా కేంద్ర ప్రభుత్వం ఉన్న పెన్షన్ దారులకు కూడా నష్టాన్ని కలిగించే ఒక చట్టాన్ని గుట్టు చప్పుడు కాకుండా తీసుకొచ్చే ప్రయత్నం చేస్తుందని ఇప్పటికే లోక్ సభలో దానికి సంబంధించిన బిల్లును ఆమోదించడం జరిగిందని ఆ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొంది, రాష్ట్రపతి సంతకంతో చట్టంగా మారితే పాత పెన్షన్ దారులకు కూడా తీవ్ర నష్టం జరిగే ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. ఈ మధ్యకాలంలో సిపిఎస్ కు రద్దు కొరకు చేస్తున్న ఉద్యమాలు కొంత బలహీన పడ్డాయని, సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం లాంటి మొక్కుబడి కార్యక్రమాలు చేస్తే సిపిఎస్ రద్దు కాదని ఉద్యోగులు ఐక్యంగా బలమైన ఉద్యమ కార్యకరణతో సిపిఎస్ రద్దు అయ్యి వరకు పోరాడవలసిన అవసరం ఉందని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మహబూబాబాద్ మండల అధ్యక్షులు ఘనపురం బిక్షపతి, ప్రధాన కార్యదర్శి సారెడ్డి రామలింగారెడ్డి, బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆరుద్ర వెంకటేశ్వర్లు, ఎస్ వెంకటేశ్వర్లు పి హరిణి,పి అనసూయ,జె నాగలక్ష్మి, కె గిరిజ, టి పద్మావతి,డి విజయలక్ష్మి, జి శ్వేత, మంజుల రాణి, బి మంగీలాల్, దబ్బ నరేష్, సోమ రవి, వి.ఎం.డి రఫిక్, సోమ శ్రీనివాస్, పి ధనుంజయ నాయుడు బాల్కొండ తో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

- ఎమ్మెల్యే కోరం కనకయ్య, రాంరెడ్డి గోపాల్ రెడ్డి, మేకల మల్లిబాబు యాదవ్

కామేపల్లి జనసముద్రం న్యూస్ జూలై 3:



అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని, ప్రస్తుతం రానివాళ్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, దశలవారీగా ఇండ్లతోపాటు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన పథకాలు మంజూరు అవుతాయని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, గింజల నర్సిరెడ్డి అన్నారు. బుధవారం నాడు కామేపల్లి మండలంలోని రాయగూడెం, బర్లగూడెం, గోవింద్రాల తదితర పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ప్రధాన సంక్షేమ కార్యక్రమాలైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు శంకుస్థాపన జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శంకుస్థాపన అనంతరం మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన అవినీతి అక్రమాలు వలన ఎంతో లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజా సంక్షేమం కోసం మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలను అమలు చేస్తూ ఉందని, గత ప్రభుత్వం ఏమి చేయలేక పోయినప్పటికీ, ప్రజలు ఎక్కడ మరిచిపోతారు అని భయంతో తమ ఉనికిని కాపాడుకోవడానికి ప్రతిసారి కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తుందని, దీనికి దీటుగా రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తమ సత్తా చూపాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ రవీందర్, గింజల నర్సిరెడ్డి, జగన్నాథ్ రెడ్డి, తోటకూరి శివయ్య, ధనియాకులహనుమంతరావు,మాలోత్ సరిరామ్ నాయక్ , మాజీ ఎంపీపీ జరపల లక్ష్మణ్, మద్దినేని రమేష్, నల్లమోతు లక్ష్మయ్య, దమ్మాలపాటి సత్యం,చింటూ నాయక్ బొడ్డు లక్ష్మీనారాయణ బావ్ సింగ్ ఆలోత్ మోహన్, గుగులోత్ రవి, పర్మిశెట్టి సాంబయ్య లకావత్ రాములు, బానోతు ధాన్య, ఆలెం రవి గోపిరెడ్డి కోల వెంకటేశ్వర్లు, జక్కంపూడి వెంకటేశ్వర్లు చల్ల మల్లయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు అధికారులు అనధికారులు ప్రజాప్రతినిధులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# గ్రామ దేవతల ఆలయ నిర్మాణానికి స్లాబ్ దాతగా ముందుకొచ్చిన సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జులై.03) జనసముద్రం న్యూస్



పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలోని రాజీవ్ గృహకల్పలో గ్రామ దేవతలు శ్రీ రేణుక ఎల్లమ్మ,నల్ల పోచమ్మ,దుర్గమ్మ ల నూతన ఆలయ నిర్మాణం పనులు దాతల సహకారంతో వేగవంతం చేసిన ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు.నూతన దేవాలయం నిర్మిస్తున్న సందర్భంలో ఆలయ నిర్మాణ కమిటీ ఆహ్వానం మేరకు బుధవారం రోజు ఉదయం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,టీం రేవంత్ రెడ్డి రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి విచ్చేసి నిర్మాణం చేపడుతున్న అమ్మవార్ల ఆలయ నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ రేణుక ఎల్లమ్మ,నల్ల పోచమ్మ,దుర్గమ్మ అమ్మవార్ల ఆలయ నిర్మాణానికి స్లాబుకు అయ్యే ఖర్చు మొత్తం దాదాపు 3 లక్షల 24 వేల రూపాయలు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేస్తానని,అమ్మవార్ల కర్టాకటక్షాలు చల్లని చూపు దీవెనలు ఎల్లవేళలా అందరిపై ఉండాలని ఆయన అన్నారు.నూతన ఆలయాల నిర్మాణ కమిటీ అధ్యక్షులు బోదాస్ సురేష్ ఆధ్వర్యంలో సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు.శ్రీ ఎల్లమ్మ,పోచమ్మ ఆలయాల వద్ద కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దేవేందర్ ముదిరాజ్, ఉల్లెంగుల బలరాములు, గోకారం ఆంజనేయులు గౌడ్, రమేష్ గౌడ్,పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ నాగరాజు గౌడ్,ఆలయ నిర్మాణ కమిటీ ఉపాధ్యక్షులు శివకుమార్ నాయక్,పరమేష్ గౌడ్,ఆలయ నిర్మాణ కమిటీ ప్రచార కార్యదర్శి చిన్నపాక సంజయ్ కుమార్,ఆదర్శ యూత్ మాజీ అధ్యక్షులు వరికుప్పల బాబురావు,ఆదర్శ యూత్ అధ్యక్షులు శివ చౌదరి,ఆరవ వార్డు అధ్యక్షులు హేండిగా మధు,పదవ వార్డు అధ్యక్షులు యాది ముదిరాజ్,అజయ్ యాదవ్, అనిల్, శ్రీను యాదవ్, వినయ్ ,ప్రసాద్, కిరణ్, సురేష్, నరేష్ లతోపాటు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు,ఆర్జీకెలోని అన్ని యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పలు వార్డ్ లో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు

జగిత్యాల జూన్ జన సముద్రం న్యూస్ జిల్లా స్టాఫర్





జగిత్యాల పట్టణ 29,30, 31 ,3,6 8 వార్డుల్లో 80 లక్షలతో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ 44 వ వార్డులో 35 లక్షలతో వేస్తున్న రోడ్డు పనులను పరిశీలించారు. 30,8వార్డులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన ,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,ఆడువాల లక్ష్మణ్, అబ్దుల్ ఖాదర్ ముజాహిద్,డిఈ వరుణ్,ఏఈ లు శరన్,అనిల్, నాయకులు క్యాదాసు నాగయ్యా,దుమల రాజ్ కుమార్,పంబల రాము ,ఖాజిం అలీ,కొలగాని ప్రేమలత సత్యం,వరనాసి మల్లవ్వ తిరుమలయ్య, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లు, నాయకులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

వెల్దండ,జూలై,03(జనసముద్రం న్యూస్)



స్థానిక వెల్దండ మండలం గుండాల గ్రామంలో గల ఏకలవ్య పాఠశాలలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సైబర్ క్రైమ్ బ్రాంచ్ డిఎస్పి గిరి కుమార్ గారు విద్యార్థులకు కొన్ని సూచనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యక్తిగత వివరాలు, బ్యాంకింగ్ వివరాలు ఇతరులతో పంచుకోరాదని, సోషల్ మీడియా లో అపరిచిత వ్యక్తులతో స్నేహం చేయరాదని , చక్కగా చదువుకొని సమాజంపట్ల బాధ్యతగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ కోడం భాస్కర్, ఏఎస్ఐ జక్విల్లా, కానిస్టేబుళ్లు శ్రీను,కృష్ణ, మహేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

# చలో ఈదుముడి (ప్రకాశం జిల్లా)

- జాతీయ రహదారి భవనంలో కరపత్రాల ఆవిష్కరణ

యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.03) జనసముద్రం న్యూస్



బీబీనగర్ మండల కేంద్రంలోని జాతీయ రహదారి భవనంలో తెలంగాణ మాదిగ జర్నలిస్టుల ఫోరం (టిఎంజెఎఫ్) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ పిలుపుమేరకు ప్రకాశం జిల్లా ఈదుముడి మాదిగల ఆత్మగౌరవం పోరాటానికి 31 ఏళ్ల సందర్భంగా అమరవీరులను స్మరించుకుందాం జరిగే అమరుల సంస్కరణ కార్యక్రమానికి మద్దతు తెలుపుతూ బుధవారం రోజున కరపత్రాల ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి సుఖ అశోక్,బీబీనగర్ మండలం తెలంగాణ మాదిగ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు మంచాల అనిల్ కుమార్,ఉపాధ్యక్షులు బక్కన్న నరసింహ,జనరల్ సెక్రెటరీ మూర్తిగల శివకుమార్,కార్యదర్శి మీసాల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు పట్టం కట్టాలి...

- ఎమ్మెల్యే డా మురళీ నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై 3



మహబూబాబాద్ జిల్లాలో జరిగిన పార్లమెంట్, నియోజకవర్గం ల సన్నాహక సమావేశంలో పాల్గొన్న మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్ డిసిసి అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి ఈనెల 4న హైదరాబాద్ లో జరిగే కాంగ్రెస్ పార్టీ సమావేశానికి ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే రానున్నారని,కావున అన్ని నియోజకవర్గాల నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి రావాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్ పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లాలో పోట్ల నాగేశ్వర్ రావు ఆద్వర్యంలో జరుగుతున్న సన్నాహక సమావేశంలో మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్, ప్రభుత్వ విప్ డా రామచంద్రనాయక్ డిసిసి అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ రెడ్డి భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్ రావు,మహబూబాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రఘమయి ,భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య,స్వర్ణ కుమారి పీసిసి జనరల్ సెక్రటరీ ,ప్రధాన కార్యదర్శి,సీతారాం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. 4వ తేదీన హైదరాబాద్లో జరిగే సభకి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి రావాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలోని అన్ని నియోజవర్గాల నుండి కార్యకర్తలను సభకు తీసుకెళ్లేందుకు ఆయా నియోజకవర్గాల ఇంచార్జిలు పూర్తి బాధ్యతలు వహించాలని అన్నారు. రాబోయే 2029 వరకు అబ్జర్వర్లు గా ఉంటారు.మనం చేసే ప్రతి కార్యక్రమంలో వీరు భాగస్వామ్యం అయిఉంటారు... మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలో గత ప్రభుత్వం చేసిన అభివృద్ధికి 10 రెట్ల అభివృద్ధి 15 నెలలో చేసిన ఘనత మన కాంగ్రెస్ పార్టీ ధీ అని ఈ సందర్భంగా తెలియజేశారు ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు చాలా సంతోషముగా ఉన్నారని అన్నారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు పట్టం కట్టాలని ఈ సందర్భంగా తెలియజేశారు రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారులోకి వచ్చిన 18 నెలల కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ, ఇలా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా.. నియోజవర్గ నాయకులు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ... ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. పార్లమెంట్ నియోజకవర్గ నాయకులంతా జూలై 4వ తేదీన సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, డైరెక్టర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పేదవాడి కల సహకారం చేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ధన్యవాదాలు

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా



భువనగిరి పట్టణంలోని 26వ వార్డు లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాజి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ 10 వ వార్డ్ మాజీ కౌన్సిలర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ ,26వ వార్డ్ మాజీ కౌన్సిలర్ ఈరపాక నరసింహ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదవాని కలను సహకారం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మరియు శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు. ప్రతి కుటుంబానికి తమ సొంత ఇంటిలో ఉండాలని ఒక కల ఉంటుందని అన్నారు ఆ కలను నెరవేస్తున్న భువనగిరి శాసనసభ్యులు గారికి ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారని అన్నారు నిరంతరం పేద ప్రజల కోసం పనిచేస్తున్న ఎమ్మెల్యే గారికి ప్రజలు అండదండగా ఉండాలని కోరారు రాబోయే రోజుల్లో ఎ ఎన్నికలు వచ్చిన ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ పవన్ మరియు భరత్ లబ్ధిదారులు నాసిరా బేగం %ఖ/శీ% మొహమ్మద్ సలామతుల్లా రాచమల్ల రమేష్ గారు10వ వార్డ్ అధ్యక్షులు మొహమ్మద్ అమానతుల్లా సుజాయత్ అలీ కౌసర్ సింబ్ గతుల్లా అస్లం కరామతుల్లా సత్తయ్య గిరి ఉసెద్ హరి రాజు తదితరులు పాల్గొన్నారు

# కార్పొరేట్ లకు దోచి పెట్టడానికే మూడవసారి ప్రధాని అయ్యావా మోడీ

- రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలిపించండి
- సిపిఐ మహబూబాబాద్ పట్టణ 14వ మహాసభలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి
- అరుణ పతాకాన్ని ఎగురవేసిన సిపిఐ మాజీ 36వ వార్డు కౌన్సిలర్ బి నీరజారెడ్డి ధర్మన్న

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూలై 3**





భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మహబూబాబాద్ పట్టణ 14వ మహాసభ జిల్లా కేంద్రంలోని పేరాల కట్టయ్య ఫంక్షన్ హాల్ అమరజీవి దాస్యం రామ్మూర్తి ప్రాంగణంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ముందుగా అరుణ పతాకాన్ని సిపిఐ మాజీ వార్డు కౌన్సిలర్ బి నీరజారెడ్డి ధర్మన్న ఎగురవేశారు బాణాసంచా కాల్చి సందడి చేశారు ఈ మహాసభకు జిల్లా కౌన్సిల్ సభ్యులు వెలుగు శ్రావణ్ ఎండి ఫాతిమా అధ్యక్షత వహించారు ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభ ఉపన్యాసం చేస్తూ సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి మాట్లాడుతూ దేశంలో పేద ప్రజల దేశ సంపదను దోచి కార్పొరేట్ లైన అంబానీ ఆదానీలకే దోచిపెట్టడానికే మూడవసారి ప్రధాని అయ్యావా మోడీ అని ప్రధాని నరేంద్ర మోడీపై విమర్శలు గుప్పించారు గత పదకండేళ్లలో దేశానికి మోడీ చేసింది ఏమీ లేదని అన్నారు కేవలం 140 కోట్ల ప్రజలను వదిలిపెట్టి ఊడిగం చేస్తుందని అన్నారు దేశంలో మతోన్మాద రాజకీయాలు చేస్తూ విభజించి పాలిస్తూ దేశంలో అల్లర్లు సృష్టిస్తున్నారని అన్నారు ఆర్ఎస్ఎస్ బిజెపి కలిసి దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని కమ్యూనిస్టులు నిజమైన దేశభక్తులని బిజెపి అరాచకాలను రానున్న కాలంలో ప్రజల మధ్యల ఎండగట్టి వారిని ఇంటికి పంపించే రోజులు తొందరలోనే వస్తాయని పి విజయసారథి జోస్యం చెప్పారు ఈ సందర్భంగా రాబోవు మున్సిపాలిటీ ఎన్నికల్లో మహబూబాద్ మున్సిపాలిటీ పరిధిలో అత్యధిక సీట్లు గెలిపించాలని ప్రజలను కోరారు అత్యధిక సీట్లు గెలిపించడం ద్వారా పట్టణంలో మెరుగైన పాలన సేవ ప్రజలందరికీ అందిస్తామని విజయ సారథి అన్నారు, గత పదేళ్లలో మున్సిపాలిటీ అభివృద్ధికి నోచుకోలేదన్నారు శివారు కాలనీలలో ఎక్కడ గొంగడి అక్కడే వేసి ఉందన్నారు సిసి డ్రైనేజీలు సీసీ కాలువలు సిసి రోడ్లు వేయడంలో గత 15లలో మున్సిపాలిటీ నిధులు కేటాయించలేదన్నారు టిఆర్ఎస్ పాలనలో మున్సిపాలిటీలు అద్వానంగా తయారయ్యాయని నూతనంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయించాలని కోరారు రాబోవు మున్సిపాలిటీలో అధిక స్థానాల్లో గెలిచి ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందిస్తామని అన్నారు సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ గత 15లలో 2014లో మూడు స్థానాల్లో 2020లో రెండు స్థానాల్లో గెలిచి పట్టణంలోని ఉన్న సమస్యలన్నీటిని మున్సిపాలిటీలో చర్చించామని ఎప్పటికప్పుడు సమస్యలను మున్సిపాలిటీ దృష్టికి తీసుకువస్తూ పోరాటం చేశామన్నారు పట్టణంలో గెలిచిన వార్డులలో వందకు వందశాతం అభివృద్ధి చేశామని అన్నారు రానున్న కాలంలో అత్యధిక సీట్లలో గెలిపించండి సేవ చేస్తామని అన్నారు ఈ సందర్భంగా వందేళ్ల చరిత్ర గల భారత కమ్యూనిస్టు పార్టీ దేశంలో ప్రజల కోసం ఉద్యమిస్తుంది అన్నారు ఈ ప్రాంతంలో కూడా అన్ని వర్గాల ప్రజల కోసం ఉద్యమిస్తుందని రాబోయే జూలై 5 6 తేదీలలో జరుగుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ మహాసభలో పెరుగు కుమార్ రేషపల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న మామిండ్ల సాంబలక్ష్మి వీరవెల్లి రవి వెలుగు శ్రవణ్ ఎండి ఫాతిమా నర శ్రావణ్ తండ సందీప్ , ఆబోతు అశోక్ వంకాయలపాటి చిరంజీవి అజ్మీర వేణు ఎండి మహమూద్ చిదిరాల జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

- గాడి శ్రీనివాస్ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు

**యాదాద్రి భువనగిరి జిల్లా (జూలై.03)**
**జనసముద్రం న్యూస్ బీబీనగర్:-**



ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని గ్రామపంచాయతీ వర్కర్ యూనియన్ నాయకులతో కలిసి బుధవారం రోజున స్థానిక బీబీనగర్ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రెడ్డికి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు గాడి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ శతాబ్ద కాలంగా కార్మిక వర్గం అనేక త్యాగాలు పోరాటాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో 29 కార్మిక చట్టాలను రద్దు చేసి,నాలుగు లేబర్కోడ్లను తీసుకొచ్చి వాటికి అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వము తీవ్రంగా ప్రయత్నిస్తున్నది అని అన్నారు.కోడ్స్ అమలు జరిగితే కార్మిక సంఘాల ఏర్పాటు కష్టతరం అవుతుందని అన్నారు.దేశంలో పరిస్థితి నంతటిని సమీక్ష చేసిన కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు అసోసియేషన్లు 2025 మే 20 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయి కానీ,2025 ఏప్రిల్ 22న పహల్గామాలో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది మరణించడం బాధాకరము.కేంద్ర ప్రభుత్వమే మే7న ఆపరేషన్ సింధూర్ ను నిర్వహించింది.పాకిస్తాన్ ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది.ఈ నేపథ్యంలో దేశ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని 2025 మే 20 జరగాల్సిన సమ్మెను 2025 జూలై 9 కి మార్పు చేసింది.కార్మికులు,కర్షకులు ఈ నెల జరిగే దేశవ్యాప్త సమ్మెను కార్మిక సంఘాలు పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు.చట్ట వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడ్లలను అమలు తక్షణమే రద్దు చేయాలని,స్థానిక సంస్థలకు నిధులు కేటాయించాలని,కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని అన్నారు.పంచాయతీ కార్మికులకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారము గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలి.జీవో నెంబర్ 60 ప్రకారము స్వీపర్లకు 15,600,పంపు ఆపరేటర్లకు, ఎలక్ట్రిషన్లకు, డ్రైవర్లకు, కారోబార్లకు, బిల్ కలెక్టర్లకు 19,500 నిర్ణయించాలి అని అన్నారు.పంచాయతి సిబ్బందిని కూడా,రెండవ పిఆర్సి పరిధిలోకి తీసుకురావాలని అన్నారు.జీవో నెంబర్ 51 సవరించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని అన్నారు.పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని,60 సంవత్సరాల పైబడిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షల రూపాయలు ఇచ్చి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని,ఇన్సూరెన్స్,ఈఎస్ఐ,పీఎఫ్ సౌకర్యం కల్పించాలని అన్నారు.ప్రమాదానికి గురై చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వము 10 లక్షల ఆర్థిక సాయం అందించాలని,వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని అన్నారు.ట్రాక్టర్ డ్రైవర్లకు పంచాయతీల ద్వారానే డ్రైవింగ్ లైసెన్సులు ఇప్పించాలని అన్నారు.ప్రమాదంలో మరణించిన కార్మికుని దహన సంస్కారాలకు పదివేల రూపాయలు కాకుండా కనీసం 30వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్ యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ,జిపి వర్కర్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం ఈశ్వర్,జి పి వర్కర్ యూనియన్ మండల కార్యదర్శి మంద యాదగిరి,సిల్వర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిగాచి కంపెనీ ప్రమాదంపై ప్రధానిది మొసలి కన్నీరు

- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య

**యాదాద్రి భువనగిరి జిల్లా (జూలై.03)**
**జనసముద్రం న్యూస్ భువనగిరి:-**




తెలంగాణ రాష్ట్రంలో సిగాచి కంపెనీ ప్రమాదంలో మృతి చెందిన వారికి రెండు లక్షల నష్టపరిహారం ప్రకటించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మొసలి కన్నీరు కారుస్తున్నారని,దేశంలో అనేక సంఘటనలు జరిగితే పట్టించుకోని ప్రధాని,సిగాచీ కంపెనీ ప్రమాదంపై స్పందించడం తెలంగాణ రాష్ట్ర రాజకీయ ప్రయోజనం కోసమేనని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య అన్నారు.బుధవారం రోజున ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవన్లో మీడియాతో మాట్లాడారు.బిజెపి ప్రభుత్వం రద్దు చేసిన 29 కార్మిక చట్టాల కారణంగానే నేడు సిగాచి కంపెనీ బాధితులకు భరోసా లేకుండా పోయిందన్నారు.యాజమాన్యాలకు కొమ్ము కాస్తూ చట్టాలను రద్దుచేసి రెండు లక్షల నష్టపరిహారం ఇస్తున్నామని ప్రకటించడం సిగ్గుచేటు అన్నారు.బలమైన కార్మిక చట్టాలన్నింటినీ రద్దుచేసి కార్మికులకు భద్రత లేకుండా చేశారన్నారు. ఈ ప్రమాదంలో 46 మంది శవాలు మాత్రమే దొరికాయని, ఇంకా సహాయక చర్యలు కొనసాగుతున్నప్పటికీ కంపెనీ ఎండి ఇప్పటివరకు స్పందించకపోవడం సరికాదన్నారు. సంఘటన జరిగిన తర్వాత రాష్ట్ర మంత్రులు, సీఎం సంఘటన స్థలాన్ని పరిశీలించి కోటి రూపాయల ఆర్థిక సాయం యాజమాన్యం మాత్రమే చెల్లిస్తుందని చెప్పటం హాస్యాస్పదమన్నారు. ఇప్పకైనా వెంటనే ప్రభుత్వం చనిపోయిన కార్మికులకు కోటి రూపాయలు,గాయపడి పనిచేయని వారికి యాభై లక్షలు తక్షణం చెల్లించి యాజమాన్యం నుండి ప్రభుత్వం వసూలు చేసుకోవాలని అన్నారు.కార్మికుల భద్రత విషయంలో బాధ్యత రైతంగా ఉన్న కంపెనీ ఎండిని తక్షణం అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై ప్రతిరోజు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకోవడం వల్ల రాష్ట్ర ప్రజలకు ఒరిగేది ఏముందని ప్రశ్నించారు.కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలు ఉన్నాయని, బ్యారేజీలలో నిండుగా నీరు ఉంటే పెద్ద ఎత్తున ప్రమాదాలు జరుగునని అన్నారు.నీరులేక పోవడం వల్లనే ప్రమాదాలు తప్పాయని అన్నారు. ప్రాజెక్టులు నాసిరకంగా నిర్మించి ప్రజల సొమ్మును బుగ్గిపాలు చేశారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా తక్కువ ఖర్చుతో పూర్తయ్యే అనేక ప్రాజెక్టులు ఉన్నాయని,వాటిని పూర్తి చేసి రాష్ట్ర ప్రజలకు సాగు తాగునీరు అందించాలని అన్నారు. దేనికి పనికిరాని మూసి నీటిని యాదాద్రి భువనగిరి జిల్లాలో ఐదు కాలువల ద్వారా వినియోగిస్తూ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మూసీ నది నీటిని శుద్ధి చేయాలని అన్నారు. ఇప్పటికైనా ప్రత్యామ్నాయంగా గోదావరి,కృష్ణ జలాలు అందించాలని సూచించారు.బస్వాపురం ప్రాజెక్ట తక్షణం నిధులు విడుదల చేసి పూర్తి చేయాలని,గంధమల్ల ప్రాజెక్టులను పనులు వేగవంతం చేయాలని అన్నారు.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు కూడా నిధులు కేటాయించి,పూర్తిచేసి లిఫ్ట్ ద్వారా నారాయణపూర్, చౌటుప్పల్ వంటి మండలాలకు కృష్ణా జలాలు అందేలా ప్రభుత్వము బాధ్యత తీసుకోవాలని వీరయ్య డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్,రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ,బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జల్లెల పెంటయ్య పాల్గొన్నారు.

# బాల కార్మికుల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి,

- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై 3**



బామహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బాల కార్మికుల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి, ఆపరేషన్ స్మైల్, ముస్కాన్లను పకడ్బందీగా క్షేత్రస్థాయిలో అమలు చేయాలి, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ బాల కార్మికుల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ, ఆపరేషన్ స్మైల్, ముస్కాన్లను పకడ్బందీగా క్షేత్రస్థాయిలో అమలు చేయాలనీ, జిల్లా కలెక్టర్ సంబంధిత సిబ్బందిని ఆదేశించారు,బుధవారం కలెక్టరేట్ ఎన్ఐసి హాలులో సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో బాల కార్మిక నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు, గత సంవత్సరం ఆపరేషన్ స్మైల్- 25 కార్యక్రమంలో భాగంగా వివిధ డిపార్ట్మెంటులో కలిసి పనిచేసే 25, మంది పిల్లలను రిస్కు చేయడం జరిగిందని, అందులో భాగంగా 14 మంది యజమానులపై వివిధ పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందన్నారు, రాజస్థాన్1, బీహార్1, ఉత్తరప్రదేశ్ 2, కర్ణాటక 1, ఆంధ్రప్రదేశ్ 1, తెలంగాణ 18 ప్రాంతాల కు చెందిన పిల్లలను వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందన్నారు, ఆపరేషన్ ముస్కాన్-24, కార్యక్రమంలో భాగంగా గత సంవత్సరంలో 22, మంది పిల్లలను రెస్కు చేయడం జరిగిందని, అందులో చత్తీస్గడ్ 1, ఒడిష1, తెలంగాణ 19, లలో కలిపి వారి నివాస ప్రాంతాలకు పంపించి తల్లిదండ్రులకు అప్పగించనైనదన్నారు, డ్రాప్ అవుట్ అయిన పిల్లలకు ఒకేషనల్, తదితర కోర్సులు నిర్వహించాలని, అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్వహణకు ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు, బాల కార్మిక నిర్మూలనకు తెలిపిన చట్టాలను శత్రుస్థాయిలో సంబంధిత విభాగాలు పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు, ఈ సమావేశంలో పాల్గొన్న సిడబ్ల్యుసి చైర్ పర్సన్ నాగవాణి, సంబంధిత విభాగాల అధికారుల అభిప్రాయాలు తీసుకున్నారు,అనంతరం జూలై 1- 31 వరకు జరిగే ఆపరేషన్ ముస్కాన్ - %శ×% ,అనే పోస్టర్ ను ఆవిష్కరించారు, చిన్నపిల్లలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న ఈ క్రింద చూపిన నెంబర్లలో సంప్రదించాలని ఆయన సూచించారు, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్స్ 1098 , 112 ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ అధికారిని శిరీష, డి.ఎస్.పి తిరుపతిరావు, జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ.రవీందర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, సిడబ్ల్యుసి చైర్పర్సన్ నాగవాణి, సంబంధిత విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు లో మెడికేర్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్యధికారి

**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై.03**



మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ ఆధ్వర్యంలో తొర్రూర్ పట్టణంలోని మెడికేర్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు అత్యావసర సేవలకి సంబంధించిన ఫోన్ నంబర్స్ ని, వారు అందించే సేవలకు తీసుకునే రుసుములకు సంబంధించిన దరల పట్టికను, ఆసుపత్రులలో పనిచెయు డాక్టర్ ల వివరాలు ఆసుపత్రి రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, పిసిపిఎన్డిటి సర్టిఫికేట్ లను కూడా అందరికీ కనిపించే విదంగా ప్రదర్శించాలని, అలాగే ఫైర్ కు సంబంధించిన పరికరాలను అమర్చుకోవాలని తెలిపారు. ఆసుపత్రిలో సూచికల బోర్డు లను ఏర్పాటు చేయాలని, పనిచెయు సిబ్బంది యొక్క వివరాలను, వారి యొక్క అర్హత సర్టిఫికెట్ ల ను ఆసుపత్రులలో వుంచాలని, ఒకవేళ సిబ్బంధిని గాని డాక్టర్ లను కానీ మార్చినట్లైతే, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయమునకు అట్టి వివరములు ముందు గానే తెలియ పరచాలని, బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు ఇచ్చిన సర్టిఫికెట్స్ ను రెన్యూవల్ చేయించుకోవాలని ఆయన పేర్కొన్నారు. విదేశాలలో ఎంబిబిఎస్ చదువుకొని వచ్చిన వారు భారత ప్రభుత్వం వారు నిర్వహించే అర్హత పరీక్ష ఉత్తీర్ణత చెందాలని, అంతేకాకుండా వారి డిగ్రీలు ఎంబిబిఎస్ కు మాత్రమే సమానమని ఎం.డి అని రాసుకోకూడధని ఒకవేళ ఎవరైనా అలా రాసి ప్రజలను తప్పుధోవ పట్టిస్తే వారిపైన క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ విధ్యాసాగర్ డిప్యూటీ పారామేడికల్ ఆధికారి వనాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి

**తొర్రూర్ డివిజన్ జనసముద్రం న్యూస్ జూలై - 03**



మాజీ మంత్రివర్యులు గౌరవ శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా అమ్మాపురం గ్రామంలో బిఆర్ఎస్ జెండా ఎగరవేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు మరియు మాజీ జెడ్పిటిసి జిల్లా ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ గార్లు అన్నారు.వారు మాట్లాడుతూ గౌరవ శ్రీ మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు చేసిన అభివృద్ధి కనిపిస్తుంది తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి చేసింది ఏమీలేదు అన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలలో కోతలు ఎగవేతలు తప్ప చేసింది ఇచ్చింది శూన్యం అన్నారు..ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తగిన బుద్ధి చేపటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.రైతు బంధు రెండు పంటలకు ఎగనామం పెట్టారని రైతు రుణమాఫీ 60% రైతులకు కూడా జరగలేదని తెలిపారు. మహిళలకు తులం బంగారం , 2500 రూపాయలు అలాగే స్కూటీలు ఇస్తానని మోసం చేసారు. భూమి లేని పేదలకు 12000 ఇస్తామని ప్రజలను మభ్యపెట్టారని తెలిపారు.మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు మొదలు పెట్టిన అభివృద్ధి పనులు ఎందుకు పూర్తి చేయలేదని స్థానిక ఎంఎల్ఏ ప్రజలకు సమాధానం చెప్పాలని కోరారు..ఇందిరమ్మ ఇండ్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు లబ్ధి చేకూరింది.తప్ప పేద ప్రజలకు వచ్చింది శూన్యం అన్నారు...ఈ కార్యక్రమంలో తొర్రూర్ పట్టణ పార్టీ అధ్యక్షులు బిందు శ్రీనివాస్ తొర్రూర్ పట్టణ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, తొర్రూర్ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ అమ్మపురం ఎంపిటిసి ఎన్నికల ఇంచార్జ్ ఎన్నమనేని శ్రీనివాసరావు, తొర్రూర్ పట్టణ సెక్రటరీ కుర్ర శ్రీనివాస్, తొర్రూరు మండల సెక్రెటరీ నల్లమాస ప్రమోద్ కుమార్, తొర్రూరు మండల సీనియర్ నాయకులు కాలు నాయక్, ఖానాపురం గ్రామ ఇంచార్జ్ మంగళపల్లి ఆశయ, మాజీ సర్పంచ్ కడం యాకయ్య , జీకే తండా మాజీ సర్పంచ్ సోమ్లా నాయక్, ఖానాపురం మాజీ సర్పంచ్ శెట్టిపల్లి సోమయ్య , మాజీ ఎంపిటిసి దొనక ఉప్పలయ్య జై సింహా రెడ్డి నరసింహారెడ్డి అమ్మపురం పార్టీ గ్రామ అధ్యక్షులు ముద్దం వీరారెడ్డి గారు ఉపాధ్యక్షుడు దొనుకో సైదులు గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్తూరు రమేష్, కొత్తూరు బ్రహ్మయ్య ,తీగల సంజీవరెడ్డి, మార్క శ్రీనివాస్ రామోజీ వీరేష్ వెంకన్న అమ్మపురం యూత్ అధ్యక్షులు గుంటుక వెంకటేష్ మద్దెల సంతోష్ కిన్నెర తులసిరామ్ కడెం రమేష్ పాక యాకయ్య సమ్మక్క కొత్తూరు రాజు పాక యాకయ్య గుంటుక బిక్షం గుంటుక వీరేష్ ఏనుగంటి శ్రీకాంత్ బొమ్మెర భాష గూడెల్లి ఎల్లయ్య దొనుక రాంబాబు అఖిల్ మహేందర్ రెడ్డి బిక్షపతి గుంటుక వెంకన్న కాగు సైదులు వెంకటేశ్వర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కొత్త మాధవరంలో సుపరిపాలన తొలి అడుగు,,,

- ప్రభుత్వ లక్ష్యాలను సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించిన చమర్తి జగన్మోహన్ రాజు,,,
- బ్రహ్మరథం పట్టిన గ్రామస్తులు,,,
- అడుగడుగున ఆత్మీయ ఆహ్వానాలు,,,

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూలై 3**

ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం లో మన మంచి ప్రభుత్వం యొక్క సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమాన్ని తెలుగు తమ్ముళ్లు అట్టహాసంగా ప్రారంభించారు. కొత్త మాధవరం లోని సచివాలయం పరిధిలో రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో తొలి అడుగు కార్యక్రమాన్ని భారీగా హాజరైన నాయకులు కార్యకర్తల మధ్య



ప్రారంభించారు. ఇంటింటికి కూటమి ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ భవిష్యత్తులో ప్రజా సంక్షేమ పాలన ఎలా ఉంటుందో వివరించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు ప్రభుత్వం నుండి అందుతున్న సంతృప్తి వ్యక్తం చేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజంపేట పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ దుబారా కంటే ప్రజలకు కావలసిన అన్ని సౌకర్యాలు, వసతులతో పాటు రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం అభివృద్ధి కూడా వేగవంతంగా చేస్తున్నామని, ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధితో రాష్ట్రం వేగంగా ముందుకు వెళుతుందని, ఒక ఏడాదిలో తాము చేసిన పథకాలను సగవురవంగా ప్రజల ముందుకు తీసుకు వచ్చామని, భవిష్యత్తులో అన్ని హామీలతో పాటు అందరి సంక్షేమం దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా, రాష్ట్రం అభివృద్ధి చెందేలా పాలన ఉంటుందని అందుకు ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఒంటిమిట్ట మండల అధ్యక్ష కార్యదర్శులు గజ్జల నరసింహారెడ్డి బొబ్బిలి రాయుడు కాంట్రాక్టర్ ఎస్ వి రమణ తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ మండల ఉపాధ్యక్షులు నామాల వెంకటయ్య ఆలూరు వెంకటసుబ్బయ్య ప్రతాప్ రాజు మౌలాలి సుబ్రహ్మణ్యం నాయుడు వేణు శ్రీనివాసులు ఆనంద్ కుమార్ పాండు మణి సతీష్ రాజు బాలకృష్ణ శ్రీనివాసులు సుబ్బారెడ్డి శేషయ్య చిన్న రాజా మధు శ్రీను సుబ్బారెడ్డి శివారెడ్డి శ్రీనివాసరాజు ఎల్లయ్య ఒంటిమిట్ట చెరువు ఆయకట్టు సంఘ చైర్మన్ వైస్ చైర్మన్ పాటూరు గంగిరెడ్డి కట్టా యానాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# వరి నాటు వేసే ప్రతి రైతు నారు కొనలు తుంచి నాటు వేయాలి

- జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూలై 3:**

మండలం పరిధిలోని చెర్లోపల్లి మరియు నడింపల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్ పాల్గొనడం జరిగినది ఈ కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి ఆయనమాట్లాడుతూ వరి నాటు వేసే ప్రతి రైతు నారు కొనలు తుంచి నాటవలనని తెలియజేయడమైనది దీనివలన కాండం తొలుచు



పురుగు ఉధృతిని తగ్గించవచ్చును అలాగే పచ్చిరొట్ట ఎరువులైన జీలుగ జనుము వేసి దుక్కిలో కలియదుండడం వలన మొక్కకు పోషకాలు అందుతాయని తెలియజేయడమైనది అలాగే ఆఖరి దుక్కిలో ఎకరాకు 20 కేజీల జింక్ సల్ఫేట్ వేసుకొనవలెనని తెలియజేయడమైనది అలాగే విత్తనాలు కొన్ని రైతులు ఆదికృత డీలర్ దగ్గర మాత్రమే కొనుగోలు చేసి రసీదు తీసుకొనవలెనని దళారులను నమ్మి విత్తనాలు కొనుగోలు చేయవద్దని తెలియజేయడమైనది అలా దళారులు దగ్గర కొన్న రైతులకు జవాబుదారీతనం ఉండదని తెలియజేయడమైనది వరి నాటే పొలాల గట్ల పైన కూరగాయల విత్తనాలు నాటుకొని యెడల అదనపు ఆదాయము పొందవచ్చునని తెలియజేయడమైనది ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బి.చంద్ర నాయక్ ఏఈఓ ప్రభాకర్ రెడ్డి వి ఏ ఏ చంద్రమోహన్, వి హెచ్ ఏ ప్రియదర్శిని, ఏపీ సిఎన్ఎఫ్ సిబ్బంది మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

# ప్రజలలో విశ్వాసం పెంచే విధంగా వైద్యులు, వైద్య సిబ్బంది జవాబుదారీతనంతో పనిచేయాలి





- సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఏ ఒక్క మరణం కూడా సంభవించకూడదు
- జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తో సమీక్ష

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి టి రమేష్ ఏలూరు, జులై, 2 :**

పేదప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలన్న ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా వైద్యులు, వైద్య సిబ్బంది జవాబుదారీతనంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. స్థానిక జిల్లా కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో బుధవారం ఏలూరు జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో చైర్ పర్సన్ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ తో కలిసి సమీక్షించారు. ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్, ఆసుపత్రి వైద్యాధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ ఏలూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రధాన సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం ద్వారా ఉత్తమ ఆసుపత్రిగా తీర్చిదిద్దెందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆసుపత్రిలో కార్డియాలజీ విభాగం ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని, అల్ట్రాసౌండ్ స్కానింగ్, 2డి ఎకో వంటి రేడియాలజీ విభాగంలో వైద్యుల నియామకం చేపట్టాలని అంతవరకూ ప్రజల సేవలకు అంతరాయం కలగకుండా తాత్కాలిక విధానంలో వైద్యుల సేవలు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు. ప్రజలకు వైద్య సేవలందించే విషయంలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించారు. ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో పేదలకు మెరుగైన సేవలందేలా వైద్యులు, వైద్య సిబ్బంది పనిచేయాలన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి అత్యవసర పరిస్థితిలో రోగులు వస్తుంటారని, వారికి వెంటనే చికిత్స అందేలా వైద్య సిబ్బంది పనిచేయాలన్నారు. ఆసుపత్రికి అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని, వైద్య సేవల లోపం కారణంగా ఎటువంటి మరణం సంబవించకుండా డాక్టర్లు బాధ్యతాయుతంగా, జవాబుదారీతనంతో పనిచేయాలన్నారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఏ ఒక్క పేదవాడు తనకు వైద్య సేవలు అందలేదని ఫిర్యాదు చేయకుండా వైద్యాధికారులు రోగులకు సేవలందించాలన్నారు. సదరం లో నమోదు చేసుకున్న వారికి వెంటనే ధ్రువీకరణ పత్రాలు అందించేలా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా మెడికల్ రేయింబర్సమెంట్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రిలో, ఆవరణలో, టాయిలెట్ లలో పూర్తిస్థాయిలో పారిశుధ్య పరిస్థితులు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ ఏలూరు జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో రోగులకు మరిన్ని సౌకర్యాలు అందించేందుకు ప్రజాప్రతినిధులుగా తాము పూర్తి సహకారం అందిస్తామని, వైద్య సేవలలో జిల్లా ఆసుపత్రిని జిల్లాలోనే ఉన్నతంగా తీర్చిదిద్దెందుకు సహాయ, సహకారాలు అందిస్తామని, అదే సమయంలో రోగులకు సక్రమంగా వైద్య సేవలందించడంలో వైద్య సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ ప్రసూతి విభాగంలో మరిన్ని బెడ్స్ పెంచాల్సిన అవసరం ఉందన్నారు. అత్యవసర సమయంలో రోగులను విజయవాడ వంటి ప్రదేశాలకు తరలించేందుకు ఆసుపత్రిలో అంబులెన్స్ లు అందుబాటులో లేవని, అంబులెన్సులు 24 గంటల పాటు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితులలో అల్ట్రాసౌండ్ స్కానింగ్, గుండె జబ్బులకు 2డి ఎకో స్కానింగ్ చేసేందుకు డాక్టర్లు అందుబాటులో లేరని, రేడియాలజిస్ట్ పోస్టు భర్తీ చేయాలనీ కోరారు. సమావేశంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. శశిధర్, జిల్లా ఆసుపత్రి సేవల సమన్వయాధికారి డా. పాల్ సతీష్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. మాలిని, రెడ్ క్రాస్ సొసైటీ ఏలూరు శాఖ చైర్మన్ డా. ఎం.బి.ఎస్. వి., ప్రసాద్, జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, ఆసుపత్రిలోని వివిధ విభాగాల వైద్యాధికారులు, ప్రభృతులు పాల్గొన్నారు. (జిల్లా సమాచార పౌర సంబంధ శాఖ, ఏలూరు జిల్లా, ఏలూరు వారిచే జారీ చేయబడినది)

# శిరిగిరిపాడు లో ప్రారంభమైన "సుపరిపాలనకు తొలి అడుగు" కార్యక్రమం

**జనసముద్రంన్యూస్, జూలై 3, వెల్దుర్తి మండలం**





పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని శిరిగిరిపాడు గ్రామంలో ఏపీ సిఎం చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "సుపరిపాలనకు తొలి అడుగు" అనే కార్యక్రమం 2.7.2025 అనగా బుధవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజక వర్గ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు. మొదట గ్రామంలో గల శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం శిరిగిరిపాడు గ్రామంలోని ఇంటింటికి తిరిగి సంవత్సర కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వం చేపట్టిన చర్యలను ప్రజలకు వివరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తో పాటు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, వజ్రం నాయక్, కుర్రి శివారెడ్డి, కజ్జం సైదయ్య, వెల్దుర్తి మండల యూనిట్ ఇన్చార్జ్ రొండి ఆంజినేయులు మరియు పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చింతలపూడి మండలం ప్రగడవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం

**జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి జులై 3**

ఈ రోజు అన్న ఎన్టీఆర్ విగ్రహం,సెంటర్ నుండి డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేస్తూ ప్రజల వద్దకు వెళ్లి సంవత్సర కాలంలో ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలు.. చేయబోతున్న మంచిని వివరించి చెబుతున్న , గ్రామ కమిటీ అధ్యక్షులు, తాళ్లూరి.చంద్రశేఖర్ రెడ్డి , ఎక్స్ ఎం పి టి సి రాజ రెడ్డి ఈ కార్యక్రమంలో, తెలుగుదేశం పార్టీ కార్యదర్శి .తాళం. చెన్నారావు, క్లస్టర్,ఇంచార్జీ, బుద్దాల.నాగవర్ధన్ రావు, బూత్ ఇంచార్జీ, మారేష్, చిలుకూరి శ్రీనివాసరెడ్డి ఎక్స్ ఎంపీటీసీ. కొనకళ్ళ. వీర్రాజు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు..




# ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా రేషన్ దుకాణాలు,,,

- కొత్త మాధవరంలో చౌక దుకాణాన్ని ప్రారంభించిన పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు గారు



**ఒంటిమిట్ట మండలం.జనసముద్రంన్యూస్, జూలై 3**

ప్రజా ప్రయోజనాల లక్ష్యంగా రేషన్ దుకాణాలు పని చేస్తాయని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు రాజు గారు తెలియజేశారు.బుధవారం కొత్త మాధవరంలో షాపు నెంబర్ 3 రేషన్ దుకాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం దోపిడి చేసేందుకు ప్రజా పంపిణీ వ్యవస్థను అడ్డగోలుగా మార్చి ప్రజలకు ఇబ్బందులు కలిగేలా చేసిందని,ప్రజల సౌకర్యార్థం వారికి అనుకూలం గా ఉండేందుకే మళ్ళీ పాత పద్ధతిలో రేషన్ దుకాణాలను ఏర్పాటు చేసి ప్రజల్సకి మెరుగైన సేవలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి. ఏ వన్ కాంట్రాక్టర్ రమణ, బొబ్బిలి రాయుడు, నామాల వెంకటయ్య సుబ్బరాయుడు, నాగమణి రెడ్డి, పలువురు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట చెరువు ఆయకట్టు సంఘ కార్యాలయాన్ని ప్రారంభించిన చమర్తి

**ఒంటిమిట్ట, జన సముద్రం న్యూస్, జూలై 3:**



ఒంటిమిట్ట బస్టాండ్ ఎస్బిఐ ఎటిఎం ప్రక్కన ఒంటిమిట్ట చెరువు ఆయకట్టు సంఘ వైస్ చైర్మన్ కట్టా యానాదయ్య ఏర్పాటు చేసిన ఒంటిమిట్ట చెరువు ఆయకట్టు సంఘ కార్యాలయాన్ని బుధవారం తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు చామర్తి జగన్మోహన్ రాజు ప్రారంభించారు ఈ సందర్భంగా చామర్తి మాట్లాడుతూ ఒంటిమిట్ట చెరువుకు సోమశిల బ్యాక్ వాటర్ నుంచి నీటిని సరఫరా చేసే పైప్ లైన్ దెబ్బతినడం వల్ల చెరువుకు మీరు చేయడం లేదన్నారు ఒంటిమిట్ట చెరువును టిటిడిలో తెలియనం చేసి అభివృద్ధి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ నాయకులు గజ్జల నరసింహారెడ్డి బొబ్బిలి రాయుడు కాంట్రాక్టర్ ఎస్వీ రమణ ఒంటిమిట్ట చెరువు ఆయకట్టు సంఘ చైర్మన్ పాటూరు గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# టీడీపీ లో చేరిన వెల్దుర్తి మండల పరిషత్ అధ్యక్షులు, ముగ్గురు వైసీపీ ఎంపీటీసీ లు, 100 కుటుంబాలు



**జనసముద్రంన్యూస్, జూలై 3, వెల్దుర్తి**



ఏపీ సిఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రం లో చేపడుతున్న అభివృద్ధి, ప్రజలకు అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను చూసి ఆకర్షితులై పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి వైసీపీ సీనియర్ నాయకులు, వెల్దుర్తి మండల పరిషత్ అధ్యక్షులైన అలుగుమల్లి సంజీవ్ రెడ్డి , ముగ్గురు వైసీపీ ఎంపీటీసీలు మరియు సుమారు 100 కుటుంబాలు వైసీపీ పార్టీ ని వీడి తెలుగుదేశం పార్టీ లోకి చేరారు. వారికి మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి టీడీపీ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

# సంతాన గోపాల జగన్నాథ స్వామి వారి శ్రీ పరశురామతారం.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 3 ద్వారకాతిరుమల మండల ప్రతినిధి.**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దత్తత దేవాలయం లక్ష్మీపురం గ్రామంలో కొలవెరి అన్న శ్రీ వెంకటేశ్వర మరియు గోపాల జగన్నాథ స్వామి వారి రథయాత్ర మహెూత్సవంలో దశావతారాలు లో భాగంగా బుధవారం నాడు పరశురామవతారం లో భక్తులకి దర్శనమిచ్చారు

# డాక్టర్లే దేవుళ్ళు : దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్

**జనసముద్రంన్యూస్, జూలై 3, మాచర్ల**
ది.01- 07- 2025 మంగళవారం జాతీయ డాక్టర్ల దినోత్సవం సందర్భంగా బుధవారం పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం మాచర్ల పట్టణంలోని పద్మావతి నర్సింగ్ హెూమ్ డాక్టర్ నరసింహమూర్తి హాస్పిటల్ నందు దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ ఆధ్వర్యంలో డాక్టర్లను ఘనంగా స సన్మానించటం జరిగింది. ఈ సందర్భంగా దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉత్తమ సేవా అవార్డ్ గ్రహీత కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ మనకు ప్రాణాలు పోసిన అమ్మానాన్నలు దేవుళ్ళు అయితే ఆ ప్రాణాలు కాపాడటానికి పోరాడే డాక్టర్లు కూడా దేవుళ్లే అని నిస్వార్ధంగా పేదలకు వైద్య సేవలు అందిస్తున్న పద్మావతి నర్సింగ్ హెూమ్ డాక్టర్స్ సేవలు అభినందనీయమని అన్నారు. ప్రసాద్ మాట్లాడుతూ పల్నాడు ప్రాంతంలో మాచర్ల కేంద్రంగా మారుముల ప్రాంతాల నుండి పేద ప్రజలకు, రోగులకు మెరుగైన సేవలు అందించి ప్రజలు మన్ననలు పొంది మంచి డాక్టర్ గా పేరు ప్రఖ్యాతలు పొందిన వ్యక్తి డాక్టర్ నరసింహమూర్తి అని వారి తనయులుగా, కోడలుగా డాక్టర్ రమణమూర్తి , డాక్టర్ జయప్రకాష్, డాక్టర్ విజయ కుమారి నిస్వార్ధంగా నాడు ప్రభుత్వ డాక్టర్లుగా అందించిన సేవలు ఎనలేనివని ,నేడు పేద ప్రజలకు వైద్యసేవలు అందించడంలో వారి కృషి ఆనందనీయమని,





గతంలో వారు అందించిన సేవలకు గాను ఉత్తమ డాక్టర్లుగా ప్రశంస పత్రములు అందుకున్న ఘనత వారికే దక్కుతుందని గైనకాలజిస్ట్ గా, రేడియాలజీగా డాక్టర్ విజయ కుమారి ఈ పల్నాడు ప్రాంతం మహిళలకు ఒక వరం అని భగవంతుడు డాక్టర్స్ అందరికీ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరారు. దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షుడు పేరుపోగు జార్జి మాట్లాడుతూ డాక్టర్ నరసింహమూర్తి తనయులు, కోడలు డాక్టర్ రమణమూర్తి, డాక్టర్ జయప్రకాష్, డాక్టర్ విజయ కుమారి లను డాక్టర్ల దినోత్సవ సందర్భంగా సన్మానించడం గర్వంగా ఉందన్నారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు జాతీయ అధ్యక్షులు గురజాల అప్పారావు మాట్లాడుతూ మాచర్ల పట్టణంలో డాక్టర్ నరసింహమూర్తి తనయులుగా, కోడలుగా వైద్య పరంగా మంచి సేవలు అందించి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చారని డాక్టర్లకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

అనంతరం పద్మావతి నర్సింగ్ హెూం లోనీ డాక్టర్ జయప్రకాష్, డాక్టర్ విజయ కుమారులను శాలువాతో, పూలదండలతో వారికి బొకే అందజేస్తూ ఘనంగా సన్మానం, అభినందనలు తెలియజేస్తూ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రమణమూర్తి మాట్లాడుతూ మా జీవితం ప్రజాసేవకే అంకితమని మా తండ్రి కి ఇచ్చిన మాట కోసం ఇలాంటి సేవలు అందించడం గర్వంగా ఉందన్నారు. డాక్టర్ జయప్రకాష్, డాక్టర్ విజయ కుమారి మాట్లాడుతూ డాక్టర్స్ డే సందర్భంగా మమ్ములను మా సేవలను గుర్తించి మమ్ములను సన్మానించిన దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి, శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షులు గురజాల అప్పారావు ,టిడిపి ఎస్సీ నాయకులు అల్లి అచ్చయ్య లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## జిల్లా కేంద్రమైన రాయచోటిలో ఆర్టీసీ టౌన్ సర్వీస్ బస్సులు నడపాలి

- **దూరంగా ఉన్న ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్ళాలంటే ఆటో చార్జీలు ప్రజలకు ఆర్థిక భారంగా ఉంది**
- **ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు చోరవ తీసుకోవాలి**
- **రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి విజ్ఞప్తి**



**రాయచోటి జనసముద్రం న్యూస్ జులై 3**
అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలో ఆర్టీసీ టౌన్ సర్వీస్ బస్సులు నడపాలని రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి బుధవారం ఒక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. నూతనంగా ఏర్పాటైన జిల్లా కేంద్రంలో, కడప రోడ్డులో జిల్లా కలెక్టర్, యస్ పి కార్యాలయాలు ఒకచోట, గాలివీడు రోడ్డులో కోర్టు సముదాయం మరోకచోట, రాజంపేట రోడ్డులో కొన్ని కార్యాలయాలు, పీలేరు రోడ్డులో ఆర్టీఒ కార్యాలయం, మరియు ఇతర జిల్లా ప్రభుత్వ కార్యాలయాలు దూరదూరంగా ఉన్న ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్ళాలంటే ఆటో చార్జీలు ప్రజలకు ఆర్థిక భారంగా ఉందని ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజాప్రతినిధులు జిల్లా అధికారులు ప్రత్యేక చోరవ తీసుకోని ఆర్టీసీ బస్టాండ్ నుండి రాయచోటి రింగ్ రోడ్డుపైన క్లాక్ వైస్, యాంటీ క్లాక్ వైస్, అలాగే పట్టణంలోని ప్రధాన రోడ్ల వెంబడి ఆర్టీసీ టౌన్ సర్వీస్ బస్సులు నడిపి ప్రజలకు సౌకర్యం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# బుద్ధుని "తల" నరికి కాళ్ల దగ్గర పెట్టారు

- **బుద్ధునికొండలో విగ్రహాల ధ్వంసం.. ఇది నాలుగోసారి**
- **సిసి కెమోరాలు కూడా ధ్వంసం చేశారు**



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జులై 3:-**
మదనపల్లె రూరల్ మండలం, అంకిశెట్టిపల్లి "బుద్ధునికొండ" పైనున్న తధాగతుడు గౌతమ బుద్ధుని విగ్రహం ధ్వంసం చేశారు. దిమ్మెపై నుండి విగ్రహాన్ని క్రిందకు తోసేసి, "తల"ను నరికి, కాళ్ళ దగ్గర ఉంచారు. గతంలో కూడా దుండగులు ఇక్కడ మూడు విగ్రహాలు, సీసీ కెమోరాలు ధ్వంసం చేశారు. గతంలో విగ్రహాల ధ్వంసంపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోలేదు. అందుకే దుండగులు బరితెగించి మళ్ళీ నాలుగో విగ్రహం ధ్వంసం చేశారు. పోలీస్ ఉన్నతాధికారులు ఇప్పటికైనా బుద్ధుని విగ్రహాల ధ్వంసంపై తీవ్రంగా స్పందించాలని పీటీయం శివప్రసాద్ ఫౌండర్ ట్రస్టీ నాగలోకం బుద్ధ విహార, బుద్ధునికొండ, మదనపల్లె కోరుతున్నారు.

## చింతపల్లి మెట్ట బంగ్లాలో విద్యుత్ కష్టాలు



**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది జూన్ 3**
విద్యుత్ లైన్ వినియోగదారులు గత వారం రోజుల నుంచి ఎప్పుడు కరెంటు వస్తుందో ఎప్పుడు రాదో చీకట్లో మగ్గుతున్నారు. చింతపల్లిలోనే ఈ దుస్థితి ఉంటే చుట్టూ ఉన్న గ్రామాల దుస్థితి ఎలా ఉంటుందో ఊహించలేం. గంటలు ఎన్నిసార్లు కరెంటు తీస్తున్నారు తెలీదు. మరియు లో వోల్టేజ్ మరుక్షణమే హై వోల్టేజ్ రావడంతో విద్యుత్ వినియోగదారులు లబోదిబోమంటున్నారు. హై వోల్టేజ్ రావడంతో ఫ్యాన్లు. టీవీలు. స్టెప్లైజర్లు. మీటర్ల వైర్లు కాలిపోతున్నాయి. అంతేకాకుండా రాత్రి పోయిందంటే కరెంటు మరుసటి రోజు 11 గంటలకి ఇస్తున్నారు. అదే ఉదయం పోయిందంటే రాత్రి వరకు ఇవ్వరు ఇది చింతపల్లి విద్యుత్ ఉద్యోగుల తీరు.కానీ వినియోగదారులు ఎవరికి వారు గుప్ షాప్ గా ఉండి బాగు చేసుకుంటున్నారు తప్ప విద్యుత్ ఉద్యోగులు ఎప్పుడు చూసినా ఈ ట్రాన్స్ఫార్మర్ రిపేర్ లో ఉందని చెప్పడం తప్ప బాగు చేస్తున్న దాఖలాలు లేవని విద్యుత్ వినియోగదారులు మండిపడుతున్నారు పై స్థాయి అధికారులు స్పందించి బాగు చేయాలని చెప్పి కోరుతున్నారు.

## విసి కెసిజిఎఫ్ పొట్టి శ్రీరాములు పెడన వారి ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే



**జనసముద్రం న్యూస్ పెడన జులై 2**
వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆదేశానుసారం డాక్టర్స్ డే పురస్కరించుకొని స్థానిక డాక్టర్ సిహెచ్ హరిదాస్ ఎంబిబిఎస్ ను విసి కెసిజిఎఫ్ పొట్టి శ్రీరాములు పెడన అధ్యక్షురాలు వివిన్ కెసిజిఎఫ్ కొమ్మూరి విజయదుర్గ కండువాతో ఘనంగా సత్కరించి పెన్ బహుకరించి అభినందించారు. ఈ సందర్భంగా కొమ్మూరి విజయదుర్గ మాట్లాడుతూ పెడన లో ముస్లిం మైనారిటీ, చేనేత, కలంకారి కార్మికులు ఎక్కువగా నివసించే ఈ ప్రాంతంలోని పేద ప్రజలకు డాక్టర్ హరిదాస్ గత 52 సంవత్సరములుగా అతి తక్కువ ఫీజు తీసుకుంటూ తమ అమూల్యమైన విశిష్ట సేవలను అందిస్తున్నారని విజయదుర్గ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో విసి కెసిజిఎఫ్ పొట్టి శ్రీరాములు పెడన కార్యవర్గ సభ్యులు కొమ్మూరి చంద్రశేఖరరావు ఆలపాటి లక్ష్మీ కొల్లూరి పద్మ తమ్మన లక్ష్మీ తాయారు తమ్మన సుశీల తాడిపర్తి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## చింతలపూడి మండలం , లింగపాలెం మండలం లోని నాలుగు మద్యం దుకాణాలు ను ఆకస్మిక తనిఖీలు జరిపినారు!





**జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి జులై 3**
,ఏలూరు . బి.శ్రీలత , అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ , ఎన్ఫోర్స్మెంట్ , ఏలూరు . కె.వి. ఎన్.ప్రభు కుమార్ , మరియు డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్, ఏలూరు జిల్లా , ఏలూరు ఏ.ఆవులయ్య వారి ఆదేశాలు ప్రకారము చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని టి.నర్సాపురం మండలం లో ప్రకాష్ నగర్ ప్రదేశము గలో ఎక్సైజ్ నేరములు కొరకు దాడులు నిర్వహించగా చెపల్లి శ్రీనివాస్ రావు తన కిల్లీ షాపు వద్ద బహిరంగ ప్రదేశము లో అక్రమంగా మద్యం సీసాలు విక్రయించు చున్నాడు అని, సదరు వ్యక్తి ను అదుపులోనికి తీసుకొని అతని వద్ద నుండి 180 యంల్ పరిమాణము కలిగిన (10) మద్యం సీసాలను స్వాధీన పరచుకొని , ఆ వ్యక్తి పై కేసు నమోదు చేయడమైనది! అలాగే చింతలపూడి మండలం , లింగపాలెం మండలం లోని నాలుగు మద్యం దుకాణాలు ను ఆకస్మిక తనిఖీలు జరిపినారు! ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్. ఐ.లు అబ్దుల్ ఖలీల్, జె.జగ్గారావు లు మరియు సిబ్బంది పాల్గొన్నారని సి. ఐ అయిన పి.అశోక్ తెలిపినారు!

## సాగు చేసిన ప్రతి పంటను పంట నమోదు చేసుకోవాలి



**జన సముద్రం న్యూస్ జూలై 3 పుల్లలచెరువు:**
ఖరీఫ్ సీజన్లో వేసిన ప్రతి పంటను పంట నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారి వి గోపికృష్ణ అన్నారు. మండలంలోని కొమరోలు, మల్లా పాలెం గ్రామాల్లో రైతు సేవ కేంద్రం వద్ద పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు ముందుగా ఆయా గ్రామాల్లో ఉన్న రైతులతో కలిసి ప్రత్తి పంటను క్షేత్ర స్థాయిలో పరిశీలించి అనంతరం గ్రామ సభ నిర్వహించారు వ్యవసాయ అధికారి వి గోపికృష్ణ మాట్లాడుతూ పత్తి పంటలో సస్యరక్షణ చర్యల గురించి రైతులకు వివరించారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాలు లిస్టులో పేర్లు లేని రైతులు మీ రైతు సేవ కేంద్రంలో ఉన్న అగ్రికల్చర్ అసిస్టెంట్ నీ కలిసి కొత్తగా అర్జీలు పెట్టుకోవాలన్నారు. ఖరీఫ్ కాలంలో సాగు చేసిన ప్రతి పంటను పంట నమోదు చేసుకోవాలని, కౌలు రైతు, రైతులందరూ మీ గ్రామంలో ఉన్న వీఆర్వోలు దగ్గరికి వెళ్లి సి సి ఆర్ సి కార్డులు తీసుకోవాల్సిందిగా తెలియజేశారు. సిసిఆర్సి కార్డులు తీసుకున్న వారికి మాత్రమే ప్రభుత్వం ద్వారా వచ్చే అన్నదాత సుఖీభవ, క్రాఫ్ ఇన్సూరెన్స్, ఇతర పథకములకు అర్హులుగా గుర్తిస్తుంది. కౌలు తీసుకున్న రైతులందరూ సి సి ఆర్ సి కార్డులను తీసుకొని తీసుకోవాలసి న ది గా తెలియజేశారు ఏఈఓ మంత్రు కోటేశ్వర నాయక్, పి ఎస్ కే సిబ్బంది ప్రశాంత్ నాయక్, కిరణ్, రైతులు పాల్గొన్నారు

## పేద ప్రజలకు సాధికారత కోసం ఆర్థిక సాయం అందించిన ఓం ప్రకాష్.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 3 ద్వారక తిరుమల మండల ప్రతినిధి.**
రాష్ట్రంలో అట్టడుగున ఉన్న పేద ప్రజల సాధికారత కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి ఫోర్ కార్యక్రమంలో పలువురు భాగ్యస్వాములవుతున్నారు ఇందులో భాగంగా ద్వారకాతిరుమల కు చెందిన తెలుగుదేశం పార్టీ యువనేత ఓం ప్రకాష్ చౌదరి ముందుకు వచ్చి 25,000/- రూపాయలు ఆర్థిక సాయం అందించారు ఈ సొమ్మును చెక్కు రూపంలో స్థానిక ఎంపీడీవో ప్రకాష్ అందజేశారు పేదరికం నిర్మూలనలో భాగ్యస్వామి కావడం పలువురికి ఆదర్శనీయమని ఎంపీడీవో కొనియాడారు ఈ కార్యక్రమంలో పాకలపాటి శేషు తదితరులు పాల్గొన్నారు

## చింతపల్లి ఏరియా హాస్పిటల్ ఆకస్మికంగా తనిఖీ చేసిన హాస్పిటల్ అభివృద్ధి కమిటీ



**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది జూన్ 3**
చింత పల్లి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు , జల్లి హలియా రాణి, కవడం ఈశ్వరరావు సూపరిండెంట్ తో చర్చించి ఆస్పత్రిలో అందుతున్న సేవలు గురించి మరియు రోగులకు అందుతున్న సేవలు కోసం అడిగి తెలుసుకున్నారు.... స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులో ఉండటం వలన రోగులు తాకిడి ఎక్కువగా ఉండటం వలన మనకు ఈ బిల్డింగ్ సరిపోవడం లేదు మరియు రోగులకి సేవలందిస్తున్న డాక్టర్స్ కి కనీసం ఓపి చూడడానికి కూడా రూములు లేకపోవడం దారుణమని అలానే స్టాఫ్ కి డాక్టర్స్ కి చింతపల్లి గ్రామంలో సరైన ఇల్లు లేక కోటర్స్ లేక ఇబ్బంది పడుతున్నారు అని , రోగులకు అందుతున్న సేవలు సంతృప్తికరంగా ఉన్నాయని ఇద్దరు పేర్కొన్నారు ఈ విషయాన్ని గౌరవ చైర్మన్ గారు మన పాడేరు ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించడానికి మా వంతు ప్రయత్నం చేస్తామని..... తెలిపారు....ఈ కార్యక్రమంలో మెడికల్ సూపర్నెంట్ ఇంద్ర ప్రియాంక డాక్టర్ లావణ్య మరియు సిబ్బంది పాల్గొన్నారు...

## బ్రెయిన్ స్ట్రోక్ తో బాధపడుతున్న వెంకటేష్ ను పరామర్శించిన మంత్రి మండిపల్లి



**రాయచోటి జన సముద్రం న్యూస్ జూలై 03:-**
రాయచోటి మండలం యండపల్లి గ్రామం, పెద్దకాలవపల్లె లో గల టిడిపి కార్యకర్త వెంకటేష్ ఇటీవల యాక్సిడెంట్ జరిగి బ్రెయిన్ స్ట్రోక్ తో బాధపడుతున్న విషయం తెలుసుకొని అతనికి అన్ని విధాల ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తానని వారి కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చిన లిరాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

## అల్లూరి జిల్లా పాడేరు ఆర్ టి సి డిపో మరమత్తుకు గురైన బస్సు




**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది జూన్ 3**
అల్లూరి జిల్లా పాడేరు చెందిన AP31z 031 నెంబర్ గల ఆర్ టీ సి బస్సు బుధవారం ఉదయం పాడేరు డిపో నుండి మంప వెళ్లుచుండగా మార్గ మధ్యలో జీకే వీధి మండలం చాపరాతిపాలెం వద్ద బస్సు మరమత్తుకు గురై ఆగిపోయింది, దీంతో పాసంజర్స్ వర్షనికి ఇబ్బంది పడుతూ పాడేరు డిపో బస్సు ల పై పాసంజర్లు వీర్చుకుపడ్డారు.ఆ బస్సు రిపేర్ పూర్తి కాక బస్సు డ్రైవర్ కండక్టర్ మరియు మెకానిక్ లు సాయంత్రం అయినా రిపేరు కాక చాలా అవస్థలుపడుతున్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం.




- పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్న 2004-05 బ్యాచ్ విద్యార్థినులు..
- ఉపాధ్యాయులకు సన్మానం.

వెల్దండ,జూలై,03(జనసముద్రం న్యూస్)

పట్టణంలోని శ్రీ లక్ష్మి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో బుధవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.. ఆమనగల్లు పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో 2004-05 పదో తరగతి చదివిన విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా... విద్యార్థులు 20 ఏళ్ల తర్వాత కలుసుకోవడంతో ఎంతో ఆప్యాయంగా పలకరించుకున్నారు.. తమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తమకు చదువు చెప్పిన గురువులను కలుసుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

గురువులచే కేక్ కట్ చేయించారు..

ఉపాధ్యాయులనుపూలమాలశాలలతోసన్మానించారు.

ఆట,పాటలతో ఆనందాలను పంచుకున్నారు..

ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు శోభారాణి, హేమలత,నారాయణ గౌడ్ , లలిత ,శిలా, కరుణ , రాజేశ్వరి, శోభారాణి ,బుచ్చమ్మ, ఎలిజబెత్ , శ్యామలాదేవి, కుమార్ పూర్వపు విద్యార్థులు స్వాతి, పల్లవి తదితరులు పాల్గొన్నారు.

# జూల్కై 9 దేశవ్యాప్త సమ్మెను బలపర్చాలని కార్మికవర్గానికి 11 సంఘాల పిలుపు.

జనసముద్రం న్యూస్,జూలై,3
జగదంబ జంక్షన్,విశాఖపట్నం,




బ్రిటీష్ కాలం నుంచి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను మార్చి కేంద్ర బిజెపి ప్రభుత్వం 4 లేబర్ కోడ్‌లు తెచ్చింది. కార్మికుల ప్రాధిమిక హక్కులైన సంఘం పెట్టడం, సమ్మెలు చేయడంతో సహా అనేక హక్కులు కోల్పోతున్నారు. రోజుకు 8 గంటల బదులు 12 గంటలు చేయాలని లేబర్ కోడ్‌లు చెబుతున్నాయి. కార్మికవర్గం సమ్మె చేస్తే ఒకరోజు సమ్మెకు 8రోజుల జీతం కట్అవుతున్నది. కార్మిక నాయకులను జైల్లో పెట్టవచ్చు. పోరాటాలే చేయకుండా అణిచివేసి యాజమాన్యాలకు అత్యధిక లాభాలు తెచ్చి పెట్టడానికి లేబర్ కోడ్లు వచ్చాయి. లేబర్ కోడ్లు రద్దుచేయాలని 2025 జూల్కై 9న దేశవ్యాప్తంగా సమ్మె జరుగుతున్నది. యావత్ కార్మికవర్గం సమ్మెను జయప్రదం చేయాలని కోరుతున్నాం.

లేబర్ కోడ్ల వల్ల తనిఖీలు ఎత్తివేశారు. గతంలో ఒక కార్మికుడు గాని, యూనియన్ గాని ఫిర్యాదు చేస్తే వెంటనే ఫ్యాక్టరీ అధికారులు తనిఖీలు చేసేవారు. ప్రమాదాలు నివారించేవారు. కానీ నేడు ఇన్స్పెక్షన్స్ పూర్తిగా ఆగిపోయాయి. యాజమాన్యాలు భద్రతా ప్రమాణాలు పాటించకుండా ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రావిడెంట్ ఫండ్, ఇఎస్ఐ, బోనస్, కనీసవేతనాలు అమలు గురించి కూడా తనిఖీలు లేకపోవడంతో ఏ ఒక్క చట్టం అమలు కావడం లేదు. గతంలో ఉన్న ఇన్స్పెక్షన్‌లో ఉన్న పద్ధతిఅమలుచేయాలనిసిఐటియుడిమాండ్‌చేస్తున్నది. బిఎంఎస్ రెండు లేబర్ కోడ్లను వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించారు. ఇందులో వేతనాల కోడ్, సామాజిక భద్రత కోడ్లు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం వేతనాల కోడ్‌లో కనీసవేతనం రోజుకు రూ?178/-లుగా నిర్ణయించింది. దేశంలో ఎక్కడైనా ఇంత తక్కువ వేతనం అమలులో ఉందా?. బిఎంఎస్ లేబర్ కోడ్ల సమర్ధిస్తూ జూల్కై 9 కార్మిక సమ్మెను వ్యతిరేకించడం కార్మికవర్గానికి ద్రోహం చేయడమే. విశాఖ స్టీల్‌ను ప్రైవేటీకరించే కేంద్ర ప్రభుత్వ విధానాలను బిఎంఎస్ సమర్ధించడం సిగ్గుచేటు. విశాఖ స్టీల్‌ను ప్రైవేట్‌కు అప్పగించి కార్మికవర్గాన్ని బాగా తగ్గించి రోబోట్స్ మరియు ఆటో మిషన్ పద్ధతిలో విశాఖ స్టీల్‌ను నడపాలని కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తున్నది. దీనిని బిఎంఎస్ నాయకత్వం సమర్ధించడం విశాఖ స్టీల్‌కు ద్రోహం చేయడమే. బిఎంఎస్ ట్రేడ్ యూనియన్‌గా మాట్లాడే నైతిక హక్కులేదు. కార్మికవర్గం యావత్ జూల్కై9సమ్మెనుజయప్రదంచేయాలనికోరుతున్నాము (సి. హెచ్.నరసింగరావు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,(కె.ఎం.శ్రీనివాస్) అధ్యక్షులు, విశాఖ జిల్లా, (బి.జగన్),కార్యదర్శి, విశాఖ జిల్లా

# 38వ వసంతంలోకి అడుగుపెట్టిన 'స్వాతి పిల్లల వైద్యశాల'

- వార్షికోత్సవం సందర్భంగా 'ఉచిత చిన్న పిల్లల వైద్యశిబిరం' - నీ చేతి చలవేనయ్యా అంటున్న పలువురు తల్లిదండ్రులు
- ఏజన్సీ ప్రజాభిమానం చూరగొంటున్న 'డా. పిన్నింటి రాజశేఖర్'


1988 జూలై 2న ఆసుపత్రి ప్రారంభం నాటి దృశ్యం-01



వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరం దృశ్యం-02

జనసముద్రం న్యూస్, జూలై 03 (భద్రాచలం)

సరిగ్గా 1988 సంవత్సరం జూలై 2వ తేదీన భద్రాచలం పట్టణంలో 'స్వాతి పిల్లల వైద్యశాల'ను 'డా. పిన్నింటి రాజశేఖర్' ప్రారంభించారు. ప్రారంభించిన ముహూర్తమో, లేక ఆయన చేతి చవలేమో గానీ అనాటి నుండి నేటి వరకు కూడా ఆసుపత్రి ద్వారా ఎంతో మంది చిన్నారులకు వైద్య సేవలందించి ఆయా కుటుంబాల్లో ఆనందాల్ని, సంతోషాల్ని నింపారు. ఇంకా నింపుతూనే ఉన్నారు. అలుపెరగని బాటసారిలా తన వైద్య వృత్తిని కొనసాగిస్తూ ఏజన్సీ ప్రజానీకానికి నిరంతరాయంగా వైద్యసేలందిస్తున్నారు. ఈ రోజు మా చిన్నారి బ్రతికి ఉందంటటే అది మీ చేతి చలవేనయ్యా అని ఏజన్సీ ప్రాంతమైనభద్రాచలం, పినపాక నియోజకవర్గాల్లోని పలువురు చిన్నారుల తల్లిదండ్రులు భావిస్తున్నారంటే అతిశయోక్తి కాదు. పిల్లలకు ఏదైనా అనారోగ్యం సోకినప్పుడు తమ చిన్నారితో ఆసుపత్రికి చేరుకున్న తల్లిదండ్రులు డాక్టర్ను కలిశాక గానీ కుదటపడరు. ఒక్కసారి డాక్టర్ చిన్నారిని పరీక్షిస్తే చాలు, సమస్య నుండి బయటపడ్డామని కొందరు చిన్నారుల తల్లిదండ్రులు భావిస్తుంటారు. ఎం పర్లేదు! తగ్గిపోతుందంటూ ఆశాకిరణాన్ని తెంపి చీటీలో పెట్టి రోగి జీవితానికి గొప్ప భరోసా కల్పిస్తారు. చిన్నారులు అనారోగ్యం బారిన పడితే ముందుగా ఏమిటి చిన్నారికి ఆరోగ్యం బాగాలేదా 'స్వాతి పిల్లల ఆసుపత్రి'కి మాత్రమే తీసకెళ్ళండి. అని చెప్పేంతగా ప్రముఖ పిల్లల వైద్యులు 'డా. రాజశేఖర్' పేరు గడించారు. ఎంతో మంది చిన్నారులకు ఆరోగ్యాన్ని ప్రసాదిస్తూ వేలు, లక్షల కుటుంబాలలో ఆనందాన్ని, సంతోషాలను నింపుతున్నారు 'డా. రాజశేఖర్. మరోపక్క రెడ్ క్రాస్ స్వచ్ఛంద సంస్థతో కలిసి ఏజన్సీలోని ఆదివాసీ గిరిజనుల పిల్లలకు పౌష్టికాహార లోపం వలన కలిగే అనర్థాలను వివరిస్తూ అవగాహన కల్పిస్తున్నారు. పలు స్వచ్ఛంద సంస్థలతో కలిసి పౌష్టికాహారం అందేలా కృషి చేస్తున్నారు. ఎంతో భక్తి భావాలు కలిగిన 'డా. రాజశేఖర్',కమలారాజశేఖర్‌దంపతులుదుమ్ముగూడెంలోని ముత్యాలమ్మ ఆలయంతో పాటు భద్రాచలం శివానంద ఆశ్రమంలోని శివాలయం, మెడికల్ కాలనీలోని ముత్యాలమ్మ ఆలయాలను సందర్శిస్తూ తమ భక్తి భావాన్ని చాటుకుంటారు. ఎంత ఎదిగినా ఒదిగిఉంటూ పలువురికి ఆదర్శంగా నిలుస్తుంటారు. ఆయా ఆలయాల నిర్వహణకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తుంటారు. కాగా నేడు 'స్వాతి పిల్లలవైద్యశాల'వార్షికోత్సవంసందర్భంగాభద్రాచలం పట్టణంలోని కూనవరంరోడ్లో గల 'సరస్వతి శిశు మందిర్'లో లయన్స్ క్లబ్ వారితో కలిసి 'ఉచిత చిన్న పిల్లల వైద్యశిబిరాన్ని' ఏర్పాటు చేసి, పలువురు చిన్నారులకు డా. పిన్నింటి రాజశేఖర్' పరీక్షలు నిర్వహించి,అవసరమైనవారికిఉచితంగామందులను అందజేశారు. మున్ముందు కూడా ఏజన్సీ ప్రజలకు 'డా. రాజశేఖర్' వైద్యసేవలందించి

ఈ ప్రాంత ప్రజలజీవితాల్లోవెలుగులుప్రసాదించాలని పలువురుఆకాంక్షిస్తున్నారు.

# ఏజెన్సీ గ్రామాలలోని నిరుపేదలకు సొంతింటి కలను నిజం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం





జనసముద్రంన్యూస్( జులై 3 ) కొత్తగూడ

కొత్తగూడ మండలంలోని ఏజెన్సీ గ్రామాలలోనీ నిరుపేదలను గుర్తించి వారి సొంతింటి కలను నిజం చేసే దిశగా మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రయత్నిస్తున్నారు అందులో భాగంగానే

నేడు కొత్తగూడ మండలంలోని లడా యిగడ్డ గ్రామంలో నిరుపేదలైన ఎన్నం రేణుక మరియు కల్పగిరి రవళి అనువారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయినందున ఆ గ్రామంలో మంత్రి సీతక్క ఆదేశం ప్రకారం మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య సూచనలతో నేడు రామన్నగూడెం తండా గ్రామ పంచాయతీలోని లడాయిగడ్డలో వారి వారిసొంత స్థలాలలో ఆ గ్రామ కమిటీ కాంగ్రెస్ నాయకుల అందరి సమక్షమున లబ్ధిదారులు చూపించిన స్థలంలోనే ఇందిరమ్మ ఇండ్ల ముగ్గులు పోయించి వారిని ఇండ్లు కట్టుకోవాల్సిందిగా తెలియజేసినారు

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారంగా ఒక్కొక్కటిగా ప్రభుత్వం అమలు చేస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వం మంజూరి చేస్తుందని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని గ్రామ కమిటీ నాయకులు అర్వపల్లి వీరన్న తేజావత్ దేశ్య అన్నారు లబ్ధిదారులు ఎన్నం రేణుక దంపతులు మరియు కల్పగిరి రవళి దంపతులు సంతోషం వ్యక్తం చేశారు

ఈ కార్యక్రమంలోఈసం రంగారావు భూక్య రాజు జాటోత్‌బాలుఎన్నం సంపత్ తదితరులు పాల్గొన్నారు

# అప్పుల బాధ తాళలేక రియల్టర్ ఆత్మహత్య



జనసముద్రం న్యూస్, మదనపల్లి, జులై 3:-

అప్పుల బాధతో ఓ రియల్టర్ ఉరేసుకుని ఆత్మహత్య చేసు కున్నాడు. మదనపల్లె అమ్మినేని వీధిలో ఉండే బొజ్జ రాజేంద్ర(53) రియల్టర్ గా పనిచేస్తాడు. అప్పులు అధికమై బాధ తాళలేక కృష్ణా నగర్లోని టన ఆఫీసులో మోల్డింగ్ కమ్మీకి ఉరేసుకుని బుధవారం ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. చని పోయే ముందు తనకు అధికంగా అప్పులు ఉన్నాయని, అప్పు లోళ్లు తనను వేధిస్తున్నారని సెల్ఫీ వీడియో తీసుకోవడం కలకలం రేపుతోంది. రెండవ పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే పేదలకు సొంత ఇంటి కళ సాకారం

## కాంగ్రెస్ నాయకులు బాణావత్ శంకర్ నాయక్



వెల్దండ,జూలై,03(జనసముద్రం న్యూస్)

కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా నే పేదలకు సొంత ఇంటి కల సాకారం అవుతుం దని కాంగ్రెస్ నాయకులు బాణావత్ శంకర్ నాయక్ అన్నా రు.బుధవారం మండల పరిధిలోని కళ్యాణ్ వాగు తండాలో నిరుపేదలకు మంజూ రైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకర్ నాయక్ భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడారు... విడతలవారీగా నిరు పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని అన్నారు.ఇందిరమ్మ ఇల్లను మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంపీ మల్లురవి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి లకు రుణపడి ఉంటామని అన్నారు.

ఈ కార్యక్రమంలో గుండా ల దేవాలయ కమిటీ వైస్ చైర్మన్ అరుణ్ నాయక్ పంచా యతీ కార్యదర్శి నంద కిశోర్ మాజీ సర్పంచ్ కుమార్ మాజీ ఎంపిటిసి కార్డురాం నర్సింగ్ నాయక్ రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



జనసముద్రం న్యూస్) జులై 3 నల్గొండ జిల్లా. కొండమల్లేపల్లి.మండలం.

కొండమల్లేపల్లి సాగర్ రోడ్ జాతీయ రహదారిపై మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు చింతకుంట గ్రామానికి చెందిన ఐత రాజు అజయ్.అంజి ఇద్దరూ మల్లెపల్లిలో విధులు ముగించుకొని స్వగ్రామానికి బైక్ పై తిరిగి వెళుతుండగా పరమాదం జరిగింది అదుపుతప్పి బైక్ డివైడర్ను ఢీకొనడంతో అజయ్ తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు అంజని ఆస్పత్రికి తరలించారు

# భాగ్యనగర అమ్మవార్ల దర్శన యాత్ర







జనసముద్రం న్యూస్, జులై 3 నల్గొండ జిల్లా.దేవరకొండ

దేవరకొండ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో ఆషాడ మాసం పురస్కరించుకొని భాగ్య నగర అమ్మవార్ల దర్శన యాత్ర పేరుతో ప్రత్యేక డీలక్స్ బస్ నడిపిస్తున్నట్లు డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు బుధవారం తెలిపారు. దేవరకొండ నుంచి ప్రతి మంగళ, శుక్ర, శనివారాల్లో ఉదయం నాలుగు గంటలకు బయలుదేరి రావిర్యాల శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ తల్లి దేవాలయం, గోల్కొండ శ్రీ జగదాంబ మహంకాళి దేవాలయం, జూబ్లీహిల్స్ శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం, బల్కంపేట శ్రీ ఎల్లమ్మ తల్లి దేవాలయం, సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవాలయం, కొత్తపేట శ్రీ అష్టలక్ష్మి దేవాలయం ఆరు దేవాలయాలను ఒకే రోజు దర్శించుకునేఅవకాశంకల్పించినట్లు చెప్పారు. ప్రయాణ చార్జీ రూ.800 నిర్ణయించినట్లు తెలిపారు. డిపో పరిధిలోని భక్తుల కోసం ఎంతో పవిత్రమైన ఆషాడ మాసంలో అమ్మవార్ల దర్శనం కోసం ప్రత్యేకంగా బస్సులను ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు

ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు వివరాలకు 9949026631,7382833070 9666599890,నంబర్లను సంప్రదించాలని, కోరారు

# చింతలపూడి మండలం ప్రగడవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం




జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి జులై 3

ఎన్టీఆర్ విగ్రహం,సెంటర్ నుండి డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేస్తూ ప్రజల వద్దకు వెళ్లి సంవత్సర కాలంలోప్రభుత్వంప్రజలకు చేసిన మేలు.. చేయబోతున్న మంచిని వివరించి చెబుతున్న ,గ్రామ కమిటీ అధ్యక్షులు, తాళ్లూరి.చంద్రశేఖర్ రెడ్డి , ఎక్స్ ఎం పి టి సి రాజ రెడ్డి ఈ కార్యక్రమంలో, తెలుగుదేశం పార్టీ కార్యదర్శి చిలుకూరి శ్రీనివాస్ రెడ్డి .తాళం. చెన్నారావు,

క్లస్టర్,ఇంచార్జీ, బుద్దాల.నాగవర్ధన్ రావు, బూత్ ఇంచార్జి, మారేష్,ఎక్స్ ఎంపీటీసీ. కొనకళ్ళ. వీర్రాజు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు..

## చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పట్టణ పార్టీ అధ్యక్షులు తాటి అప్పారావు ఆధ్వర్యంలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించడం జరిగింది



జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి జులై3

కార్యక్రమం లో భాగంగా ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అనంతరం స్థానిక వెలమపేట లో డోర్ టూ డోర్ వెళ్లి తెలుగుదేశం జనసేన బిజెపి ప్రభుత్వం సంవత్సర కాలంలో ప్రజలకు అందించిన సంక్షేమం గురించి ప్రజలకు వివరించి భవిష్యత్తు లో ప్రభుత్వం నుండి రాబోయే పథకాలు గురించి తెలియజేయడం జరిగింది.. అలాగే వారికి స్థానికంగా ఉన్న సమస్యలు తెలుసుకుని గౌరవ ఎమ్మెల్యే రోషన్ కుమార్ ద్వారా వాటిని పరిష్కరిస్తామని హామీ ఇవ్వటం జరిగింది.

ఈ కార్యక్రమం లో సెక్రటరీ బోడ నాగభూషణం మాజీ సర్పంచ్ చిట్లూరి ధర్మరాజు తిరుమిల్లి రామారావు మన్యం సత్య కుమార్,ఐటీడీపి బోడ అనీష్,కంభం రమేష్,నత్తారవి, మద్దాఆనంద్‌కుమార్, చిట్లూరి రాజా, పూడి సుబ్బారావు, వేములపల్లి సూరిబాబు,బూసి రమేష్,జైపాల్,హెచ్చు యోహాను, బూడి రమణ, బాణావత్ ప్రభాకర్,షేక్ సుభాని,సతీష్ కుమార్, చవ్వ శ్రీను, బోడ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ కొట్టి పోలు పైనే కుప్పకూలిన లైన్మెన్



జనసముద్రం న్యూస్, మదనపల్లి, జులై 3:

కరెంట్ షాక్ కొట్టి ఎలక్ట్రీషియన్ పరిస్థితి విషమించిన సంఘటన బుధవారం ఉదయం మదనపల్లిలో చోటుచేసుకుంది. మదనపల్లి నియోజకవర్గం లోని నిమ్మనపల్లి మండలం తబలం గ్రామం, ఉంటవారిపల్లెకు చెందిన రామప్ప కొడుకు వి.వెంకటరమణ(35) మదనపల్లి పట్టణం కదిరి రోడ్డు లోని సుందర్ రాజ్ పెట్రోల్ బంక్ ఆపోజిట్ లో విద్యుత్ పోలిపై లైను మరమ్మత్తు చేస్తుండగా షాక్ కొట్టి తీవ్రంగా గాయపడ్డాడు. బాధితున్ని స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలించారు

## మనుషులనే కాదు నోరులేని జీవులకు కూడా ప్రాణాలు కాపాడుతున్న రక్షకబటులు





**జనసముద్రం న్యూస్ జూలై 3 నల్గొండ జిల్లా**

ప్రమాదవశాత్తు 10 అడుగుల బావిలో పడిన ఆవును సురక్షితంగా రక్షించిన వన్ టౌన్ పోలీసులు వెంటనే స్పందించిన నలగొండ వన్ టౌన్ సీఐ ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు విషయాన్ని తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్ వెంటనే సంఘటన స్థలానికి మున్సిపాలిటీ జెసిబిలు, మరియు కార్మికులను పంపించి ఆవును రక్షించడంలో ప్రత్యేక పాత్రను పోషించారు

దాదాపు రెండు గంటలు శ్రమించి ఆవును వన్ టౌన్ పోలీసులు,అగ్నిమాపక సిబ్బంది సురక్షితంగా ప్రాణాలతో కాపాడారు ఆవు సురక్షితంగా బయటపడటంతో స్థానికులు ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు రెండు గంటల పాటు శ్రమించి ఆవును కాపాడిన పోలీస్ సిబ్బంది మరియు అగ్నిమాపక సిబ్బందికి మరియు మున్సిపల్ కమిషనర్ కి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు

## మానవ సేవయే మాధవ సేవ





**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ జూలై 3**

మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతన్న అడుగు జాడలలో నడుస్తు మరియు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ఆదేశాల మేరకు వినాయక నగర్ డివిజన్ లో నివాసం ఉంటున్న ఒక నిరుపేద వ్యక్తి మోహన్ కు కాళ్ళు విరిగి అవస్థపడుతున్నాడని ఇక ఏపని చేసుకోలేడని కొంత మంది మా కార్యకర్తల ద్వారా తెలుసుకొని వారి కుటుంబానికి 15వేల రూపాయలతో కనీసం రెండు నెలలకు సరిపోయే నిత్యావసర సరుకులు కోనివ్వటం జరిగింది.

ప్రతి నిరుపేద కుటుంబాలకు మైనంపల్లి హనుమంతన్న ఆశీర్వాదాలు ఎల్లప్పుడు ఉంటాయని కోరుకుంటున్నాను. అందరూ బాగుండాలి అందులో నేను ఉండాలి అంటూ రానున్న రోజుల్లో ప్రజా సమస్యలపై ప్రత్యేక్షంగా పోరాడే అవకాశాన్ని ప్రజలు కల్పిస్తారని ఆశిస్తూ

ఈ కార్యక్రమాన్ని విజయవంతం కావడానికి PNR గ్రూప్ సభ్యుల సహకారం ఉండడం చాలా సంతోషంగా ఉంది అన్నారు.

ఈ కార్యక్రమంలో పిఎన్ఆర్ గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సిటిఎం రైల్వే స్టేషన్ లో రైలు ప్రయాణీకుడు పై గుర్తుతెలియని వ్యక్తుల దాడి

## బాధితుడి పరిస్థితి ఆందోళనకరం



**జనసముద్రంన్యూస్, మదనపల్లి, జులై 3:**

అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె మండలం, సిటిఎం రైల్వే స్టేషన్లో రైలు ప్రయాణికుడి పై మంగళవారం సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. కదిరి రైల్వే ఎస్సై రహీం, మదనపల్లి జిల్లా ఆస్పత్రి అవుట్ పోస్టు పోలీసుల కథనం మేరకు.. అనంతపురం జిల్లా, కళ్యాణ దుర్గానికి చెందిన నరసింహ 53, రైలులో తిరుపతి నుండి అనంతపురంకు ప్రయాణం చేస్తుండగా, మార్గమధ్యంలోని మదనపల్లి మండలం, సిటిఎం రైల్వే స్టేషన్ వద్దకు రైలు రాగానే గుర్తు తెలియని వ్యక్తులు రైలు ప్రయాణికుడు నరసింహ పై మూకుమ్మడిగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. అంతటితో ఆగకుండా రెండవ ప్లాట్ ఫారం రైలు పట్టాలపై పడేసి వెళ్లారు. రైల్వే సిబ్బంది రక్తపు మడుగులో పడివున్న నరసింహ ను గుర్తించి 108 లో చికిత్సల నిమిత్తం హుటా హుటిన మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి వైద్య చికిత్స లు అందించారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉండగా ఘటనపై కేసు దర్యాప్తులో ఉంది

## గ్రామ పంచాయతీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

## ఇందిరమ్మ ఇండ్లను ప్రజల అనుగుణంగా నిర్మించాలని అధికారులకు తెలిపిన కలెక్టర్

**చొప్పదండి(జనసముద్రం న్యూస్)జులై 3::**



తేదీ:02.07.2025 రోజున చొప్పదండి మండలంలోని గుమ్లాపూర్ గ్రామ పంచాయతీని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి . గ్రామంలో ముఖ్యంగా ప్రస్తుతం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లను, జరుగుతున్న పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు, మరియు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అందులోని వసతులను తనిఖీ చేశారు. ఇట్టి సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా, ప్రజల అనుగుణంగా నిర్మించాలని అధికారులను కోరారు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడి పరిసరాలను మరియు పరిశుభ్రతను పర్యవేక్షించి కొన్ని సూచనలు చేశారు. ఇటి కార్యక్రమంలో వేణుగోపాలరావు, ఎంపీడీవో, రాజగోపాల్ ఎంపీఓ, సుప్రియ, హౌసింగ్ ఏఈ, నాయబ్ తహసిల్దార్, డాక్టర్ వెంకటరమణ డిఎం అండ్ హెచ్ ఓ, డాక్టర్ సజిదా, శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చొప్పదండి మున్సిపల్ ఆధ్వర్యంలో వన మహోత్సవం

**చొప్పదండి(జనసముద్రం న్యూస్)జులై 3::**



చొప్పదండి పట్టణంలోని గుమ్లాపూర్ ఎక్స్ రోడ్ వద్ద బుధవారం మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు ఆధ్వర్యంలో"వనమహోత్సవం"కార్యక్రమంనిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ డి. ప్రశాంత్ కుమార్, మున్సిపల్ అధికారులు శివాని, అంజయ్య, సాగర్, సాయి, అనిత, తదితర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## బంగారు పతకాన్ని సాధించిన ప్రణతిలాలిత్యను అభినందించిన - వైయస్సార్



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూలై.03) జనసముద్రం న్యూస్**

ఘట్కేసర్ మున్సిపల్ ఎదులాబాద్ కు చెందిన ఎర్రోళ్ల ప్రణతిలాలిత్య అథ్లెటిక్స్ పోటీలో బంగారు పతకం సాధించింది.ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రంలోని ప్రయాగ్రాజ్లో ఈనెల 22 నుంచి 24 వరకు జరుగుతున్న 23వ జాతీయ జూనియర్ (అండర్-20) ఫెడరేషన్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ -2025లో ప్రణతిలాలిత్య పాల్గొన్నారు.మహిళల 100 మీటర్ హరస్ జూనియర్ విభాగంలో ఆమె 14.42 సెకన్లలో గమ్యాన్ని చేరుకొని ప్రథమ స్థానంలో నిలిచింది.ఈ సందర్భంగా చాంపియన్ షిప్ అధికారులు ప్రణతిలాలిత్యను అభినందించి బంగారు పతకాన్ని అందజేసిన సందర్భంగా మాజీ ఎంపీపి,మేడ్చల్ కాంటెస్టడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి ఆ అమ్మాయిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అవుషాపూర్ మాజీ సర్పంచ్ కావేరి మచ్చేందర్ రెడ్డి,మల్లేష్,మురళి మరియు వేంకటెశ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన చాళుక్య గ్రాండ్ రెస్టారెంట్ రాఘవేంద్ర హొటల్ ప్రారంభోత్సవం









**యాదాద్రి భువనగిరి జిల్లా**
**జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధిజులై 03**

బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక జగదేవ్ పూర్ చౌరస్తా వద్ద చాళుక్య గ్రాండ్ రెస్టారెంట్ రాఘవేంద్ర హొటల్ ను యజమాన్యం తల్లూరు సుభాష్ శెట్టి,శ్రీనివాస్ శెట్టి,అశోక్ శెట్టి బ్రదర్స్ ఆధ్వర్యంలో నూతన చాళుక్య గ్రాండ్ రెస్టారెంట్ రాఘవేంద్ర హొటల్ ను నిర్మించారు. బుధవారం రోజు కాంగ్రెస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు అండేం సంజీవరెడ్డి , గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తీ ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన చాళుక్య గ్రాండ్ రెస్టారెంట్ రాఘవేంద్ర హొటల్ ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..

. భువనగిరి పట్టణ కేంద్రంలో ప్రజలకు, ప్రయాణికులకు అందుబాటులో ఈ కొత్త ఏర్పాటు చేసిన చాళుక్య గ్రాండ్ రెస్టారెంట్ హొటల్ రాఘవేంద్ర ప్యూర్ వెజ్ హొటల్ ని ప్రారంభించడం మాకు చాలా సంతోషంగా ఉందని అనంతరం హొటల్ యజమానులు మేనేజింగ్ డైరెక్టర్ తల్లూరు శ్రీనివాస్ శెట్టి,అశోక్ శెట్టి సుభాష్ శెట్టి,అశోక్ శెట్టి సంపత్ రెడ్డి రాఘవేంద్ర రెడ్డి కి ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్ భువనగిరి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మాయ దశరథ, ,చందా మహేందర్ గుప్తా, ఏ ఐ టి యు సి నాయకులు ఇమ్రాన్,వివేర హొటల్ యజమాని మద్ది వెంకట్ రెడ్డి, నవత రాము బెండ బాలరాజ్ చల్ల గురుగుల రఘుబాబు , పిట్టల బాలారాజు ఎల్లముల సంజీవరెడ్డి ఎలిమినేట్ కృష్ణారెడ్డి నానం కృష్ణ,బాలేశ్వర్ ,నీలంరమేష్,జనగం ఉపేంద్ర చారిV స్థానిక వివిధ పార్టీల నాయకులు,ప పట్టణ వ్యాపార వేత్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ జిల్లాలో హుస్నాబాద్ ప్రాంతాన్ని కలుపుతారా...! లేదా...?

**- మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ నిలబెట్టుకుంటారా...!?**
**- సూటిగా ప్రశ్నిస్తున్న బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు ఖమ్మం వెంకటేశం**

**జనసముద్రం న్యూస్ కోహెడ జూలై 3:**



హుస్నాబాద్నియోజకవర్గంలోనికోహెడ హుస్నాబాద్ అక్కన్నపేట మండలాలను తిరిగి కరీంనగర్ జిల్లాలో విలీనం చేస్తారా లేదా అంటూ బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు ఖమ్మం వెంకటేశం ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల సమయంలో శాసనసభ్యులుగా పోటీలో ఉన్న పొన్నం ప్రభాకర్ ఈ మేరకు హామీ ఇచ్చి ఎన్నికల్లో గెలుపొంది ప్రస్తుతం రాష్ట్ర మంత్రిగా ఈ హామీని ఇంకా ఎప్పుడు నిలబెట్టుకుంటారని స్పష్టంగా చెప్పాలంటే ఖమ్మం డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షులు జాలిగాం రమేష్ తో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు.

కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆయా జిల్లాలలోని మండలాలు గ్రామాల భౌగోళిక సరిహద్దులు పంపించాలని దాని ఆధారంగానే జన గణన - కుల గణన - అసెంబ్లీ - పార్లమెంట్ పునర్విభజన జరుగుతుందని కోరుతూ పంపిన ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం భౌగోళిక సరిహద్దులు పంపించే లోపుగానే కరీంనగర్ జిల్లాలోకోహెడ,హుస్నాబాద్,అక్కన్నపేటమండలాల ను విలీనం చేయాలని ఆయన కోరారు.

కేంద్ర ప్రభుత్వం జనగణన - కులగణన తో పాటుగా అసెంబ్లీ - పార్లమెంట్ నియోజకవర్గల పునర్విభజన చేపట్టేందుకు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు ఆయా జిల్లాలోని మండలాల గ్రామాల భౌగోళిక సరిహద్దులను పంపించాలని కోరిన నేపథ్యంలో కేంద్రానికి భౌగోళిక సరిహద్దులు పంపించకముందే తెలియన ప్రక్రియ జరగకపోతే హుస్నాబాద్ ప్రాంతం శాశ్వితంగా కరీంనగర్ కు దూరం అయ్యే ప్రమాదం ఉందని ఆవేదన చెందారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే హుస్నాబాద్ ప్రాంతాన్ని తిరిగి కరీంనగర్ జిల్లాలో కలిపే బాధ్యత తనదే నని హామీ ఇచ్చిన కరీంనగర్ బిడ్డ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కరీంనగర్ కు ఈ ప్రాంతాన్ని దూరం చేస్తారా లేక కలుపుతారా తేల్చాలని బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ ఖమ్మం వేంకటేశం డిమాండ్ చేశారు.

రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తలచుకొంటే రాత్రికి రాత్రే హుస్నాబాద్ ప్రాంతాన్ని తిరిగి కరీంనగర్ జిల్లాలో కలిపేందుకు జిఓ తీసుకరావడం పెద్ద కష్టమైన పని కాదని అన్నారు. జిల్లాల పునర్విభజన సమయంలో అఖిలపక్షం పార్టీల ఆధ్వర్యంలో పెద్దఎత్తున నెలల పాటు సాగిన ఉద్యమంలో భాగస్వామ్యం అయిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తాను అధికారంలోకి వచ్చాక ఎందుకు మర్చిపోతున్నారో అర్థం కావడం లేదని అన్నారు. ఇప్పటికే హుస్నాబాద్ ప్రాంత వాసులు ఉమ్మడి జిల్లాగా జరిగే పనులకు కొన్నింటికి సంగారెడ్డి మరికొన్నింటికి కరీంనగర్ పోవాల్సిన దుస్థితి ఏర్పడిందనిసిద్దిపేటజిల్లాకుఏప్రభుత్వకార్యాలయానికి పోయిన ఈ ప్రాంత వాసులను ద్వితీయశ్రేణి పౌరులుగా చూస్తున్నారని ఆవేదన చెందారు.

రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ త్వరగా నిర్ణయం తీసుకోకపోతే వారం రోజుల్లో బిజెపి మండలశాఖ నేతృత్వంలో మరోసారి ఉద్యమానికి కార్యాచరణ చేపట్టుతామని హెచ్చరించారు. కరీంనగర్ జిల్లా కోరుకునే అఖిలపక్ష పార్టీల, ప్రజాసంఘాల మద్దతు కూడగట్టుకొని ముందుకు సాగి ఈ ప్రభుత్వం నిర్ణయంబహిర్గతంచేసేంతవరకుఒత్తిడిపెంచుతామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం వేంకటేశం, జాలిగం రమేష్ తో పాటుగా పిల్లి నర్సయ్య గౌడ్, మ్యాకాల చంద్రశేఖర్ రెడ్డి, గుగ్గిళ్ల శ్రీనివాస్, బండ జగన్ యాదవ్, బొమ్మగాని శివకుమార్ గౌడ్, రామంచ రాంచంద్రరెడ్డి, పెర్యాల సాగర్ రావు, ఎడమల రాజు రెడ్డి, చిగురు సంజీవరెడ్డి, జాలిగం అనిల్, ఉల్లేంగుల సాయికిశోర్,ఎడ్లవెంకటేష్,టి.రవి, తదితరులున్నారు.

## జూలై 4న హైదరాబాద్ ఎల్బి స్టేడియంలో జరగనున్న జై బాబు.. జై భీమ్.. జై సంవిధాన్ సదస్సును జయప్రదం చేయండి. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పొ దెం. వీరయ్య పిలుపు.

**జనసముద్రంన్యూస్,జూలై 3 భద్రాచలం**

ఈనెలనాలుగవతేదీనహైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వ హిస్తున్న జై బాబు.. జై భీమ్.. జై సంవిధాన్ సదస్సునుభద్రాద్రికొత్తగూడెంజిల్లా5 నియోజకవర్గాల నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలుభారీసంఖ్యలో హాజరుకావాలి అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పొదెం వీరయ్య పిలుపునిచ్చారు

ఈసందర్భంగా పొదెం వీరయ్య గారు మాట్లాడుతూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా, ఏఐసీసీ అధ్యక్షులు శ్రీ మల్లికార్జున ఖర్గే గారు తెలంగాణకు వస్తున్నారు. పీసీసీ కార్యవర్గం, నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేసే ఈ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుండి నాయకులు, కార్యకర్తలుపెద్దఎత్తునతరలిరావాలనివీరయ్యకోరారు.

ఈ సందర్భంగా మహబూబాబాద్ పార్లమెంటుకు సంబంధించిన సమీక్షా సమావేశం జిల్లా కేంద్రం మానుకోటలోజరిగింది.

ఈసమావేశంలోశాసనసభ్యులు, పీసీసీ కార్యవర్గ సభ్యులు, వివిధ నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యల్ బి స్టేడియయ0 హైదరాబాద్ లో నిర్వహించదలచిన సమావేశానికి ప్రతి ఒక్కరూ తగిన విధంగా సన్నద్ధం కావాలని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ప్రణాళికా సమావేశాలలోఆయన పిలుపునిచ్చారు.



## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు, అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.

**జనసముద్రం న్యూస్ జూలై 3 భద్రాచలం:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా నదులు, వాగులు, చెరువులు పొంగిపొర్లే అవకాశం ఉంది. రోడ్లపైకి నీరు చేరే పరిస్థితులు ఏర్పడవచ్చు. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, బయటకు రావాల్సి వస్తే అప్రమత్తంగా ఉండాలని, అదేవిధంగా అధికారులు మరియు సిబ్బంది కూడా అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు.

సెల్ఫీలు తీసుకోవడానికి పొంగిపొర్లుతున్న వాగులు, చెరువులు, నదుల వద్దకు వెళ్లి ప్రమాదాలకు లోనుకావద్దని ఆయన సూచించారు.




విపత్కర పరిస్థితులు తలెత్తినప్పుడు ప్రజలు తక్షణమే జిల్లా కలెక్టరేట్లో లేదా ఆర్డీవో కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన హెల్ప్లైన్ నంబర్లకు, లేదా తమ మండల తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలకు కాల్ చేసి సమాచారం అందించి సహాయం పొందవచ్చని కలెక్టర్ తెలిపారు.

జిల్లా అధికారులు, డివిజన్ స్థాయి అధికారులు మరియు అన్ని మండల అధికారులు అప్రమత్తంగా ఉండి, వర్షాల కారణంగా ఏర్పడే పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.

ఎలాంటిఅత్యవసర పరిస్థితులు ఏర్పడిన సందర్భంలో సంబంధిత రెవెన్యూ, పోలీసు, రోడ్లు, మున్సిపల్ మరియుపంచాయతీశాఖలతో సమన్వయం చేసుకుని తక్షణమే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

ప్రస్తుతంపడుతున్నవర్షాల సందర్భంలో అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండటాన్ని అలవాటుగా చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

ఈ సమయంలో వర్షాలకు తీసుకునే ముందు జాగ్రత్తలు, అప్రమత్తత చర్యలు రాబోయే గోదావరి వరదల సమయంలో కూడా ఉపయోగపడతాయని, ఎప్పుడైనావచ్చేవరదలకు సకాలంలో స్పందించడానికి అధికారులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండే విధంగా ప్రణాళికాబద్ధంగాపనిచేయాలనికలెక్టర్ పేర్కొన్నారు. ప్రమాదాలను నివారించడానికి అధికారులు చేపట్టే చర్యలకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# చట్టాలపై అవగాహన కల్పించిన పోలీస్ అధికారులు

**జనసముద్రం న్యూస్ కోహెడ జూలై 3:**
సిద్దిపేట జిల్లా కోహెడ మండలం లోని నాగ సముద్రాల తెలంగాణ మోడల్ పాఠశాల, కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల పై పోలీసు అధికారులు అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు , సీసీ కెమెరాలు, ఈవిటీజింగ్ సైబర్ నేరాల గురించి, నూతన చట్టాల గురించి హుస్నాబాద్ ఏసిపి ఎస్. సదానందం, కోహెడ ఎస్ఐఅభిలాష్,షీటీమ్‌బృందంఅవగాహన కల్పించారు. అత్యవసర సమయంలో డయల్ 100 కు కాల్ చేయాలని కోరారు.
విద్యార్థి దశ చాలా కీలకం ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకున్న వారు ఉన్నతంగా ఎదుగుతారని తెలిపారు.
ప్రేమ, పెళ్లి అంటూ ఆకర్షణకు లోనై జీవితాలను నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు.
చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యకూడదని సూచించారు.
ఏకాగ్రతతో విద్యను అభ్యసించాలని విద్యార్థులను కోరారు.తల్లిదండ్రులను విద్యను నేర్పిన గురువులను జీవితంలో ఎప్పుడూ మర్చిపోవద్దని తెలిపారు.సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని,అపరిచిత వ్యక్తుల వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని కోరారు.గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దని సూచించారు.తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని ఇష్టపడి చదువుకోవాలని వివరించారు.
నూతన చట్టాలు మహిళల రక్షణకు పెద్దపీట వేయడం



జరిగిందని వారు వివరించారు.
హుస్నాబాద్ ఎస్. సదానందం మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.
మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ మేడమ్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా ఈరోజు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.
షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, సైబర్ నేరాల గురించి, ఫోక్సో చట్టాలు మరియు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి. గతంలో జరిగిన నేరాల గురించి నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి. భరోసా సెంటర్లో ఫోక్సో కేసులలో 18 సంవత్సరాలు లోపు ఉన్న బాలికలకు అందిస్తున్న సేవల గురించి. మహిళలు గృహహింసకు వరకట్నం గురించి శారీరకంగా మానసికంగా హింసించే తదితర అంశాల గురించి స్నేహిత మహిళా సెంటర్లో నిర్వహించే కౌన్సిలింగ్ గురించి వివరించారు. విద్యార్థులు యొక్క గోల్ గురించి. అపరిచిత వ్యక్తులతో ఎలా ప్రవర్తించాలని అంశాల గురించి. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, చట్టాల గురించి విద్యార్థినిలకు వివరించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని
సూచించారు. విద్యార్థి దశ చాలా కీలకమని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించి క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలని సూచించారు. జులై 1 నుండి అమలైన నూతన చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన
ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట షీ టీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారిపేర్లుగోప్యంగా ఉంచడంజరుగుతుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నరసింహులు, వైస్ ప్రిన్సిపల్అన్నపూర్ణ,మరియుఅధ్యాపకులు, హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య , హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుళ్లు స్వప్న, ప్రశాంతి, కానిస్టేబుళ్లు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ కాలనీ మొదటి వార్డులో నూతన రోడ్లను ఏర్పాటు చేయాలి
## -షేక్ రియాజ్ అర్బన్ కాలనీ డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షులు

**యాదాద్రి భువనగిరి జిల్లా (జూలై.03)జనసముద్రం న్యూస్:**
భువనగిరి పట్టణంలోని అర్బన్ కాలనీ మొదటి వార్డులోరోడ్లపరిస్థితిమరి దారుణంగా ఉంది.వెంటనే నూతన రోడ్లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ కి అర్బన్ కాలనీ డెవలప్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అర్బన్ కాలనీ డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షుడు షేక్ రియాజ్ మాట్లాడుతూ అర్బన్ కాలనీ మొదటి వార్డులో కొన్ని వీధుల్లో కనీసం రోడ్ల సదుపాయాలు లేవు.మరియు గతంలో వేసిన రోడ్లు తీవ్రంగా డ్యామేజ్ అయి ఉన్నాయి.నివాసం ఉంటున్న వీధుల్లో కనీసం రోడ్లు



లేక వారి నివాసాలను ఖాళీ చేసి వెళ్లిపోతున్న పరిస్థితి ఉంది.అర్బన్ కాలనీ మొదటి వార్డు ముఖ్యమైన రోడ్డు డ్యామేజ్ ఉంది.కావున ఆ రోడ్డుని దృష్టిలో పెట్టుకొని నూతన రోడ్లు ఏర్పాటు చేస్తామని మున్సిపల్ అధికారులు వచ్చి కొలతలు తీసుకోవడం జరిగింది.ఇప్పటివరకు ఆ రోడ్డు పనులు మొదలు పెట్టలేదు.ఇట్టి విషయాన్ని గమనించి మున్సిపల్ కమిషనర్ వెంటనే అర్బన్ కాలనీ మొదటి వార్డు మెయిన్ రోడ్డు పనులు ప్రారంభించి మెయిన్ రోడ్డుని డాంబర్ రోడ్డు వేయాలని విజ్ఞప్తి చేస్తూ మరియు కనీసం రోడ్లు లేని వీధుల్లో నూతన రోడ్లను ఏర్పాటు చేసి అర్బన్ కాలనీ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా,అతి త్వరగా ఈ రోడ్ల సమస్యను తీర్చాలని చెప్పడం జరిగింది.
ఈ కార్యక్రమంలో కె.సందీప్,తాళ్లపల్లి హరీష్ కుమార్,ఎండి.సాజిద్,ఎండి.నేహాల్ తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయ రంగం పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరిని విడనాడాలి:ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు
## కామ్రేడ్ మామిడాల బిక్షపతి కామ్రేడ్ మండల వెంకన్న లు డిమాండ్

**మహబూబబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ జులై 3**
మహబూబబాద్ జిల్లా వ్యవసారంగం పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని విడనాడాలని అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కామ్రేడ్ మామిడాల బిక్షపతి కామ్రేడ్ మండల వెంకన్న లు డిమాండ్ చేశారు అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరై సమావేశ ఉద్దేశించి వారు మాట్లాడుతూ వ్యవసాయ రంగం పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరిని అవలం బిస్తున్నాయని కేంద్ర ప్రభుత్వాం రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలలో నేటికీ ఏ ఒక్కటి పరిష్కరించ లేదని ముఖ్యంగా డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ కమిషన్ సిఫారసులో పేర్కొన్న విధంగా కనీస మద్దతు ధర C 2o50 ప్రకారం చట్టాన్ని తీసుకువస్తామని ఇచ్చిన హామీని బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం బుట్ట దాఖలు చేసిందని రైతాంగాన్ని మరోసారి మోసం చేయడానికి భారత వ్యవసాయ నూతన మార్కెట్ చట్టాన్ని తీసుకువచ్చింద ని దీనివల్ల భారత రైతాంగాని నిలువు దోపిడీ చేసి అంబానీ ఆదాని లకు కార్పొరేట్లకు ఊడిగం చేసే విధంగా ఉందని వారు ఎద్దేవా చేశారు.
తెలంగాణలోని కాంగ్రెస్ రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ఇత్తనాల్ కంపెనీల పేరుతో రియల్ ఎస్టేట్‌వ్యాపారంచేసుకోవడానికిదొరలకుపెడబడుదా రు లకు వంత పాడుతున్నరని జీవో నెంబర్ 49 తీసుకువచ్చి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏజెన్సీలోని ఆసిఫాబాద్ ములుగు భద్రాది కొత్తగూడెం జిల్లాలలో 339 గ్రామాలను టైగర్ జోన్ పేరుతో ఖాళీ చేయించి గ్రామాల పరిధిలో ఖనిజ సంపదను కార్పొరేట్‌శక్తులకుదోచిపెట్టెందుకుప్రయత్నిస్తున్నాయ ని వారు ఆవేదన వ్యక్తం చేశారు.
పంజాబ్ రాష్ట్రంలో రాణి కుటుంబానికి చెందిన 950 ఎకరాల భూమిని కోసం పేద రైతులు చేస్తున్న భూ పోరాటానిక మద్దతుగా సంఘీభావం తెలియజేసి చేయాలని రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అఖిల భారత రైతు సంఘం ముందు ఉంటుందని వారు అన్నారు




సమావేశానికి జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ బండారి ఐలయ్య అధ్యక్ష వహించగా రాష్ట్ర సహాయ కార్యదర్శి గౌని ఐలయ్య రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జు దేవేందర్ జిల్లా ఉపాధ్యక్షులు సహాయ కార్యదర్శి ఉడుగుల లింగన్న బూరుగ వెంకటయ్య బట్టు నాగేశ్వరావు మైలా యాకయ్య గజ్జి లింగన్న భాను నరసింహ జిల్లా నాయకులు రామగిరి భిక్షం చిర్రా యాకయ్య బట్టు వెంకన్న దేబంగి భిక్షం పాపారావు తదితరులు పాల్గొన్నారు

# ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకముగా వ్యవహారించాలి

**- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్.**
**- కమిషనర్ కు పుష్పగుచ్ఛాలను అందజేసి స్వాగతం పలికిన ఎస్సై ఏ ప్రవీణ్ కుమార్..**

**జనసముద్రం న్యూస్ జులై 3,ఎల్కతుర్తి మండలం**
పోలీస్‌స్టేషన్‌కువచ్చేఫిర్యాదుదారులపట్ల అధికారులు, సిబ్బంది మార్యాదపూర్వాకంగా వ్యవహారించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎల్కతుర్తి పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్ కు స్టేషన్ ఎస్.ఐ ప్రవీణ్ కుమార్ పుష్పాగుచ్చాలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం చేశారు. పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడ్ తో పాటు కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ పరిసరాలను, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టేషన్ సంబంధించిన



పలు రికార్డులను తనిఖీ చేశారు.
ఈ సందర్భంగా పెండింగ్ కేసులు,కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు.
అనంతరం సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చివరగా పోలీస్ కమిషనర్ స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు.
పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని



కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగినిజాయితీ,నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉంది" అని సీపీ పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, ఎల్కతుర్తి సిఐ పులి రమేష్ వున్నారు.

## అక్రమ ఇసుక డంపులను సీజ్ చేసిన ఎమ్మార్వో నాగరాజు.
## ఇందిరమ్మ ఇంటి కూపన్ ద్వారా చిన్న గూడూరు నుండి ఇసుక తోలుకోవచ్చని ఎమ్మార్వో సూచించారు.

**జనసముద్రం న్యూస్,జులై 3**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కోయగూడెం గ్రామపంచాయతీలో ఇసుక అక్రమ వ్యాపారులుపలుచోట్లలో కొన్ని వందల ఇసుక ట్రిప్పులను నిలువ చేయగా 1- 7- 2025న సమాచారం తెలిసిన బయ్యారం ఎమ్మార్వో నాగరాజు సంఘటన స్థలానికి ఆర్ ఐ సందీప్ ను రెవెన్యూ సిబ్బందిని పంపించి సుమారుగా 105 క్యూబిక్ మీటర్ల ఇసుకను సీజ్ చేయడం జరిగింది. మండలంలో అక్రమంగా ఇసుక నిల్వచేసినలేక తరలించిన ట్రాక్టర్లు సీజ్ చేయబడతాయి. మండలంలోని ఇసుక రవాణా చేసేవారు ఇందిరమ్మ లబ్ధిదారులకు చిన్న గూడూరు నుండి తోలుకోవచ్చని సూచించారు. ఇసుక కూపన్లు లేకుండా ఇసుక ట్రాక్టర్లలో తరలిస్తే సీజ్ చేయబడతాయి.



# నూతన జిల్లా కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఏనుగు సుదర్శన్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూలై.03)జనసముద్రం న్యూస్**
మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా నూతన కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరిని మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన బోడుప్పల్ లో పట్టా భూములను వక్ఫ్ బోర్డు భూములుగా పేర్కొంటూ నిషేధిత జాబితాలో చేర్చి వందలాది ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న అంశాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.

# శస్త్రలో మొక్కలు నాటిన విద్యార్థులు.





**జనసముద్రం న్యూస్,జూలై3,హుజురాబాద్**
పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని శస్త్ర పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ వేణుమాధవ్ అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని శస్త్ర పబ్లిక్ స్కూల్లో ఇందిర వన ప్రభ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు మొక్కలు నాటారు.
ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ స్వచ్ఛ మైన, ఆహ్లాదరకమైన వాతావరణం కోసం నాటిన ప్రతి మొక్కను కాపాడు కోవాల్సిన బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు.
భూమండలంపైకాలుష్యాన్నితగ్గించేందుకు,ప్రాణవాయు వు శాతాన్ని పెంచేందుకు, వర్షాలు పడేందుకు, విపత్తుల సమయంలోచెట్లుఎంతగానో ఉపయోగపడ తాయన్నారు.
మొక్కలు నాటుదాం- పర్యావరణాన్ని కాపాడుకుదాం అనిపిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ముంజాల సంగీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ మానవ హక్కుల కమిషన్ అండ్ క్రైమ్ కంట్రోల్ బ్యూరో రంగ రెడ్డి జిల్లా అధ్యక్షుడి
## లక్కాకుల అనిల్ కుమార్ ఆదర్యంలో స్కూల్ బ్యాగ్స్, స్లెట్స్, వాటర్ బాటిల్స్ అందజేత.

**(జనసముద్రం న్యూస్ ప్రతినిధి )**
షాద్ నగర్ పట్టణం లో ఉన్న వెంకటేశ్వర కాలనీ లో గల ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రైమరీ విద్యార్థులకు ఉచిత స్కూల్ బ్యాగ్స్, స్లేట్స్, వాటర్ బాటిల్స్ ఎన్ హెచ్ ఆర్ సి సి బి. బృందం ఏర్పాటు చేయడం. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన షాద్ నగర్ టౌన్ శ్రీ సి. ఐ . పి. విజయ్ కుమార్ , తెలంగాణ ఎన్ హెచ్ ఆర్ సి సి బి. ప్రెసిడెంట్ శ్రీ సురేష్ సింగ్ రాజ్ పురోహిత్, మరియు తెలంగాణ రాష్ట్ర లీగల్ అడ్వైజర్ చందాన జైన్, మరియు మహిళా లీగల్ అడివైజర్ దుర్గా దేవి లోథ్, అలాగే ఫరూక్ నగర్ మండల్ ఎం ఈ ఓ.మనోహర్ , హెడ్ మాస్టర్ శశికళ. సందర్భం రంగ రెడ్డి జిల్లా అధ్యక్షుడు లక్కాకుల అనిల్ కుమార్ మాట్లాడుతూ తన లాగా అందరూ మంచి పనులు చేయాలని మన నగరం లో అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు చేయాలనీ అన్నారు.




కార్యక్రమంలో గడ్డమీది శ్రీహరి జనరల్ సెక్రటరీ, అదెట్ల శివ సాయి తరుణ్ వైస్ ప్రెసిడెంట్ , జి. శ్రీధర్, చిర సందీప్, లింగాల విజయ్ కుమార్, కొవ్వూరి శివ, రావిర్యాల శ్రీధర్ చారి, ఆరె సందీప్, నవీన్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అప్పులను కోల్పోయిన కుటుంబాలకు మురళీకృష్ణ యాదవ్ ఆత్మీయ పలకరింపు



**( జనసముద్రం న్యూస్ ప్రతినిధి)**
జిల్లేడు చౌదరిగూడ మండలం ఇంద్రానగర్, ఎల్కగూడ, గాలిగూడ, వీరన్నపేట, పీర్జాపూర్ గ్రామాల్లో ఇటీవల తమ అప్తులను కోల్పోయిన కుటుంబాలని స్థానిక బీఆర్ఎస్‌శ్రేణులతోకలిసియువనాయకులు వై. మురళీకృష్ణ యాదవ్ పరమర్శించారు, కుటుంబాలలో ధైర్యాన్ని నింపి, అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసానిచ్చారు. వారి వెంట బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఉన్నారు.

# కేసీఆర్ ఆనవాళ్లు ఎవరు తుడిచి వేయలేరంటున్న బంజారా రైతు

**- తెలంగాణ ప్రజల గుండెల్లో ఉంటాడు కెసిఆర్.**
**- కేసీఆర్ అభిమానాన్ని వరి నారు ద్వారా పోసి చాటి చెప్పిన రైతు.**

**జనసముద్రం న్యూస్ జులై 3**
మహబూబాద్ జిల్లా బయ్యారం మండలం కస్తూరి నగర్ గ్రామపంచాయతీలో అంజి అనే రైతు కేసీఆర్ అభిమానాన్ని చాటి చెప్పుకున్నాడు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ఆనవాళ్లు తుడిచి వేయడం ఎవడి వల్ల కాదు తన అభిమానాన్ని చాటుకున్న రైతు ఒకప్పుడు తెలంగాణ రాష్ట్రం ఆకలి కేకలతో అల్లాడుతూ ఉండేది తెలంగాణ రాష్ట్రం వచ్చినాక రైతే రాజు అని ఎత్తుకున్న నినాదం నిరూపించి చూపించాడు కేసీఆర్ కేసీఆర్ అనే వాడు ప్రజల గుండెల్లో ఎప్పటికీ చెరిగిపోని ఒక ప్రతిమ మాయమాటలు చెప్పి అధికారానికి వచ్చిన కాంగ్రెస్



ఎప్పటికీ ప్రజల్ని మోసం చేస్తూనే ఉంటుంది. తెలంగాణ ప్రజలు రాష్ట్రం రాకముందు రాష్ట్రం వచ్చినాక ఎలా ఉందో మీకు నేను చెప్పాల్సిన అవసరం లేదు మీకే కండ్ల కట్టినట్టుగా ఆగబడుతుంది.

## ప్రజా పోరాటాలతో 33వ డివిజన్ లో నూతన రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

### ఏ ఒక్క ఇల్లుకు నష్టం జరగకుండా రోడ్డు వేయాలని అధికారులకు సూచించిన మద్దెల దినేష్

**జనసముద్రం న్యూస్ : జూలై 3 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )**

గోదావరిఖని ప్రాంతంలోని 33వ డివిజన్లో అనేక ఏండ్ల నుండి రోడ్డు నిర్మాణం చేయక అనేక రకాలుగా స్థానిక ప్రజలు తిప్ర ఇబ్బందుల పడ్డారని, మోకాళ్ళ వరకు డ్రైనేజి కుండీలను నిర్మాణం చేసి వదిలేసారని, నూతన రోడ్డు వేస్తే కొన్ని ఇండ్లు తోలిగించాలనిఇండ్లకుమార్కింగ్పెట్టితొలగించుకోవాలని అధికారులు ఆదేశాలు జారిచేయడం వళ్ళ స్థానిక ప్రజలు భయాందోళనకు గురైనారని, నగర పాలక సంస్థ అధికారులతో మాట్లాడి ఏ ఒక్క ఇంటికి నష్టం జరగకుండా రోడ్డు వేయాలని అధికారులకు సూచించిన వెంటనే అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించడం జరిగిందన్నారు.





బుధవారం రోజున ఎస్ఈ శివానంద్ రోడ్డు పనులును పరిశీలించిన అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ రామగుండం నగర పాలక సంస్థ అధికారులుఇట్టి రోడ్డు 23 ఫీట్ల వెడల్పుతో నిర్మాణం చేస్తామని టెండర్ పిలవడం జరిగిందని, అయితే 23 ఫీట్ల రోడ్డు వెడల్పుతో స్థానిక ప్రజల ఇండ్లకు పూర్తిగా నష్టం జరుగుతుందని కావున 18ఫీట్ల కుదించి స్థానిక ప్రజల ఇండ్లు ఏ ఒక్కటీ కూడ నష్టం జరగకుండా నూతన రోడ్డు నిర్మాణం చేయాలని ఇంచార్జి కమిషనర్ అరుణ శ్రీ, ఎస్ ఈ శివనంద్, ఈఈ రామన్ గార్లకు వివరించడం జరిగిందని వారు కూడ సానుకూలంగా స్పందించి 33వ డివిజన్ ప్రజల కోరిక మేరకు రోడ్డు పనులు ప్రారంభించిడంహర్షనీయంఅని దినేష్ అధికారులకు డివిజన్ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

అదే విధంగా డివిజన్ లో మరిన్ని గల్లీలో రోడ్లు లేక అస్తవ్యస్తంగా తయారయ్యాయని కావున రోడ్లు నిర్మాణం చెప్పట్టాలని స్థానిక ప్రజల సౌకర్యార్థం కొరకు పార్క్ నిర్మాణం ఏర్పాటు చేయాలని అలాగే వీధి లైట్లు కూడ ఏర్పాటు చేయాలని, వారానికోసారి డివిజన్ లో ఫాగింగ్ చేయాలని ప్రజలు ఎలాంటి రోగాల భారిన పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని దినేష్ కోరారు.

## ఎమ్మార్పీఎస్ జండా గద్దె నిర్మాణం కు శంకుస్థాపన

**జనసముద్రం న్యూస్ కోహెడ జూలై 3:**

సిద్దిపేట జిల్లా కోహేడ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జెండా గద్దె నిర్మాణ పనులకు బుధవారం ముగ్గు పోసి భూమి పూజ గా వించారు. ఈ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ వెంకటస్వామి మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించగా, ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిలుగా మంద కుమార్ మాదిగ ఎం ఎస్ పి జాతీయ నాయకులు సిద్దిపేట జిల్లా ఇంచార్జి పెర్క పరశురామ్ మాదిగ,ఎం ఎస్ పి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో గ్రామాలలో ఎమ్మార్పీఎస్ జండా గద్దల నిర్మాణంతోపాటు గ్రామ కమిటీలు నిర్మించాలని పిలుపునివ్వడం జరిగింది

అందులో భాగంగా సిద్దిపేట జిల్లా కోహేడ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జెండా గెద్దకు బుధవారం ముగ్గు పోసి భూమి పూజ చేయడం జరిగింది.

ఈ నెల 7వ తేదీన ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నిర్మించిన గద్దెపై జెండా ఎగరవేయాలని సబ్బండ వర్గాల భాగస్వామ్యంతో పండగ వాతావరణం లో పెద్ద ఎత్తున ఘనంగా నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మంద మల్లేష్ మంద కృష్ణ మంద రాజయ్య వేల్పుల వెంకటస్వామి వేల్పుల



శంకర్ ఎర్ర పల్లి నవీన్ ఎర్రబెల్లి ప్రశాంత్ అందే బాబు నక్క రాజేందర్ మోతంగి రాజు మందర విందరు ఉన్నల రవీందర్ వేల్పుల మహేష్ వేల్పుల నరేష్ బత్తుల రంజిని కుమార్ గుండెల్లి మనీష్ శంకర్ గుండెలి లక్ష్మణ్ రాజయ్య నక్క రాజేందర్ ఎర్రవెల్లి ప్రశాంత్ మాతంగి రాజ్ మంద రవీందర్ వేల్పుల మహేష్ వేల్పుల నరేష్ బత్తుల అంజలి కుమార్ గుండెల్ని అనీష్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఆదర్శ క్రీడా పాఠశాలలోఖాళీగా ఉన్న అథ్లె టిక్స్ కబడ్డీకోచ్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలి పివో కుష్బూ గుప్తా





**ఖానాపూర్ నియోజకవర్గం,**
**జనసముద్రం న్యూస్ జూలై 03:**

గిరిజన సంక్షేమ శాఖ ఆధీనంలోని గిరిజన ఆదర్శ క్రీడా పాఠశాలలో ఖాళీగా ఉన్న అథ్లెటిక్స్ కబడ్డీ కోచ్ పోస్టుల కోసం అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఐటీడీఏ పీవో కుష్బూ గుప్తా బుధవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. ఆమె మాట్లాడుతూ అదిలాబాద్ జిల్లా జాతర్ల లోని క్రీడా పాఠశాలలో కబడ్డీ పోస్టు ఉట్నూర్ లోని క్రీడా పాఠశాలలో అథ్లెటిక్స్ కోచ్ పోస్టు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు.

సంబంధిత క్రీడలలో ఎన్.ఐ.ఎస్. ఏడాది డిప్లమా చేసినఅభ్యర్థులుమాత్రమే దరఖాస్తు చేసుకున్నందుకు అర్హులని వివరించారు.

బిపిఈడి ఏంపి ఈడి చేసినవారు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని అయితే ఎన్ఐఎస్ డిప్లమా కలిగి పై అర్హతలు కలిగిన వారికి ప్రజల ఇస్తామని ఆమె తెలిపారు.

అర్హులైన అభ్యర్థులు జులై 10వ తేదీ లోపు తమ దరఖాస్తులు సంబంధించిన సర్టిఫికెట్ పత్రాలను డిటిడిఓ ఆదిలాబాద్ మేల్ ఐడీకి పంపాలని సూచించారు.ఇతరవివరాల కోసం 9440064422 సంప్రదించాలని అన్నారు.

## పోతవరం సుపరిపాలనలో తొలి అడుగు.

**జనసముద్రం న్యూస్ జూలై 3**
**ఏలూరు జిల్లా,ద్వారకాతిరుమల మండల ప్రతినిధి.**

సుపరిపాలనలో తొలి అడుగు -గడప గడపకు ప్రజలందరికీ మంచి పాలన అందే దిశగా ముందడుగు బుధవారం నాడు గోపాలపురం నియోజకవర్గం పోతవరం గ్రామంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు -గడప గడపకు కార్యక్రమంలో మద్దిపాటి వెంకటరాజు

ఈ కార్యక్రమంలో పాల్గొన్న జరిగింది. గత ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ప్రతి ఇంటికి వెళ్లి నేరుగా మాట్లాడడం వారి అభిప్రాయాలు తెలుసుకోవడం భవిష్యత్తులో ప్రజా సంక్షేమ పాలన ఎలా ఉంటుందో వివరించారు ఈ సందర్భంగా పలువురు ప్రజలు ప్రభుత్వం నుండి అందుతున్న సంతృప్తి వ్యక్తం చేస్తూ హర్షం వ్యక్తం చేశారు ప్రజలకు కావలసిన అన్ని సౌకర్యాలు వసతులు తో పాటు రాష్ట్రంలోని నిరుద్యోగ యువతలకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం అభివృద్ధి కూడా వేగవంతంగా చేస్తానని ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధితో రాష్ట్రం వేగంగా ముందుకు వెళుతుందని ఒక ఏడాదిలో తాము చేసిన పథకాలను సగౌరవంగా ప్రజల ముందుకు తీసుకుని వచ్చామని భవిష్యత్తులో అన్ని హామీలతో పాటు అందరికీ సంక్షేమం దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా రాష్ట్రం అభివృద్ధి చెందేలా పాలను ఉంటుందని అందుకు ప్రజలందరూ సహకరించాలని ఇదే ప్రజల పాలనకు నిదర్శనం ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో గోపాలపురం నియోజవర్గం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్మన్ గంటా పద్మశ్రీ ,ప్రసాద్ ,



ఏ ఎం సి చైర్మన్ యద్దనపూడి బ్రహ్మ రాజు ,నియోజకవర్గ నాయకులు పసుమర్తి రతీష్, పోలిన శ్రీను, నాలుగు మండల పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ ,తాతిన సత్యనారాయణ, ఎన్ డి ఏ కూటమి నాయకులు భారీగా హాజరైన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## దేవరకొండ యాత్రికుల పవిత్ర ఉమ్రాహ్ సఫర్ మక్కాహ్ మదీనా పయనం

### ఘనంగా సన్మానించిన ఈద్గా మక్కాహ్ మస్జీద్ కమిటీ

**జనసముద్రం న్యూస్ జులై 3 దేవరకొండ**

దేవరకొండ నుంచి పవిత్ర ఉమ్రా యాత్ర మక్కా మదీనా బయలుదేరుతున్న ముఫ్తీ రిజ్వాన్.హాఫీజ్ అలీమ్. గౌస్.ముఫ్తీగౌస్.అకీఫ్.ఝాంగీర్. ఈద్గా కమిటీ ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో మౌలానా మజీద్ ముఫ్తీ జావీద్ కష్మి మాట్లాడుతూ పవిత్ర ఉమ్రా యాత్రకు వెళుతున్న మత పెద్దలు వ్యక్తులు చాలా అదృష్టవంతులని దేశంలో ఉంటున్న అందరి బాగు కోసం అల్లా తో ప్రార్థన చేయాలని అలాగే ప్రపంచంలో ఉంటున్నా మతాలతో సంబంధం లేకుండా ప్రతి వ్యక్తి కోసం ప్రార్థన చేయాలని మన ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రపంచంలో ఉన్న ప్రతి



వ్యక్తికి రహమతుల్లా తీల్ ఆలమీన్ అని అన్నారు పవిత్రమైనఉమ్రాయాత్రకువెళతున్నఅదృష్టవంతుల కుకోరారు అలాగే వీళ్ళ యాత్ర మంచిగా జరగాలని ప్రార్థించారు

ఈ కార్యక్రమంలో ఈద్గా కమిటీ సదర్ అజీమ్. కమిటీ సభ్యులు. ఇలియాస్ పటేల్.ఖదీర్. ఫయాజ్. షబ్బీర్. తదితరులు పాల్గొన్నారు

## ఎస్ టి పి ప్లాంట్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**జనసంద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జులై 3**



కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాలాజీ నగర్ డివిజన్లోని నూతనంగా నిర్మిస్తున్న ఎస్టిపి ప్లాంట్ పనులను పర్యవేక్షించారు.. అలాగే అంబేద్కర్ నగర్ కాలనీలో బుధవారం నాడు డ్రైనేజ్ సమస్యపై కోర్టు అసోసియేషన్ సభ్యులతో చర్చించి సమస్య పరిష్కరించే దిశగా సూచించారు ..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ .టి. పి ప్లాంట్ల నిర్మాణం పూర్తయితే నియోజకవర్గంలోని మరుగునీటి సమస్యకు పరిష్కారమయి అలాగే దోమల బెడద కూడా తగ్గుతుందని.. ప్రజల ఆరోగ్యమే పరమావధిగా ఆనాడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్ ఆధ్వర్యంలో కుకట్పల్లి నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయలతో ఎస్టిపి ప్లాంట్ల నిర్మాణం చేపట్టామని.. ఇందులో భాగంగానే అవి పూర్తయ్యే దశకు చేరుకున్నాయని తెలిపారు.. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగడాల బాబురావు.. డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.టి.ఐ కమీషనర్ ను సన్మానించిన అంబటి చెన్న కిష్టయ్య



**యాదాద్రి భువనగిరి జిల్లా (జూలై.03)జనసముద్రం న్యూస్**

తుర్కపల్లి మండల కేంద్రంలో ఆర్.టి.ఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డిని సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య బుధవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోరెడ్డి అయోధ్య రెడ్డి గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి ఉన్నత పదవి వరకు వెళ్లడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన జిల్లా (జీఇసిఓ) కో ఆర్డినేటర్ అనుపమ కు సన్మానం

**జగిత్యాలజిల్లా , జులై 3,జనసముద్రం న్యూస్**

జగిత్యాల జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పనిచేస్తూ పెద్దపల్లి జిల్లా బదిలీపై వెళ్లిన జిల్లా జెండర్ ఈక్విటీ కోఆర్డినేటర్ నమిలకొండ అనుపమ ను సన్మానించిన పి ఆర్టి యుటి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు,యాల్ల అమర్నాథ్ రెడ్డి



## ఇజ్రాయిల్ నుంచి ఇండియాకు చేరనున్న మృతదేహం

**జగిత్యాల జిల్లా ,జులై3 జనసముద్రం న్యూస్**

జగిత్యాల పట్టణానికి చెందిన రేవెల్ల రవీందర్ (57) ఈ నెల16న ఇజ్రాయిల్లో గుండె సంబంధిత అనారోగ్యంతో మరణించారు అదే సమయంలో ఇజ్రాయిల్ - ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో ఆయన మృతదేహాన్ని స్వదేశానికి తరలించే ప్రక్రియలో అవరోధాలు ఏర్పడ్డాయి. మృతదేహాన్ని స్వదేశానికి తరలించే పనిలో తెలంగాణ ప్రభుత్వం,కేంద్ర విదేశాంగ శాఖ సహాయంతో వేగంగా చర్యలు తీసుకున్నారు.

మాజీ మంత్రి గోడిశెల రాజేశం గౌడ్,తెలంగాణ ప్రభుత్వ నియమిత ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి లు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇజ్రాయిల్ లోని ఇండియన్ ఎంబసీతో సంప్రదింపులు జరపడం, ఇజ్రాయిల్ లోని తెలంగాణ అసోసియేషన్ అధ్యక్షులు సోమ రవి సమన్వయంతో మృతదేహం తరలింపు ప్రక్రియ వేగవంతం అయ్యింది.

ఈసందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు రాజేశం గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ చేసారు.

## సీనియర్ సిటీజేన్లకు ప్రభుత్వం అండ

### జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



**జగిత్యాల జిల్లా,జులై3,జనసముద్రం న్యూస్**

సీనియర్ సిటీజేన్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం అండగా ఉన్నదని,వారి సమస్యల పరిష్కారానికి తాను ఏళ్ళవేళలా తోడ్పాటు అందిస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం పొన్నాల గార్డెన్స్ లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యేను సన్మానించి, జగిత్యాల జిల్లా కేంద్రంలో సీనియర్ సిటీజేన్స్ కోసం డే కేర్ సెంటర్ మంజూరు చేయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు..

అనంతరంఎమ్మెల్యే మాట్లాడుతూ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి మరిన్ని సౌకర్యాలుకల్పిస్తామన్నారు. .జిల్లాలో సీనియర్ సిటీజేన్స్ కేసులను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో సత్వరం పరిష్కరిస్తున్న జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ ను,సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తదితర సంఘ ప్రతినిధులను ఎమ్మెల్యే అభినందించారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షుడు పి.హన్మంత రెడ్డి,నాయకులు దిండిగాల విఠల్, ఎం.డి.యాకూబ్, బత్తుల శంకర్,నాయిని సంజీవ రావు, ఎం.డి.ఇక్బాల్,పబ్బా శివానందం,వొజ్జల బుచ్చిరెడ్డి,బి.రాజేశ్వర్,కే.సత్యనారాయణ, కరుణ,విజయ లక్ష్మీ,తదితరులు పాల్గొన్నారు.

## నేడు మహేశ్వరానికి సీఎం రేవంత్ రెడ్డి రాక.

### మలబార్ గోల్డ్ డైమండ్ ప్రైవేట్ లిమిటెడ్ యూనిట్ ప్రారంభం.

**మహేశ్వరం, జూలై 3, జన సముద్రం న్యూస్:**

నేడు మహేశ్వరానికి సీఎం రేవంత్ రెడ్డి రానున్నారు. మహేశ్వరం మండలం కేసి తండా గ్రామ పంచాయతీ పరిధిలోని మలబార్ గోల్డ్ డైమండ్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రారంభానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. సీఎం రేవంత్ రెడ్డి తో పాటు జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి తో పాటు పలువురు ఉన్నతాధికారులు, రాజకీయ ప్రముఖులు రానున్నారు. ప్రపంచ దేశాల సహకారంతో వేలాది మందికి ఉపాధి లభించే అవకాశం ఈ కంపెనీలో లబ్ధి చేకూరే ప్రయోజనం ఉంది. సీఎం రాకను పురస్కరించుకొని పోలీసులు, ఉన్నతాధికారులు పెద్ద ఎత్తున ఏర్పాట్లను కొనసాగిస్తున్నారు. సీఎం రాకను పురస్కరించుకొని మహేశ్వరం సీఐ వెంకటేశ్వర్లు పై అధికారుల ఆదేశం మేరకు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు.



## హరిజనవాడ గ్రామస్తులకు శాశ్వత తాగునీరు సమస్యను తీర్చిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.



**రాయచోటి జనసముద్రం న్యూస్ జూలై 03**

రాయచోటి మండలం యండపల్లి గ్రామం, ఎగువ హరిజనవాడ ప్రజలుఎన్నోఏళ్లగాతాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న లిరాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లి శాశ్వతంగా బోరు వేయించి, ఈ రోజు నూతన బోర్ మీటర్ ను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు మరియు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు..

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఆర్యవైశ్య ముద్దు బిడ్డ స్వర్గీయశ్రీ కొణిజేటి రోశయ్య గారి విగ్రహ ఆవిష్కర పట్ల కృతజ్ఞత లుతెలియజేసిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య నేత కల్లూరి శ్రీనివాస్‌గుప్త



జనసముద్రం న్యూస్ జూలై 3 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా

ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య గారి జయంతి నిఅధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం పట్ల ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య నేత కల్లూరి. శ్రీనివాస్ గుప్త తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియ జేశారు.

శ్రీ రోశయ్య గారు అనేక పర్యాయాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రిగా, ముఖ్యమంత్రిగా తెలుగు ప్రజలకు సేవలు అందించారని, విశేష ప్రజాభిమానం పొందిన ఆ మహానేత రోశయ్య గారి జయంతిని అధికారికంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడమే కాకుండా వారి విగ్రహన్ని లక్డీకాపూల్ వద్ద జూలై 4వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా రోశయ్య గారి విగ్రహం ఆవిష్కరించడం పట్ల హర్షం ప్రకటిస్తు ఉభయ తెలుగు రాష్ట్రాల ఆర్య వైశ్యుల పక్షానప్రభుత్వనికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికికృతజ్ఞతలు తెలియచేస్తున్నట్లు శ్రీనివాస్ గుప్తా తెలిపారు

## పలు వార్డ్ లో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు





జగిత్యాలజిల్లా జులై3 జనసముద్రం న్యూస్

జగిత్యాల పట్టణ 29,30, 31 ,3,6 8 వార్డుల్లో 80 లక్షలతో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్

44 వ వార్డులో 35 లక్షలతో వేస్తున్న CC రోడ్డు పనులను పరిశీలించారు.

30,8వార్డులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన ,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,ఆడువాల లక్ష్మణ్, అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, డిఈ వరుణ్,ఏఈ లు శరన్,అనిల్, నాయకులు క్యాదాసు నాగయ్యా,దుమల రాజ్ కుమార్,పంబల రాము ,ఖాజిం అలీ,కొలగాని ప్రేమలత సత్యం,వరనాసి మల్లవ్వ తిరుమలయ్య,మాజీమున్సిపల్‌కౌన్సిలర్‌లు,నాయకులు,మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గుస్సాడి కళా బృందం టీం లీడర్ కనక సుదర్శన్ కుమార్తె అయతి ను పరామర్శించిన ఎమ్మెల్యే వేడ్మా బొజ్జు పటేల్





ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రంన్యూస్,జూలై 0 3

హైదరాబాద్ లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గుస్సాడి కళా బృందం టీం లీడర్ కనక సుదర్శన్ కుమార్తె కనక అయతీను ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ బుధవారం పరామర్శించారు.డాక్టర్లతో మాట్లాడి ఆయతి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు.మెరుగైన వైద్యాన్ని అందించాలని డాక్టర్లను ఆదేశించారు.అనంతరం తనవంతుగా 25వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో ఇంద్రవెల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సోయం మారుతి,తదితరులు ఉన్నారు.

## ఎల్బీ స్టేడియంలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి - ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా

(జూలై.03)జనసముద్రం న్యూస్ భువనగిరి:

-జూలై 4 మధ్యాహ్నం 3:00గం.లకు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగే ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే భారీ భహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.వారి వెంట భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, వలిగొండ మాజీ ఎంపీపీ నూతి రమేష్,భువనగిరి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఓబిసి కోఆర్డినేటర్ బెండ శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## తాళం పగలగొట్టి చోరీ చేసిన దుండగులు. కేసు నమోదు చేసిన జమ్మికుంట (టౌన్) సి.ఐ.



జనసముద్రం న్యూస్ జమ్మికుంట (టౌన్) ప్రతినిధి: 3 జులై

తేదీ: 2- 7- 2025 రోజున ఫిర్యాది వేముల సత్యనారాయణ తండ్రి: శేఖరయ్య గ్రామం: సైదాబాద్ అను అతడు తేదీ: 2 -7-2025 రోజున 11 గంటలకి తన పని నిమిత్తం జమ్మికుంటకు వచ్చినాడని తర్వాత తన భార్య అయిన వేముల సుజాత తన ఇంటికి అందాద 11:50 నిమిషాలకి తాళం వేసి వనభోజనాల కోసం బయటకు వెళ్లినదని తర్వాత ఫిర్యాది తన పని ముగించుకొని అందాద మధ్యాహ్నం12:30 గంటలకి ఇంటికి వెళ్లి చూడగా తాళం పగలగొట్టి ఉండి ఇల్లు చిందరవందరగా ఉన్నదని లోపలికి వెళ్లి చూడగా బీరువాలోని రెండు తులాల బంగారం మరియు 12 తులాల వెండి పట్టగొలుసులు మరియు 26 వేల రూపాయల నగదు కనిపించడం లేదని ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళం పగలగొట్టి దొంగతనం చేసినారని తెలుపగా కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట (టౌన్) సి.ఐ. ఎస్ రామకృష్ణ తెలిపారు.

## పేరుకే ఆదర్శ గ్రామం, ఇదేనా ఆదర్శ గ్రామం రోడ్లు



జనసముద్రం న్యూస్ రిపోర్టర్ జన్నారం

జన్నారం మండల కేంద్రంలోనీ కొత్తపేట గ్రామంలో గల రోడ్డు పరిస్థితి చూస్తే మరీ అధ్వానంగా తయారైంది.ఎన్నిసార్లు చెప్పినా అధికారులు స్పందించిన చరిత్రే లేదు.ఈ రోడ్డు గత కొన్ని సంవత్సరాలుగా ఇలాగే ఉంది.కొలాం గూడ,రాయికుంట వెళ్ళే ప్రధాన రహదారి ఇలా అవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.ఆ గ్రామాలకు వెళ్లాలంటే ఈ రోడ్డును దాటి వెళ్లాల్సిన పరిస్థితి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఈ యొక్క కొత్తపేట గ్రామాన్ని మండలంలోని ఆదర్శ జీపిగా పరిగణించారు.కానీ ఈ రోడ్డు పరిస్థితి చూస్తే మరీ ఆధ్వానంగా తయారైంది.చినుకు పడితే చిత్తడిగా మారుతుందని ప్రజలు అంటున్నారు. అడుగుకో గొయ్యితో ప్రమాదభరితంగా మారిన రోడ్డు అని,రాజకీయ నాయకులు ఈ వర్షాకాలంలో కాలి నడకన ఊరు మొత్తం తిరిగి ఒక్కసారి గ్రామాన్ని సందర్శించాలని ఊరి ప్రజలు అంటున్నారు.ఎన్నికలకు ముందు ఇది చేస్తాం అది చేస్తాం అంటూ ఊర్లోకి వస్తారు,ప్రజలకు ఇలాంటి ఇబ్బందులు ఉన్నాయంటే ఏ ఒక్క నాయకుడు ఊర్లో కనిపించడు అని గ్రామస్తులు అంటున్నారు.ఇప్పటికీ అయిన అధికారులు స్పందించి రోడ్డు బాగు చేయించాలని కోరుకుంటున్నారు.

## పెద్ద కర్మ కార్యక్రమానికి ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జనార్దన్ రాథోడ్ ప్రజా సంఘాల నాయకులు నేతవత్ రాందాస్ బానోత్ రామారావు హాజరు





ఖానాపూర్ నియోజకవర్గం

జనసముద్రం న్యూస్ జూలై 03

ఉట్నూర్ మండలంలోని పెర్కగూడ కి చెందిన రాజకీయ సీనియర్ నాయకులు తోట సత్యం కుమార్తె ఇటీవల మృతి చెందారు . బుధవారం స్వగ్రామం పెర్కగూడ లో కీ. శే. తోట పద్మ పెద్దకర్మ కార్యక్రమం నిర్వహించారు..

ఈ కార్యక్రమానికి ఆదిలాబాద్ మాజీ జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ ప్రజాసంఘాల ఉమ్మడి జిల్లా నాయకులు నేతవత్ రాందాస్ బానోత్ రామారావు అరికెల అశోక్ బింగి నరసింహులు. హాజరై ఆమె చిత్రపటానికిపూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ దేవుణ్ణి ప్రార్థిస్తూ2నిమిషాల పాటు శ్రద్ధాంజలి ఘటించారు. తోట సత్యం కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి మనో ధైర్యాన్ని ఇచ్చారు.

## స్కూల్ ఆయాలకు పెండింగ్లో ఉన్న నాలుగు నేలలు జీతాలు చెల్లించాలని డిమాండ్ ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వినోద్ కుమార్ డిమాండ్



జనసముద్రం న్యూస్ చిలమత్తూరు జులై 03

హిందూపురం పట్టణంలోని ఎంజీఎం హై స్కూల్ నందు ఏఐటియుసి అనుబంధ స్కూల్ ఆయాలు మరియు స్వీపర్స్ యూనియన్ సమావేశం జరిగింది.ఈ సమావేశంకు ముఖ్యఅతిథిగా హాజరైన వినోద్ కుమార్ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న నాలుగు నెలలు స్కూల్ ఆయాలకు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

గత నాలుగు నెలలుగా పెండింగ్లో ఉన్న జీతాలు చెల్లించకపోవడంతోతీవ్రఇబ్బందులుఎదుర్కొంటున్నారని కావున వారి ఖాతాల్లోకి జీతాలు చెల్లించి వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఏఐటీయూసీ నాయకులు తెలిపారు

ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి మారుతి రెడ్డి, స్కూల్ ఆయాలు అశ్విని, మాబున్ని, మునిరత్న, రేష్మ పాల్గొన్నారు

## సుపరిపాలనే శ్రీరామ రక్ష..!

- లక్షల కోట్లతో అభివృద్ధి, సంక్షేమం..!
- బాబాయ్ గొడ్డలి వేటు కేసు ఏమైంది జగన్..?
- అభివృద్ధికి విఘాతం పిన్నెల్లి నీచ రాజకీయం..!
- ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి





జనసముద్రంన్యూస్, జూలై 3 ,వెల్దుర్తి:

కూటమి ప్రభుత్వ అందిస్తున్న సుపరిపాలనే రాష్ట్ర ప్రజలకు శ్రీరామ రక్ష అని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మనందరెడ్డి ఉద్ఘాటించారు.

తెలుగుదేశం పార్టీ అధినేత,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బుధవారం మండల పరిధిలోని శిరిగిరిపాడు నుంచి సుపరిపాలనలో తొలిఅడుగు - ఇంటింటికి టీడీపీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జూలకంటి ప్రారంభించారు. ముందుగా గ్రామానికి విచ్చేసిన ఆయనను మండల పార్టీ శ్రేణులు ఘనంగా ఆహ్వానించాయి.

అనంతరం గ్రామంలో కొలువుదీరిన శ్రీ వీరాంజనేయులు స్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటికి టీడీపీ కార్యక్రమాన్ని గ్రామంలో ప్రారంభించారు. ప్రతిఇంటికివెళ్లిరాష్ట్రంలో,మాచర్ల నియోజకవర్గంలో జరిగినా..జరుగుతున్న అభివృద్ధి, అందుతున్న సంక్షేమ పథకాల గూరించి వివరించారు.

గత ప్రభుత్వంలో జరిగిన విధ్వంసం, దోపిడి, రాష్ట్రంపై,ప్రజలపై వేసిన ఆర్థిక భారాలు గురించి ప్రజలకు అర్ధమయ్యేలా చెప్పుకొచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

**సూపర్ సిక్స్ పథకాల హామీకి కట్టుబడి ఉన్నాం .!**

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా లక్షల కోట్లు ఖర్చు చేసి సూపర్ సిక్స్ పథకాలను కూటమి ప్రభుత్వం కట్టుబడి అమలు చేస్తోందని ఎమ్మెల్యే జూలకంటి మీడియాకు వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలే కాకుండా ప్రజలకు ఏం కావాలో వాటిని తూచ తప్పకుండా సీఎం చంద్రబాబు అందించేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు.

రూ. 9లక్షలకోట్ల పెట్టుబడులతో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించేందుకు చంద్రబాబు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రూ. 40 కోట్ల నిధులతో రాజధాని పనులు ప్రారంభించి..,

రాష్ట్రానికి రాజధాని అవశ్యకతను చంద్రబాబు చాటారన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వంతో దగాపడ్డ ప్రభుత్వఉద్యోగులబకాయిలనుతిరిగిచెల్లిస్తున్నామన్నారు. సామాజీక పింఛన్లు, సామాజీకవర్గాల వారీగా కార్పొరేషన్ రుణాలు, ఉచిత గ్యాస్ సిలెండర్లు, తల్లికి వందనం వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దేశానికే ఏపి ప్రభుత్వం తలమానికంగా నిలిచిందనిచెప్పారు.అన్నదాత సుఖిభవ, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం పథకాలు త్వరలో అమలు కానున్నాయని ధీమా వ్యక్తం చేశారు.

**నేరస్తులు, గంజాయి బ్యాచ్, బెట్టింగ్ రాయుళ్లే దోస్తులు..!**

ప్రపంచం సైతం చీదరించుకునే నీచ రాజకీయవేత్త జగన్ రెడ్డి అని.., ఆయనకు నేరస్తులు, గంజాయి బ్యాచ్,బెట్టింగ్ రాయుళ్లే దోస్తులను ఎమ్మెల్యే జూలకంటి ఎద్దేవా చేశారు. ఈవీఎంలు ధ్వంస రచనకర్త, మాచర్ల నియోజకవర్గ అభివృద్ధి విఘాతుకుడైన మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లిని జైల్లో ములాఖత్ తో ప్రారంభించిన జగన్ ఓదార్పుల పరాకాష్టబెట్టింగ్‌రాయుడి విగ్రహం ప్రారంభోత్సవం వరకు వచ్చిందన్నారు. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉండి సొంత బాబాయ్ హత్య కేసునే గాలికొదిలేసిన దౌర్భాగ్యుడు జగన్ రెడ్డి అని విమర్శించారు. తల్లి, చెల్లిని బజారుకీడ్చి, వారి వ్యక్తిత్వహననానికి సైతం పాల్పడ్డ జగన్ లాంటి పరమనీచుడు ఈ భూమిపై ఉండరని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ. 10 లక్షల కోట్లుఅప్పులుచేయడమేకాకుండామైన్,ల్యాండ్,శ్యాండ్,వైన్ అంటూ కాదేది దోపిడి అనర్హం అన్నట్లు ఐదేళ్లు రాష్ట్రాన్ని హెూల్ సెల్ గా లూటీ చేశారని దుయ్యపట్టారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సామాన్య కార్మికుడి ప్రాణం అంటే లెక్క లేదా : బహుజన్ యువసేన అధ్యక్షుడు పునీత్





జనసముద్రం న్యూస్, మదనపల్లి, జులై 3:

బాలాజీ హాస్పిటల్ నందు విద్యుత్ షాక్కు గురై తీవ్రంగాగాయపడిచికిత్సపొందుతున్న వెంకటరమణ మరి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టిన బహుజన యువసేన అధ్యక్షుడు పూణీత్ అనంతరం పునీత్ మాట్లాడుతూ విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ, ఎల్ సి తీసుకోకుండా డైలీ కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేస్తున్న వెంకటరమణను విద్యుత్ స్తంభం పైకి ఎక్కించి విద్యుత్ షాక్ తగిలి తీవ్రంగా గాయపడడం కేవలం విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే అని, ప్రమాదం జరిగి దాదాపు ఐదు గంటల సమయం అవుతున్న సంబంధిత అధికారులు కనీసం వచ్చి బాధితున్నిపరామర్శించకపోవడంచాలాబాధాకరమని , అంటే వారి దగ్గర పని చేస్తున్న కార్మికుడు ప్రాణం, బాధ అంటే అధికారులకు గానీ కాంట్రాక్టర్లు గానీ పట్టదా అని పునీత్ ప్రశ్నించారు, కార్మికుడు దగ్గర గొడ్డు చాకిరి చేపించుకోవడమే వారి బాధ్యత, వారి ప్రాణాలు వారి బాధ్యత కాదా అని పునీత్ ప్రశ్నించారు, ప్రభుత్వ ఆసుపత్రుల నుండి ప్రవేట్ ఆసుపత్రికి తరలించి కనీసం పట్టించుకోకుండా కాంట్రాక్టర్ వెళ్లిపోయాడని, ఏమి తెలియని వారి కుటుంబ సభ్యులు దిక్కు తో తోచని స్థితిలో వదిలి వెళ్ళిపోవడానికి మానవత్వం లేదా అని పునీత్ అన్నారు,బాధ్యతగావ్యవహరించవలసిన అధికారులు లక్షలకు లక్షలు జీతాలు తీసుకుంటూ,

సామాన్య కార్మికుడ్ని స్తంభాలనెక్కిస్తూ, అప్పుడు కూడా బాధ్యతగా ప్రమాదం జరగకుండా ముందస్తు జాగ్రత్తలుపాటించకుండా అధికారులు వివరించడం ఈ మదనపల్లిలో కొత్త ఎం కాదని, ఈనెల వ్యవధిలోనే ఇది రెండో ప్రమాదమని అయినా అధికారులు తీరు మారడం లేదని, ఈ ప్రమాదానికి నిర్లక్ష్యం వహిస్తూ కారణమైన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని, అలాగే బాధితున్ని వెంటనే ఉన్నత వైద్య కోసం బెంగళూరుకు తరలించి వైద్యం అందించాలని, అలాగే వారి కుటుంబ సభ్యులను ఆదుకోవాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున రోడ్లమీద పైఠాయించి నిరసన కార్యక్రమాలు చేపడతామని పునీత్‌అన్నారు,కార్యక్రమంలో బహుజన నాయకులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136

JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్ ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications

www.janasamudram.com fb/janasamudram 9494184136

# మామిడి రైతులకు న్యాయం చేసి ఆదుకోండి

- ధరలు లేక చెట్లలోనే తోతాపురి, నీలం కాయలు..ధరల పతనంతో తారుమారైన రైతుల స్థితిగతులు
- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మదనపల్లె సమన్వయకర్త ఎస్. నిస్సార్ అహమ్మద్





**జనసముద్రం న్యూస్, మదనపల్లి,జులై 3:**
మామిడి రైతులకు న్యాయం చేసి ఆదుకోవాలని వైఎస్ఆర్ సిపి మదనపల్లె సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ప్రభుత్వాన్ని కోరారు. మామిడి రైతుల దుస్థితి పైన ప్రెస్ నోట్ విడుదల చేశారు. ధరలు లేక చెట్లలోనే తోతాపురి, నీలం తదితర కాయలు అలాగేవదిలేయడంతోకాయలుమాగినేలరాలాతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని చెట్లలోనే ఉండి రాలేందుకు సిద్ధంగా ఉన్న పరిస్థితులు రైతుల దీన స్థితికి నిదర్శనం అన్నారు. ధరలు లేక రైతాంగం పడుతున్న కష్టాలను ప్రభుత్వం క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటకుగిట్టుబాటు ధరలు లేక రైతులు విలవిల లాడుచున్నారన్నారని, గతంలో ఎన్నడూ చూడని విధంగా మామిడిని తోటల్లోనేవదిలేయడం,పీకిన కాయలు అమ్ముడుపోక రోడ్లపైనే పారేయడం వంటి గడ్డు పరిస్థితులను ఎన్నడూ చూడలేదన్నారు. తోతాపురి మామిడి కాయ ధరలు కిలోకు రూ.4 ఇవ్వక తోటల్లోనే రైతులు వదిలేస్తుండడం బాధాకరమన్నారు. కాయలను కోసి మార్కెట్లకు తరలించినా కోతల కూలీలు, రవాణా ఖర్చులు కూడా గిట్టుబాటు కావడం లేదని అన్నారు.

# ఎల్బీ స్టేడియంలో నిర్వహించబోయే బహిరంగ సభను విజయవంతం చేయండి





**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా ,బోడుప్పల్ (జులై.03)జనసముద్రం న్యూస్**
జులై 4న ఎల్బీ స్టేడియంలో నిర్వహించబోతున్న బహిరంగ సభకు మరియు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ లో భాగంగా అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే హాజరవుతున్నారు.టిపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,జిల్లా ఇంఛార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశానుసారం బుధవారం రోజున మేడ్చల్మల్కాజ్గిరిజిల్లాలోనిమేడ్చల్నియోజకవర్గంలోని బోడుప్పల్లో మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్,టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ నివాసంలో వారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేమల్లిపెద్ది సుధీర్ రెడ్డి,జిల్లాకి నియమించబడ్డ ఇంఛార్జిలు టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు శశికళ యాదవ రెడ్డి,మిథున్ రెడ్డి,గజ్జల కాంతం హాజరై నియోజకవర్గంలోని బ్లాక్,మున్సిపల్,కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు,మాజీ మేయర్లకు,మాజీ మున్సిపల్ చైర్మన్లకు,సీనియర్ నాయకులకు దిశ నిర్దేశం చేసి సభను విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి,మాజీ మేయర్లు తోటకూర అజయ్ యాదవ్,అమర్ సింగ్,శాంతి కోటేష్,మాజీ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,మేడ్చల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మక్ అజయ్,మాజీ కార్పొరేటర్ సుమన్ నాయక్, నియోజకవర్గంలోనిఏబ్లాక్అధ్యక్షులుజీడిపల్లివేణుగోపాల్ రెడ్డి,బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్,జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీమెంబర్భీమిడిజైపాల్రెడ్డి,నియోజకవర్గంలోని మున్సిపల్,కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిపేటశ్రీనివాస్,మల్లెపూలశ్రీకాంత్యాదవ్,మామిడ్ల ముత్యాలు యాదవ్,తుంగతుర్తి రవి,ముప్పారామరావు,ముప్పు శ్రీనివాస్ రెడ్డి,వేముల శ్రీనివాస్ రెడ్డి,సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ నాయకులు దర్గాదయాకర్ రెడ్డి,విగ్నేశ్వర్ రెడ్డి,కుమార్,అనుబంధ సంఘాల అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# రైతులకు సరిపడ ఎరువులను అందించాలి సంగిపు బోర్రన్న



**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ జూలై 03**
మార్కెట్ ద్వారా రైతులకు సరిపడ్డ ఎరువులను అందించాలని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగేపు బొర్రాన్న అన్నారు. బుధవారం ఇంద్రవెల్లి లో రైతులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ రైతులకి సకాలంలో ఎరువులు అందకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు.
రైతులకు సకాలంలో ఎరువులు అందే విధంగా ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఆయన వెంట రైతుల ఆనందరావు. బందు రాము. జయాబాయి. రంబబాయి. చిత్రు లు ఉన్నారు.

# పెద్దకాలవపల్లి గ్రామానికి శాశ్వత తాగునీటి సమస్యను తీర్చిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

## పెద్దకాలవపల్లి గ్రామంలో సుడిగాలి పర్యటన చేసిన మంత్రివర్యులు





**రాయచోటి జనసముద్రం న్యూస్ జూలై 03**
రాయచోటిమండలంయండపల్లి గ్రామం, పెద్దకాలువపల్లె ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న లిరాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శాశ్వతంగా బోరు వేయించి,
ఈ రోజు నూతన బోర్ మీటర్ ను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ టిడిపినాయకులుమరియుకార్యకర్తలు,ప్రజలుపాల్గొన్నారు

# ఇచ్చిన మాట ప్రకారం రెండు ప్రభుత్వ డిగ్రీ కాలేజీ కి బోర్ వేయించిన మంత్రి మండిపల్లి .



**రాయచోటి,జనసముద్రం న్యూస్,జులై 03 :**
రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీని రెండు రోజుల క్రితం రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సందర్శించారు.. అక్కడ ఉన్న ఉపాధ్యాయులు విద్యార్థులు త్రాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నామని తెలియజేయగా.. ఈరోజు బోర్ బండి పంపించి బోర్ వేయించడం జరిగింది. దీంతో ఉపాధ్యాయులు విద్యార్థులు మంత్రి మండిపల్లి కి ధన్యవాదాలు తెలిపారు.

# ఈడబ్ల్యూఎస్ కాలనీ అప్పయ్య బాయి పరిసర ప్రాంతాలను శుభ్రం చేయించిన అబ్బసాని యాదగిరి యాదవ్



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూలై.03)జనసముద్రం న్యూస్**
ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలో ఈడబ్ల్యూఎస్ కాలనీలో ఘట్కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ ఈడబ్ల్యూఎస్ కాలనీలోని అప్పయ్య బాయి దగ్గర ఉన్నటి వంటి చెత్తను,పిచ్చి మొక్కలను, మున్సిపాలిటీ సిబ్బందితో శుభ్రం చేయడం జరిగింది.అలాగే వీధి కుక్కలతో ఇబ్బంది ఉండడంతో,కాలనీలో నీటి సమస్య ఉన్నందున ఘట్కేసర్ మున్సిపాలిటీ కమిషనర్ రాజేష్ తో తక్షణమే వీటిపై చర్యలు తీసుకోవాలని చెప్పడం జరిగింది.వాటర్ లైన్మెన్ హన్మంత్ తో మాట్లాడి నీటి సమస్యలు ఎక్కడెక్కడ ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు.జెసిపి సాయంతో అప్పయ్య బాయి చుట్టూ ఉన్న మట్టితో లెవెల్ చేయించడం జరిగింది.

# ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీ చేసిన వెల్దుర్తి ఎంపీడీవో ప్రసాద్



**జనసముద్రంన్యూస్, జూలై 3, వెల్దుర్తి మండలం**
ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని బోదిలవీడు గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వెల్దుర్తి ఎంపీడీవో ప్రసాద్ ఇంటింటికి తిరిగి వృద్ధులకు వితంతువులకి, వికలాంగులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసాద్ తో పాటు సచివాలయం సిబ్బంది కూడా పాల్గొన్నారు.

# మానవతా దృక్పథంతో సహాయహస్తం అందించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

## చిన్నప్ప రెడ్డికి మండిపల్లి నాగిరెడ్డి ట్రస్ట్ ద్వారా రూ.10,000/- ఆర్థిక సహాయం అందించిన మంత్రి



**గలివీడు, జనసముద్రం న్యూస్ జులై 3**
మండలంలోని అవులరెడ్డిగారి పల్లెకు చెందిన అవుల చిన్నప్ప రెడ్డి అనారోగ్య సమస్యలతో శస్త్రచికిత్స కోసం ఆర్థిక సహాయం అవసరంగా ఉండటంతో, రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ని సహాయం కోరారు.
స్పందించినమంత్రిమానవతాదృక్పథంతో సహాయహస్తం అందించారు. మండిపల్లి నాగిరెడ్డి ట్రస్ట్ ద్వారా రూ.10,000/- ఆర్థిక సహాయాన్ని అవుల చిన్నప్పకు అందించారు.

# వైఎస్సార్సీపీ కార్యకర్త గువ్వల చెరువు ఓబుల్ పణి ని గడికోట శ్రీకాంత్ రెడ్డి పరామర్శ.



**రామాపురం**
**జనసముద్రం న్యూస్ జూలై 3**
వైఎస్సార్సీపీ కార్యకర్త గువ్వల చెరువు ఓబుల్ పణి ఇటీవల కాలంలో ఆనారోగ్యం గురించి తెలుసుకొని గడికోట శ్రీకాంత్ రెడ్డి అతనిని పరామర్శించి అతని ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునీ గట్టి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గువ్వల చెరువు చుట్టుపక్కలఉన్న వైఎస్సార్సీపీ స్థానికనేతలు, మండల నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా పరిష్కార వేదిక ప్రజాదర్బార్.. మంత్రి మండిపల్లి

## స్వగ్రామంలో ప్రజాదర్బార్ నిర్వహించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**చిన్నమండెం, జనసముద్రం న్యూస్ జూలై 3:**
మండలంలోని బోరెడ్డిగారి పల్లెలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజాదర్బార్ నిర్వహించారు.
ప్రజల నుండి వినతిపత్రాలు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. పలు అభివృద్ధి పనులపై అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమవుతూ వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పశువుల నీటితొట్టిని ప్రారంభించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

## రౌతుకుంట గ్రామంలో డోర్ టు డోర్ కార్యక్రమానికి విశేష స్పందన





**సంబేపల్లి జనసముద్రం న్యూస్ ,జులై 03:**
సంబేపల్లి మండలం, రౌతుకుంట గ్రామం, బోయపల్లి లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు ప్రవేశపెట్టిన సుపరిపాలనలో తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా పశువుల నీటితొట్టిని ప్రారంభించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి .
అలాగే గ్రామంలోని మాధవ్వాండ్లపల్లి, బోయపల్లి, రౌతుకుంట కస్పా, వంగిమల్లపల్లిలో డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వం అందించే పథకాలను, అభివృద్ధిచేసినపనులగురించి ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు..

# స్వర్ణ ఆంధ్ర ఏ 2047 ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి




**రాయచోటి జనసముద్రం న్యూస్ జులై 03:-**
అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు కలెక్టర్ శ్రీ శ్రీధర్ చామకూరి ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర 2047 లో భాగంగా రాయచోటి నియోజకవర్గ అభివృద్ధికి కావలసిన పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గారు, ఆర్డీవో గారు, మున్సిపల్ కమిషనర్ మరియు నియోజకవర్గ 6 మండలాల తహసిల్దార్ లు మండల అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram